
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 15-8-2023
సంపుటి : 9 | సంచిక : 177 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు + టాబ్లాయిడ్ | వెల : 6.50


ముస్తాబైన గోల్కొండ కోట

జెండా పండుగకు సర్వం సిద్ధం..

'మువ్వన్నెల'తో ముస్తాబైనన అసెంబ్లీ, సచివాలయం

- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం కేసీఆర్
- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్, డీజీపీ
- గవర్నర్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 'ఎట్ హోమ్'
- పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్రం ముస్తాబైంది. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇవి స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు కూడా కావటంతో ప్రభుత్వం వీటిని ఉత్సాహపూరిత వాతావరణంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉదయం 8.30 గంటలకు సచివాలయంలో జాతీయ జెండాను ఎగరేస్తారు. ఉదయం 10.30 గంటలకు గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. దాంతోపాటు తన అధికారిక నివాసమైన ...9లో

రూ.99,999 వరకూ ఉన్న
రైతు రుణాలు మాఫీ..

ఆర్థికశాఖకు సీఎం ఆదేశాలు-జీవో జారీ

- పంద్రాగస్టు వేళ అన్నదాతకు సర్కారు తీపి కబురు
- 9,02,843 మంది రైతులకు లబ్ధి
- మొత్తం రూ.5,809.78 కోట్లు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేళ రైతాంగానికి ప్రభుత్వం మరో తీపి కబురును అందించింది. అన్నదాతలను రుణ విముక్తులను చేసేందుకు వీలుగా మరో దఫా రుణమాఫీకి నిధులను విడుదల చేయాలంటూ సీఎం కేసీఆర్ ఆర్థికశాఖను ఆదేశించారు. రూ.99,999 వరకూ ఉన్న రుణాలను రైతుల తరపున బ్యాంకులకు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ...9లో

జవాబుదారీ ఏది..?


(ఫైల్)

సుప్రీంకోర్టు తీర్పులూ బేఖాతరు

- ఎన్నికల కమిషన్ పైనా పెత్తనం
- మందబలంతో బిల్లులను నెగ్గించుకున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసి మూడు రోజులు గడిచాయి. ఉభయ సభలు నడిచిన తీరును దేశమంతా గమనించింది. అయితే సభా కార్యకలాపాలకు సంబంధించి కొన్ని వాస్తవాలు వెలుగు చూడకుండానే మరుగున పడ్డాయి. ప్రభుత్వం కోరుకున్నది కూడా అదే. ఉదాహరణకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషన్ బిల్లునే తీసుకుందాం. రాజ్యాంగంలోని 324 (2) అధికరణను పరిశీలిస్తూ ఈ సంవత్సరం ప్రారంభంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం మొండిగా ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అప్పుడు సుప్రీంకోర్టు ఏం చెప్పింది? ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర సభ్యుల ఎంపిక పార్లమెంట్ చట్టానికి, రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ఉండాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే ఎన్నికల కమిషన్ బిల్లు దీనికి విరుద్ధంగా ఉంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులోని సెక్షన్ 6 ప్రకారం ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న వారి పేర్లను కేబినెట్ నేతృత్వంలోని కమిటీ నియామక ప్యానల్‌కు ప్రతిపాదించాలి. అయితే అదే బిల్లులోని సెక్షన్ 8 (2) ప్రకారం కమిటీ ప్రతిపాదించిన వారిని కాకుండా నియామక బృందం వేరే వ్యక్తులను కూడా ఎన్నికల కమిషన్‌లో నియమించవచ్చు. ఎన్నికల కమిషన్ నియామక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించాలని కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఈ కమిటీలో ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నియమించిన కేంద్ర మంత్రి మాత్రమే సభ్యులుగా ఉంటారు. అంటే ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో అధికార పార్టీ మాటే చెల్లుబాటు అవుతుంది. ఎన్నికల కమిషన్‌ను అవమానించడానికే నియామకాల ప్రక్రియలో సీజేఐ ప్రమేయం లేకుండా చేశారని న్యాయ కోవిదుడు గౌతమ్ భాటియా అభిప్రాయం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చట్టసభలను, ఇతర సంస్థాగత సాధనాలను ఉపయోగించుకొని తన కేంద్రీకృత అజెండాను అమలు చేసేందుకే ఇలాంటి బిల్లులు తీసుకొస్తోందని, తద్వారా తన ఆధిపత్యాన్ని బలపరచుకుంటోందని న్యాయ నిపుణులు తెలిపారు. అసలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ప్రభుత్వంలో 'జవాబుదారీతనం' అనేదే కానరాలేదు. మణిపూర్ ఘర్షణలపై ...9లో

> పార్లమెంట్ సమావేశాల చివరి రోజు మోడీ ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను మార్చే పేరుతో మూడు బిల్లులను హిందీ పేర్లతో ప్రవేశపెట్టింది. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య (బీఎస్) బిల్లులను సభ ముందు ఉంచింది. అయితే పాత చట్టాలలోని నిబంధనలను, శిక్షలను ఈ బిల్లులలో మరింత కఠినతరం చేశారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే వీటి ఉద్దేశమని ప్రతిపక్షాలు విమర్శించాయి. పైగా కొత్త బిల్లులకు హిందీ పేర్లు రుద్దడంపై కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.





బీజేపీ వంద అబద్ధాలు

- బుక్‌లెట్, సీడీలను ఆవిష్కరించిన కేటీఆర్


వివరాలు 9లో..



సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన

- టీపీసీసీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ

వివరాలు 9లో..



రద్దయిన 104 సిబ్బందిని రెగ్యులర్లుగా గుర్తించాలి

- వారి సేవలకు తగ్గ జీతభత్యాలివ్వాలి
- సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

వివరాలు 9లో..

జాతీయ జెండా తయారీకి ఇంటినమ్ముకున్నడు...

అతుకులు, కుట్లు లేని త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన ఏపీకి చెందిన రుద్రాక్షాల సత్యనారాయణ

- అభినందించిన రాష్ట్రపతి ముర్ము
- ఎర్రకోటపై ఎగిరేలా చూస్తానని హామీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

"జాతీయ జెండా అంటేనే అందరికీ ఎనలేని గౌరవం. మువ్వన్నెల జెండాను చూస్తేనే ఒళ్ళంతా పులకరిస్తుంది. అలాంటి ప్రపంచంలోనే తొలి అతుకులు, కుట్లు లేని అశోకచక్రంతో సహా చేనేత జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రుద్రాక్షల సత్యనారాయణ తయారు చేశారు". ఈ జెండా కోసం ఏకంగా తన ఇంటిని సైతం అమ్ముకున్నట్టు సత్య నారాయణ తెలిపారు. సోమవారం నాడిక్కడ రిటైర్డ్ ఐఎఎస్ రామచంద్రు తెజావత్, సినీ నటి పూనం కౌర్‌తో కలిసి సత్య నారాయణ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా సత్యానారాయణ ప్రతిభ, అంకుటిత దీక్షను ముర్ము అభినందించారు. అనంతరం ఏపీ, తెలంగాణ భవన్‌లో సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య స్ఫూర్తితో ఈ అతుకులు లేని 8ఇ12 సైజ్‌లో జెండాను తయారు చేసినట్లు చెప్పారు. అలాగే ఎర్రకోటపై ఈ జెండా ఎగరాలనేది తన కల అని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని... ఎర్రకోటపై ఎగిరే జెండా నిబంధనలు, సైజులను పాటించానన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి ముర్ముకు వివరించగా ఆమె సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎర్రకోటపై ఈ జెండాను ఎగురవేసే అంశంతో పాటూ, ఆర్థికంగా ఆదుకునే విషయంలో అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కాగా, ఈ జెండా తయారీ కోసం గడిచిన నాలుగేండ్లలో రూ.6.50 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. పూర్తిస్థాయి జెండా ప్రయత్నంలో 24 జెండాలు పాడయ్యాయన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు ఎగరువేసే 4ఇ6 సైజ్ జెండాలు రూపొందించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎర్రకోటపై ఎగరేస్తున్న జెండా కర్ణాటకలో తయారవుతోందని రామచంద్రు తెజావత్ తెలిపారు. ఆ జెండాకు ఐఎస్ఐ ముద్ర, ఇతర నిబంధనలు ఉంటాయన్నారు. రాష్ట్రపతి ఇచ్చిన హామీతో త్వరలో తెలుగు ప్రాంతానికి చెందిన సత్యానారాయణ తయారు చేసిన ఏకవస్త్ర జెండా ఎర్రకోటపై రెపరెపలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశం గర్వించే జెండా: పూనం కౌర్

ఇంటిని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో ఏకవస్త్ర జాతీయ జెండాను సత్యనారాయణ రూపకల్పన చేయడం గర్వకారణమని నటి, ఏపీ చేనేత అంబాసిడర్ పూనం కౌర్ అన్నారు. ఈ జెండా దేశం గర్వించే జెండా అని అభిప్రాయపడ్డారు. ఏకవస్త్రంతో రాత్రింభవళ్ల శ్రమించి సత్యనారాయణ ఈ జెండాను రూపొందించినట్లు చెప్పారు. ఈ జెండా తయారీకి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెబితే సత్య నారాయణ నిరాకరించారన్నారు. చేనేత మగ్గంపై దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని చాటిన సత్య నారాయణను అందరూ అభినందించాలి, ప్రోత్సహించాలి అని తెలిపారు. చేనేతపై ఉన్న మక్కువతో దేశంలో అనేక ప్రాంతాలను సందర్శించానని, చేనేత రంగం అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానని చెప్పారు.

ప్రయివేటు పాలకు పట్టం

- గురుకులాల కాంట్రాక్టు ఆ డెయిరీలకే..
- పుట్టగొడుగుల్లా ప్రయివేటు మిల్క్ సెంటర్లు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- పెద్దగా కన్పించని విజయ, నార్మూల్

ప్రయివేటు మిల్క్ సెంటర్ల పాల దందా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది. అధికారులు సైతం ప్రభుత్వ రంగం మిల్క్ డెయిరీలను పక్కన పెట్టారు. ప్రయివేటు మిల్క్ డెయిరీలను ప్రోత్సహిస్తూ గురుకుల విద్యాసంస్థలకు ఆ పాలనే సరఫరా చేస్తున్నారు. అధికారులు ప్రయివేటు డెయిరీలకు గురుకుల విద్యాసంస్థలకు కాంట్రాక్టు అప్పగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పాల బిజినెస్ ఎవర్ గ్రీన్‌గా మారిపోయింది. వినియోగిస్తున్న పాలకు చెందిన కొన్ని మిల్క్ డెయిరీలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. కానీ ఎక్కడా చూసినా ఆ కంపెనీల పాల ప్యాకెట్లే కనిపిస్తున్నాయి. ప్రభుత్వరంగ డెయిరీలైన విజయ, నార్మూల్ పాల ప్యాకెట్లు కొనుగోలు చేద్దామన్నా కనిపించడం లేదని వినియోగదారులు అంటున్నారు.



పడిపోయిన ప్రభుత్వరంగ డెయిరీల అమ్మకాలు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

15 లక్షల లీటర్లకు పైగా పాలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 15 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవీకాకుండా అదనంగా బయటి నుంచి వచ్చిన లక్షలాది పాల ప్యాకెట్లు అమ్ముడుపోతున్నాయి. వాస్తవంగా చూస్తే.. పాల వ్యాపారంలో ప్రయివేటు డెయిరీలది 90 శాతం వాటా ఉంటే.. విజయ, నార్మూల్ (మదర్) డెయిరీల వాటా 10 శాతానికి మించడం లేదు. మదర్ డెయిరీ పాల ప్యాకెట్లు కొన్నిచోట్ల కనిపిస్తున్నా.. విజయ డెయిరీ పాల ప్యాకెట్లు మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు.

గురుకులాలకు ప్రయివేటే..

గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు రోజూ అందించాల్సిన పాల కోసం టెండర్లను సైతం అధికార యంత్రాంగం ప్రయివేటు మిల్క్ డెయిరీలకు కట్టబెట్టడం గమనార్హం. క్వాలిటీ విషయంలో టాప్‌లో ఉండే ప్రభుత్వరంగ డెయిరీ లను కాదని.. అసలు ఎక్కడి నుంచి పాలను సేకరిస్తున్నారో తెలియని.. ప్రయివేటు మిల్క్ డెయిరీలకు అధికారులు టెండర్లు ఓకే చేయడం వివాదాస్పద మవుతోంది. లీటరు పాలకు రూ.2 తగ్గుతుందనే సాకుతో ఇటీవల గురుకుల పాల టెండర్లను కట్టబెట్టినట్టు తెలుస్తోంది.

పుట్టగొడుగుల్లా ప్రయివేటు మిల్క్ సెంటర్లు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రయివేటు మిల్క్ డెయిరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కనీస ప్రమాణాలు పాటించడం సంగతి పక్కనపెడితే.. అవి నిజంగా పాలేనా..? లేక కెమికల్స్‌తో తయారు చేసి ప్యాకెట్ల లో నింపి సరఫరా చేస్తున్నారా...? అన్నది తెలియదు. యూరియా, సర్ఫ్ తదితర కెమికల్స్‌తో పాలను తయారు చేసి ప్యాకెట్ల రూపంలో విక్రయాలు జరిపిన ఘటనలు బహిర్గతమైన దాఖలాలు లేకపోలేదు.

నల్లగొండ, సూర్యా పేట, యాదాద్రిభువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, నకిరేకల్, తిరుమలగిరి, మిర్యాలగూడ, హాలియా, కోదాడ పట్టణాల్లో ప్రయివేటు మిల్క్ డెయిరీలదే హవా.

ప్రభుత్వ రంగ డెయిరీల బలోపేతమేదీ..?

పాడి రైతాంగాన్ని ప్రోత్సహించడంతో పాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వరంగ డెయిరీలు నడుస్తున్నాయి. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో మదర్ డెయిరీ, విజయ డెయిరీ పాలకు మంచి డిమాండ్ ఉంది. హాట్ కేకుల్లా విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తుల సేల్స్ ఉంటాయి. అయితే, కొంతకాలంగా ఉమ్మడి జిల్లాలో విజయ, నార్మూల్ డెయిరీ ఉత్పత్తులు కన్పించడం లేదు. సదరు డెయిరీలు రోజురోజూకీ ఆర్థికంగా చితికిపోతు న్నాయి. వీటిని బలోపేతం చేయాలంటే ఏకైక మార్గం.. సేల్స్ పెంచడమే. ప్రయివేటు డెయిరీల పాలు, ఉత్పత్తుల వినియోగం రోజు రోజుకూ పెరుగుతూ లాభాలు గడిస్తుంటే.. ప్రభుత్వ రంగ డెయిరీ ఉత్పత్తుల విషయంలో అధికారులు ఏం చేస్తున్నారని ప్రజల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం !

మహిళా సాధికారతకు పట్టం కడదాం

- అన్నదాతలే మన ఆయువు పట్టు
- వాతావరణ మార్పులపై అత్యవసర దృష్టి :

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు



న్యూఢిల్లీ: కల్లోలిత సమయాల్లో కూడా భారత్, ప్రతికూల పరిస్థితులను ధృఢంగా ఎదుర్కొనగలిగి ముందుకు సాగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లో దేశ ఆర్థిక వ్యవస్థ సమర్థవంతంగా నిలబడగలిగిందని, అంతేకాకుండా ఇతరులకు ఆశా కిరణంగా కూడా నిలిచిందని అన్నారు. దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలియచేశారు. అనేక రంగాల్లో దేశం ముందుకెళుతోందని అన్నారు. తనకు ఎదురైన సవాళ్ళను అవకాశాలుగా మలుచుకుని అప్రతిహతంగా ముందుకు సాగుతోందన్నారు. రికార్డు స్థాయిలో అధిక జీడీపి వృద్ధిరేటును సాధించిందన్నారు. జి-20 దేశాల్లో భారతదేశ పాత్రను అమె ఈ సందర్భంగా ఉటంకించారు. విద్యా, శాస్త్ర రంగాల్లో ముందంజ వేస్తున్నామని అన్నారు. జాతీయ విద్యా విధానం, 2020ని, చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించడాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. చంద్రయాన్‌ను విజయవంతంగా ప్రయోగించడంలో ఇస్రో శాస్త్రవేత్తల కృషిని ఆమె కొనియాడారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనివ్వాల్సిందిగా ఆమె కోరారు. ఇందుకోసం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కృషి జరగడం చాలా అవసరమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ పౌరులమని, మన రాజ్యాంగ విధులను, బాధ్యతలను నెరవేర్చడానికి మనందరం ప్రతిన చేయాలని, వ్యక్తిగత, సామూహిక కార్యకలాపాలకు సంబంధించిన అన్ని రంగాల్లో అద్భుతమైన పని తీరు దిశగా ముందుకు సాగేందుకు నిరంతరంగా కృషి జరగాలని ఆమె పిలుపునిచ్చారు. నిరంతరంగా పురోగమిస్తూనే అద్భుతమైన విజయాల సాధనతో సర్వోన్నత శిఖరాలను అధిష్టించవచ్చని అన్నారు. మన రాజ్యాంగమే మనకు మార్గదర్శి పత్రమని వ్యాఖ్యానించారు. మన జాతి నిర్మాతలు కన్న కలలను సాకారం చేసేందుకు సామరస్యత, సోదర భావంతో కలిసిమెలిసి మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులపై అత్యవసరంగా శాస్త్రవేత్తలు, విధానకర్తలు దృష్టి పెట్టాలని ఆమె కోరారు. పర్యావరణ ప్రయోజనాల కోసం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కృషి జరగడం చాలా అవసరమని అన్నారు.

ఆదివాసీలు తమ ఆచార సాంప్రదాయాలను మరింత పరిపుష్టం చేసుకుంటూనే మరోవైపు ఆధునిక భావజాలాన్ని అలవరుచుకోవాలని ముర్ము పిలుపునిచ్చారు. సమాజంలో వెనక్కి నెట్టబడిన వారికి ప్రాధాన్యత నివ్వడమనేది మనం అనుసరించే విధానాల ఏకైక మూల సూత్రమని అన్నారు. ఫలితంగానే గత దశాబ్ద కాలంలో పెద్ద సంఖ్యలో ప్రజలు దారిద్ర్యం నుండి బయటపడ్డారని అన్నారు.

మన అన్నదాతలకు ఈ దేశం రుణపడి వుందన్నారు. ముందుకు సాగే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను, అవరోధాలను అధిగమిస్తూ వారు మన దేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నారని పేర్కొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను, మానవతా సహకారాన్ని మరింత పెంపొందించడంలో భారత్ కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. అంతర్జాతీయ వేదికలపై కూడా తన సత్తా చాటుతోందన్నారు. మొత్తంగా ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులు జి 20దేశాల్లోనే వున్నారని, అంతర్జాతీయ ప్రాధాన్యతలను, సరైన దిశలో పెట్టగలిగేందుకు ఇదొక విశిష్టమైన అవకాశమని, భారత్ దాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు. భారత పౌరులుగా మన గుర్తింపు అన్నింటికీ మించిందని ఆమె వ్యాఖ్యానించారు.

జీపీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్

- దహన సంస్కారాలకు రూ.10 వేల సహాయం
- ఆదేశాలు జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ
- మిగతా డిమాండ్లనూ పరిష్కరించాలి : జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీ కార్మికుల డిమాండ్లను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ప్రకటించినట్టుగానే రాష్ట్ర సర్కారు తొలి అడుగు వేసింది. స్వతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ తీపి కబురు అందించింది. ఎల్ఐసీ ద్వారా గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చేయించేందుకు అంగీకరించింది. ఆ ప్రీమియం డబ్బులను గ్రామ పంచాయతీ నిధుల నుంచి చెల్లించనున్నట్టు ప్రకటించింది. ఇది బాధిత కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేలా ఉంది. పంచాయతీ కార్మికులు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ.10 వేలు కూడా అందచేయనున్నట్టు వెల్లడించింది. జిల్లా పంచాయతీ అధికారులు ఈ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించింది. నిబంధనలు, షరతులను పంచాయతీ కార్మికులకు నేరుగా తెలుపుతామని పేర్కొంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మోమోను జారీ చేసింది.

రెండు డిమాండ్ల పరిష్కారాన్ని స్వాగతిస్తున్నాం :జేఏసీ

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు తక్షణ సహాయం డిమాండ్లను పరిష్కరించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మిక సంఘాల జేఏసీ తెలిపింది. సోమవారం ఈ మేరకు జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యజ్ఞనారాయణ, కన్వీనర్లు వెంకటరాజం, పి.అరుణ్‌కుమార్, శివబాబు, ఎన్.దాసు ఒక ప్రకటన విడుదల చేశారు. పర్మినెంట్, మల్టీపర్పస్ విధానం రద్దు, వేతనాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ, కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ప్రమోషన్లు, తదితర డిమాండ్లను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అవసరమైతే జేఏసీ బృందంతో మరోమారు చర్చలు జరపాలని సూచించారు. మిగతా డిమాండ్లపై నాన్చివేత ధోరణి అవలంబిస్తే మళ్లీ పోరాట బాట పడుతామని హెచ్చరించారు.

ఆత్మరక్షణకు తుపాకులు కావాలి

- హర్యానాలో హిందూత్వ సంస్థల డిమాండ్
- నుహ్ సమీపంలో మహాపంచాయత్ నిర్వహణ
- పోలీసుల షరతులను ఉల్లంఘిస్తూ సమావేశం

హర్యానా: హర్యానాలో హిందూత్వ శక్తులు తన రెచ్చగొట్టే విధానాన్ని మానుకోవటం లేదు. మత ఘర్షణలు చెలరేగిన నుహ్ సమీపంలో నిర్వహించిన మహాపంచాయత్‌లో హిందూత్వ సంస్థలు 'ఆత్మ రక్షణ' కోసం తుపాకులను డిమాండ్ చేశాయి. హర్యానాలోని నుహ్, గురుగ్రామ్ జిల్లాలలో మత హింస జరిగిన రెండు వారాల తర్వాత హిందూత్వ గ్రూపులు పొరుగున ఉన్న పల్వాల్‌లో మహాపంచాయత్ నిర్వహించాయి. సమాజాన్ని రక్షించడానికి తుపాకీ లైసెన్స్‌లను డిమాండ్ చేశాయి. అంతేకాకుండా, ఒక వర్గం ప్రజలపై విద్వేషపూరిత ప్రసంగాలను చేశాయి. 'సర్వ్ హిందూ సమాజ్' బ్యానర్‌పై నిర్వహించిన ఈ సమావేశం నుహ్ సరిహద్దులో ఉన్న పల్వాల్‌లోని పోండ్రి గ్రామంలో జరిగింది.

నుహ్‌లోని కార్యక్రమానికి తొలుత పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే, హాజరయ్యే వారు ఆయుధాలు కలిగి ఉండరాదనీ, ద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదనే షరతుతో పాల్వాల్‌లో ఈవెంట్‌ను నిర్వహించడానికి పోలీసులు అనుమతించారు. అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు ఆ షరతులను ఉల్లంఘించారు. పరిపాలనపై సవాల్ విసిరారు. గన్ లైసెన్స్‌ల డిమాండ్‌ను వినిపించారు. హర్యానా గోరక్షక్ దళ్, గో సంరక్షణ బృందం చీఫ్ ఆజాద్ సింగ్ ఆర్య.. ఈ ప్రాంతంలోని ప్రతి హిందూ గ్రామానికి 100 ఆయుధాలు ఉండాలని డిమాండ్ చేశారు. "ప్రతి ఒక్కరూ రైఫిల్ పొందాలి. రివాల్వర్ కాదు. ఎందుకంటే రివాల్వర్లు చాలా దూరం కాల్చవు" అని అతను ఈవెంట్‌లో చెప్పిన ఒక వీడియో బయటకు వచ్చింది. మనోహరలాల్ ఖట్టర్‌ను దించి యోగి ఆదిత్యనాథ్ వంటి సీఎంను రాష్ట్రానికి తీసుకురావాలని ప్రధానిని డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో జునైద్, నాసిర్ అనే ఇద్దరు ముస్లింలను హత్య చేసి జైలుకెళ్లిన గోసంరక్షకులకు తాను సెల్యూట్ చేస్తున్నానని ఆర్య తెలిపారు.

మరొక వ్యక్తి మాట్లాడుతూ.. "మీరు వేలు ఎత్తితే, మేము మీ చేతులు నరికివేస్తాము" అని ఒక మతాన్ని ఉద్దేశిస్తూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని ఏకైక ముస్లిం మెజారిటీ జిల్లా అయిన నుహ్‌ను రద్దు చేయాలని కూడా మహాపంచాయత్ డిమాండ్ చేసింది. జిల్లాను గోహత్య రహితంగా మార్చాలని ఈ కార్యక్రమంలో హిందూత్వ శక్తులు డిమాండ్ చేశాయి. గతనెల 31న నుహ్‌లో చెలరేగిన హింసను జాతీయ దర్యాప్తు సంస్థ పరిశీలించాలని తెలిపాయి. కాగా, హిందూత్వ శక్తుల డిమాండ్‌లను సామాజికవేత్తలు తప్పుబట్టారు. ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం నియంత్రించాలనీ, లేకపోతే పరిస్థితులు చేజారిపోతాయని హెచ్చరించారు.

మతోన్మాద ధోరణులు రెచ్చగొట్టడానికే బీజేపీ ప్రాధాన్యత

హర్యానాలో మరో హిందూ మహా పంచాయత్ ! : తీవ్రంగా ఖండించిన సీపీఐ(ఎం)



రోహ్‌తక్ : హర్యానాలో ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొని వున్నా తిరిగి పల్వాల్ జిల్లాలోని పాండ్రి గ్రామంలో 'సర్వ జాతీయ హిందూ మహా పంచాయత్' ను నిర్వహించడానికి అనుమతించడం పట్ల సీపీఐ(ఎం) హర్యానా రాష్ట్ర కార్యదర్శివర్గం తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. దీన్ని బట్టి చూస్తుంటే శాంతి సామరస్యతలు నెలకొనేలా చూడడం కన్నా మతోన్మాద ధోరణులు రెచ్చగొట్టేలా చేయడానికే బిజెపి ప్రభుత్వ ప్రాధాన్యతనిస్తోందని స్పష్టమైందని పార్టీ పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. అల్లర్లు జరిగిన నుహ్ జిల్లాకు పక్కనే గల గ్రామంలో ఈ మతపరమైన సమావేశం నిర్వహించడానికి ప్రేరేపించబడిన కారణాలు ఏమిటని ఆ ప్రకటన ప్రశ్నించింది. అయితే ఆ పంచాయత్‌ను స్థానిక ప్రజలు బహిష్కరించడాన్ని పార్టీ స్వాగతించింది. హర్యానాలో గానీ ఈ బ్రజ్ ప్రాంతంలో గానీ గతంలో ఇలా ఏ ఒక్క మతం పేరుతో పంచాయితీలు నిర్వహించిన దాఖలాలు లేవని పార్టీ పేర్కొంది. కానీ ఈ పంచాయితీలో యూపీ, రాజస్థాన్, ఢిల్లీలకు చెందిన విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, గో రక్షా దళ్ వంటి మతోన్మాద సంస్థలు ఇలా పంచాయితీలు నిర్వహిస్తున్నాయి. పంచాయితీలో మాట్లాడిన వారందరూ ముస్లింలపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. హిందువులు వారిపై తిరగబడాలని పిలుపిచ్చారు. ప్రతి హిందూ గ్రామలో కనీసం వంద మందికి ఆయుధాలు ఇచ్చి యువ రక్తం మరుగుతూ వుండేలా చూడాల్సి వుందని గోరక్షా దళ్‌కి చెందిన ఆచార్య అజాద్ శాస్త్రి పిలుపునిచ్చారు. తిరిగి ఆగస్టు 28న నుహ్‌లోని నల్హడ్ నుంచి బ్రజ్ మండల్ జలాభిషేక్ యాత్రను చేపట్టాలని ఈ పంచాయితీ నిర్ణయించింది. నిర్వాహకులు ఇలా బహిరంగంగానే విద్వేష ప్రచారాన్ని వ్యాప్తి చేస్తూ నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వారిపై ఏం చర్యలు తీసుకుంటారని జిల్లా యంత్రాంగాన్ని సీపీఐ(ఎం) ప్రశ్నించింది.

హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు మహిళా సంఘాలు

లోపలికి అనుమతి నిరాకరించిన అధికారులు

- బైఠాయించి నేతల నిరసన
- లైంగిక వేధింపులపై సత్వర విచారణకు డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్

హకీంపేట్ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్లో ఆడపిల్లలపై లైంగిక వేధింపుల విషయంలో పూర్తిస్థాయి సత్వర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం ఆ స్కూల్‌ను సందర్శనార్థం వెళ్లిన మహిళా సంఘాల నేతలను సంబంధిత స్పోర్ట్స్ అధికారులు మెయిన్‌గెట్ దగ్గరే నిలిపివేశారు. దీంతో ఆయా సంఘాల నేతలు నిరసనకు దిగారు. దాదాపు గంటపాటు ఆందోళన చేపట్టారు. స్కూల్ గేటు దగ్గరే బైఠాయించారు.

కీచక అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంఘటనపై విచారణ చేయాలనీ, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.నాగలక్ష్మి, ఏ పద్మ, టీడీపీ తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి, బీఎస్పీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ కేసులో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈతరహా సంఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. పశు సంవర్థక శాఖలో పనిచేసే ఒక డాక్టర్‌ను తెచ్చి స్పోర్ట్స్ స్కూల్‌లో స్పెషల్ ఆఫీసర్ గా నియమించడాన్ని ఖండించారు. కొంత కాలంగా అక్కడ స్పెషల్ అధికారిగా ఉన్న హరికష్ణపై అనేక ఆరోపణలు వచ్చినా, వాటిని కప్పి పుచ్చుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు.

స్కూళ్ళు, కాలేజీలపై ప్రభుత్వ విజిలెన్స్ కరువైందనడానికి ఈ సంఘటనే సాక్ష్యమని వివరించారు. ప్రతిష్టాత్మకమైన స్పోర్ట్స్ స్కూళ్లలోనే ఈ పరిస్థితి ఉండటం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీలలో తరచుగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయా సంస్థల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి అవి సమర్థవంతంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

తెలంగాణ ఇచ్చింది...అమ్ముకోవడానికి కాదు

- అధికారంలోకి వచ్చాక మళ్లీ మద్యం టెండర్లు :రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది... భూములు అమ్ముకోవడానికి కాదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో మహబూబ్‌నగర్, అలంపూర్ తదితర నియోజకవర్గాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ 10 వేల ఎకరాల భూమిని కేసీఆర్ కుటుంబం ఆక్రమించుకున్నదని ఆరోపించారు. టీఆర్ఎస్ ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయనీ, దీంతో ఆస్తులు అమ్ముకుని విదేశాలకు పారిపోవాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ తన అనుయాయులకు అప్పగించేందుకే మద్యం టెండర్లను నాలుగు నెలల ముందే వేశారనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ వేస్తామని స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని తెలిపారు. అధికారం శాశ్వతం కాదనీ, పోలీసులు వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జిల్లాల్లో అన్ని సీట్లలో గెలుపు కోసం కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.





అరెస్టులతో అడ్డుకోలేరు

• వెంటనే విడుదల చేయాలి: రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ నాయకులను అడ్డుకోలే రని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు, వరదలకు నగరం తీవ్రంగా దెబ్బతిన్నా... ఒక్క పైసా నష్టపరిహారం గాని, నష్ట నివారణ కార్యక్రమాలు గాని చేపట్టలేదని తెలిపారు. అందుకు నిరసనగా గ్రేటర్ వరంగల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులను గృహ నిర్బంధాలు చేసి, అక్రమ అరెస్టులు చేశారని తీవ్రంగా ఖండించారు. నాయకులతో కార్పొరేషన్ అధికారులు మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

• బాధితులకు రూ.13 లక్షల వస్తువులు పంపిణీ
• మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున సాయం



నష్టం భారీగా ఉంటే.. కొందరికే సహాయమా..?

అందరినీ ఆదుకోవాలి.. పంట నష్టంపై ప్రకటన చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం డిమాండ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వరదల్లో కొట్టుకుపోయి.. ఇల్లు కూలి.. సర్వస్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాల్లో సోమవారం రాష్ట్ర నాయకులు పర్యటించారు. 250 కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. జిల్లావ్యాప్తంగా వరదలకు నష్టపోయిన వెయ్యి కుటుంబాలకు రూ.13 లక్షల విలువైన వస్తువులు, దుస్తులు, వంట సామాగ్రి పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మృతిచెందిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5000 అందజేశారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో గత నెల 26న కురిసిన భారీ వర్షాలకు మూడు మండలాలు 16 గ్రామాల్లో భారీ నష్టం జరిగిందన్నారు.

కొండాయి గ్రామంలో 9 మంది, ప్రాజెక్ట్ నగరంలో ముగ్గురు, జంపన్న వాగులో మరో ఇద్దరు చనిపోయినట్టు చెప్పారు. కొండాయిలో వరద బీభత్సానికి పూర్తిగా నష్టపోయిన కుటుంబాలను ఐటీడీఏ అధికారులు ఏటూరు నాగారం మండల కేంద్రంలో పునరావాసాలకు తరలించి.. చేతులు దులుపుకున్నారని చెప్పారు. కొండాయి, మల్యాల గ్రామల్లో 200 కుటుంబాలకు నష్టం జరిగితే కేవలం 55కుటుంబాలకు రూ.10,000 చొప్పున ఇచ్చి మిగతా కుటుంబాలను వదిలేయడం మంత్రి సత్యవతి విజ్ఞతకే వదిలేస్తున్నట్టు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇండ్లకు ఇంటికి రూ.25వేల చొప్పున పరిహారం ఇస్తామని చెప్పిన మంత్రికి 55 కుటుంబాలు మాత్రమే కనిపించాయా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని మళ్లీ జంపన్న వాగు పెరుగుతుందని అన్నారు.

అలాంటి సమయాల్లో బోటు సౌకర్యం తీసేయడం సరికాదన్నారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యాలకు గురైతే వైద్యానికి వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడుతాయని, వెంటనే బోటు సౌకర్యం కల్పించాలని కోరారు. పూర్తిగా ముంపునకు గురైన కొండాయి, మల్యాల గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పక్కా ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో వేలాది ఎకరాలు పంట నష్టం జరిగితే ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.50వేలు భూమి చదును చేసుకోవడం కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొండాయి బ్రిడ్జిని వెంటనే నిర్మించాలన్నారు. లేదంటే భవిష్యత్తులో కొండాయి, మల్యాల గ్రామాల ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి ఎండి దావూద్, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, కొండాయి సర్పంచి కాక వెంకటేశ్వర్లు, నాయకులు యాకూబ్, జీవన్, అరుణ్, బట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు పట్టవా..?

• ప్రమాదకరంగా ఖమ్మం-బోనకల్ రోడ్డు
• 18 మంది ప్రాణం పోయినా పట్టని మంత్రి, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మెన్
• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని
• రోడ్డు కోసం పాదయాత్ర ప్రారంభం



నవతెలంగాణ- చింతకాని

ఖమ్మం-బోనకల్ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి జనం ప్రాణం కోల్పోతున్నా జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కకు బాధ్యత లేకుండా పోయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. అధ్వానంగా ఉన్న ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారి మరమ్మతుల చేపట్టాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పందిళ్ళపల్లి నుంచి నాగులవంచ వరకు చేపట్టిన పాదయాత్రను పోతినేని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం- బోనకల్ ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే రహదారులను విస్మరించి కార్పొరేట్లకు చెందిన గ్రీన్‌ఫీల్డ్ రహదారుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. మంత్రి పువ్వాడ కేవలం ఖమ్మం నియోజకవర్గం మంత్రి కాదని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ రోడ్డు మార్గంలో తిరుగుతున్న ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో రోడ్ల సమస్య పరిష్కరించకుండా రాష్ట్ర సమస్యల కోసం పాదయాత్ర చేస్తున్నానని చెప్పటం సిగ్గుచేటన్నారు. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటున్న జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్‌రాజు కనీసం ఈ రోడ్డు మరమ్మతులపై నోరు మెదపకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ఆరు నెలల వ్యవధిలో 18 మంది మృతిచెందడంతోపాటు చాలా మంది గాయపడ్డారని, అయినా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మధిర నియోజకవర్గ కన్వీనర్ పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణం కోల్పోతున్నా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకపోవడం సరికాదన్నారు. తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని, ఖమ్మం-బోనకల్ రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానకి రాములు, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవి, నన్నక కృష్ణమూర్తి, దేశబోయిన ఉపేందర్, రాచబంటి రాము, లింగం కోటేశ్వరరావు, కాటబత్తిని వీరబాబు, కూచిపూడి బుచ్చిబాబు, మద్దిన్ని బసవయ్య, పులి యజ్ఞ నారాయణ, వాక సీతారామిరెడ్డి, పంగా గోపయ్య, కిరణ్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఉద్రిక్తత

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. ఉదయమే పోలీసులు నాయకులను ముందస్తుగా ఇండ్ల వద్దనే నిర్బంధించారు. మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ముఖ్య నాయకులను గృహనిర్బంధంలో ఉంచారు. పోలీసుల నిర్బంధం నుంచి కొందరు కాంగ్రెస్ శ్రేణులు తప్పించుకొని రోడ్ల మీదికి వచ్చారు. పోలీసులు వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆధ్వర్యంలో ఎంజీఎం సర్కిల్‌లో భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఇంతేజార్‌గంజ్ సీఐ శ్రీనివాస్, మెట్టవాడ సీఐ ఎన్ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి మున్సిపల్ కార్పొరేషన్ వైపు ఎవరినీ అనుమతించలేదు. మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడికి అనుమతి లేని కారణంగా గుంపులుగా ఎవరూ ఆందోళన చేయొద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల కాంగ్రెస్ శ్రేణులు వరంగల్ ఎంజీఎం, రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ బారీకేడ్లను దాటుకొని మున్సిపల్ కార్పొరేషన్ వైపు వెళ్లే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న ఏసీపీ బోనాల కిషన్, కాజీపేట ఏసీపీ డేవిడ్‌తో కలిసి సీఐలు కాంగ్రెస్ శ్రేణులను అడ్డగించారు. దీంతో ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట, వాగ్వాదం జరిగింది. శాంతియుతంగా ఆందోళన చేయడానికి వస్తే అడ్డగించారని, ఇది దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించి మామనూరు పోలిస్ ట్రెయినింగ్ కళాశాలకు తరలించారు.

రైతుబంధా.. రాబంధుల పాలనా కావాలా..

ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలి • ప్రజల కష్టాలు పట్టని బీజేపీ



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

'కాంగ్రెస్ వచ్చేది లేదు. వస్తే రాబంధుల రాజ్యమే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతుబంధు ప్రభు త్వం. రాబంధుల పాలన కావా లా, రైతుబంధు పాలన కావాలా' అని మంత్రి కేటీఆర్ ప్రజలను ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లాలో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం పర్యటించారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో ఆర్చ్‌ను, సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. తాడ్వాయిలో స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్లారెడ్డిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. 'సాగుకు 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా లేక 3 గంటలు ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా' అని ప్రశ్నించారు. 50ఏండ్లలో అభివృద్ధి చేయని కాంగ్రెస్ ఇప్పుడు అభివృద్ధి చేస్తా అంటే ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ సరిగా ఉండేది కాదని, అప్పుడు పెన్షన్ రూ.200 ఉంటే బీఆర్ఎస్ హయాంలో రూ.2016 చేశామని చెప్పారు. వికలాం గులకు అప్పుడు రూ.500 ఉంటే తాము రూ.4000 ఇస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ అని విమర్శించారు. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్‌లో ఇద్దరు పోటీ పడుతున్నారని, ఇప్పుడు మరో నాయకుడు కూడా వెళ్తున్నారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం జన్‌ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని ఖాతాలు తెలిపించి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీని నిలబెట్టుకోలేదు కానీ.. అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా.. ప్రజల కష్టాల గూర్చి బీజేపీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బ గడుపుకుంటోందని విమర్శించారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ఎల్లారెడ్డిలో డిపాజిట్ కూడా రాదన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, రసమయి బాలకిషన్, జడ్పీ చైర్మెన్ శోభ, మాజీ మంత్రి నెరేళ్ళ ఆంజనేయులు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, రాష్ట్ర గ్రంథలయ చైర్మెన్ శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ముజీబొద్దిన్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ, ఎంపి చైర్మెన్ కాశినారాయణ, జడ్పీటీసీ ఉష గౌడ్, ఎంపీపీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు స్వల్ప అస్వస్థత

జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా అస్వస్థతకు గురి కావడంతో ఆర్అండ్‌బీ గెస్ట్‌లో విశ్రాంతి తీసుకున్నారు. కొద్ది సేపటి తర్వాత మళ్లీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్

కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌తో పాటు నాయకులు రాజనర్సు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణేశ్ నాయక్, మాలోత్ నౌసిల్లల్ నాయక్, కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. తాడ్వాయి నుంచి ఎల్లారెడ్డికి వెళ్తుండగా.. మంత్రి కాన్వాయ్‌ను కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు చెదరగొట్టారు.

నిరుద్యోగ యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ఉద్యోగం రాదనే మనస్తాపంతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ రూరల్ మండలం హచ్చుతాండ గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తల తండాలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గుగులోత్ యాకోబు-బుజ్జిల కుమారుడు రాజకుమార్ (26) ప్రభుత్వ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. రాజకుమార్ మండల పరిధిలోని శారద స్కూల్లో పదో తరగతిలో 10/10, ఇంటర్‌లో 989 మార్కులు, బీటెక్ సివిల్ ఇంజినీర్‌లో 85% సాధించాడు. 2020 నుంచి ఫ్రెండ్స్‌తో ఉంటూ ఏఈఈ, గ్రూప్-2 మరియు 4కు ప్రిపేర్ అయ్యాడు. ఏఈఈ పేపర్ లీకేజ్ కావడం, గ్రూప్-2 పరీక్ష వాయిదా పడటంతో ఆందోళనకు గురయ్యాడు. ఇన్ని సంవత్సరాలు ప్రిపేర్ అయినా ఉద్యోగం వస్తుందోరాదోనని ఆందోళనకు గురయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. తమ కొడుకు మృతికి ప్రభుత్వమే కారణమని తండ్రి యాకోబు ఆవేదన వ్యక్తం చేశాడు.

కార్డియాక్ రిహాబ్‌తో కోలుకున్న గుండె రోగులు

ఇండిపెండెన్స్ డే రన్‌లో పరుగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



గతంలో గుండె సంబంధిత జబ్బులు వచ్చాయంటే ఒక మూలన పడి ఉండమనేవారు. గతంలోనే కాదు... ఇప్పటికీ అవగాహనా రాహిత్యంతో అదే పని చేస్తున్నారు. కానీ, కొంత మంది గుండె సంబంధిత బాధితులు, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు సైతం ఇతరుల మాదిరిగా పరుగులు పెడుతుండటం గమనార్హం. ఇదెలా సాధ్యమైంది? కార్డియాక్ రిహాబ్ వారి జీవితాల్లో కొత్త వెలుగు తెస్తున్నది. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో కన్సల్టెంట్ కార్డియాక్ రిహాబ్ ఫిజిషియన్ డాక్టర్ మురళీధర్ బాబీ ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ డే రన్ నిర్వహించారు.

వినూత్నమైన, ఆధునాతనమైన కార్డియాక్ రిహాబ్ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పెరిగిన తమ గుండె సామర్థ్యాన్ని ప్రదర్శించేలా పరుగులు తీశారు. దీంతో ప్రజల్లో కార్డియాక్ రిహాబ్ పనితీరు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. ఐదు, 10 కిలోమీటర్ల పరుగులో పాల్గొని చూసే వారి కనులకు ఆశ్చర్యం కలిగించారు.

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉన్నమేరకు సాధించిన విజయాలు తక్కువేమీ కాదు. బూర్జువా భూస్వామ్య రాజ్యాంగం పరిధిలో కూడా పరిమిత ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసి చూపించాయి. మూడు రాష్ట్రాలలో వామపక్ష ప్రభుత్వాలు విద్య, వైద్యం, భూమి, ప్రజాపంపిణీ వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తేగలిగాయి. మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు భద్రత కల్పించగలిగాయి. ప్రజాస్వామ్య, లౌకిక విలువలు కాపాడగలిగాయి. దేశంలో తొలి గిరిజన స్వయంపాలక సంస్థను సాధించుకున్నది త్రిపురలోనే.

ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో నడుచుకుంటున్న బీజేపీ నేతలు, ప్రస్తుత కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య, లౌకిక పునాదుల మీద దాడి ఉధృతం చేసారు. మత ప్రాతిపదికన పాలనను వ్యతిరేకించిన సర్దార్ పటేల్‌ను, మతఘర్షణలకు కారణమైన ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన ఆయనను హిందువుల ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నారు. రాముడిని ఉపయోగించుకుని ఉండకపోతే తాను ఢిల్లీలో గెలిచేవాడినే కాదని అద్వానీ ఒప్పుకున్నారు. గుడి ఉద్యమం రాజకీయపరమైందే తప్ప మతానికి సంబంధంలేదని సుష్మా స్వరాజ్ అంగీకరించారు. గాంధీ జాతిపిత కాదని అద్వానీ అన్నారు.



ఏకపక్షం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన ఏకరూప-కార్పొరేట్ ఎజెండాకు మరింత పదును పెట్టి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మంటకలిపింది. పార్లమెంట్ సమావేశాలు జులై 20న ప్రారంభమై శుక్రవారంతో ముగిశాయి. జనాన్ని భక్షించే, అవస్థలపాల్జేసే, ఇంకా ఇంకా సహజ వనరుల దోపిడీకి ఆస్కారం కలిగించే బిల్లులను ఆమోదింపజేసుకుకోడానికి, ప్రతిపాదించడానికి పార్లమెంట్‌ను మోడీ ప్రభుత్వం ఒక సాధనంగా వాడుకుంది. ఏడెమిది మాసాల్లో సార్వత్రిక ఎన్నికలుండగా ఇప్పుడూ ప్రజల కంటే మతతత్వ-కార్పొరేట్ కార్యాచరణకే నడుంకట్టింది. ఇదే తన అసలు సిసలైన ఎజెండా అని అరమరికలు లేకుండా స్పష్టం చేసింది. ఎగువ, దిగువ సభలు కలిపి 21 బిల్లులు ఈ సమావేశాల్లో ఆమోదం పొందాయి. చట్టరూపం దాల్చిన వాటిలో అత్యంత దుర్మార్గమైనవి అటవీ (సంరక్షణ) చట్టం, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం. ప్రజలతో పర్యావరణంతో సంబంధం లేకుండా ప్రయివేటు పెట్టుబడిదారులు జాతీయ వనరులను దోచుకోడానికి, అడవులపై ఆధారపడ్డ ఆదివాసీల, ఇతర పేదల భూములు లాక్కోడానికి ఈ చట్టాలు బాగా ఉపకరిస్తాయి.

1980 నాటి అటవీ చట్టం ప్రధానోద్దేశం నిర్లక్ష్యపూరిత దోపిడీ నుంచి అడవులను రక్షించడం. 2006లో తెచ్చిన అటవీ హక్కుల చట్టంలో గిరిజనులు, ఇతర సంప్రదాయ అటవీ వాసులకు భూములపై హక్కులు కల్పించేందుకు కొన్ని మినహాయింపులు ఇచ్చారు. ప్రస్తుత చట్టంలో రోడ్లు, మౌలిక సదుపాయాల, వంటి వాటికి అటవీ భూములను స్వేచ్ఛగా తీసుకొనే వెసులుబాటు కల్పించారు. పర్యావరణానికి హాని తలపెట్టి నిరంతర మైనింగ్‌ల ద్వారా వనరులను దోచుకోడానికి వీలుగా సవరణలు చేశారు. బిల్లుల ఆమోదానికి ఏ విధంగా బుల్డోజ్ చేశారంటే కనీసం అటవీ, పర్యావరణ అంశాలపై పరిశీలనకు ఉన్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి బిల్లులపై కనీస సమాచారం ఇవ్వకుండా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని కమిటీ ఛైర్మన్ జైరాంరమేష్ చెప్పారు. తాను ఛైర్మన్ పదవిలో ఉండనని ప్రకటించారు. మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ నిబంధనలను, సంప్రదాయాలను తుంగలో తొక్కుతోందనడానికి ఈ దృష్టాంతం తిరుగులేని ఉదాహరణ. ఢిల్లీ ప్రభుత్వ పాలనపై కేంద్ర పెత్తనానికి ఉద్దేశించిన ఢిల్లీ సర్వీస్ బిల్లు సమాఖ్య వ్యవస్థపై మోడీ సర్కారు చేసిన దాడి. డేటా ప్రొటెక్షన్ బిల్లు పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుంది. మల్టీ కోపరేటివ్ సొసైటీల బిల్లు రాష్ట్రాల పరిధిలోని సహకార వ్యవస్థపై కేంద్రం పెత్తనం చేయడానికి ఉద్దేశించినది. బిల్లుల్లో చాలా మట్టుకు మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. అంతా ఏకపక్షం.

మోడీ సర్కారు తీసుకొచ్చిన మరో దుర్మార్గమైన బిల్లు కేంద్ర ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్, సభ్యుల నియామకాలకు సంబంధించినది. పార్లమెంట్ చట్టం చేసే వరకు ఎంపిక కమిటీలో ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ (సిజెఐ) ఉండాలని రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. బిల్లులో ఎంపిక కమిటీ నుంచి సిజెఐని ప్రభుత్వం తొలగించింది. కమిటీలో ప్రధాని నామినేట్ చేసిన కేబినెట్ మినిస్టర్‌ను చేర్చింది. ఇసిపై పెత్తనానికే ఈ బిల్లు. అంతేకాదు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానే మూడు కొత్త కోడ్‌లు, సిఆర్‌పిసి పేరును భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం, ఐపిసి పేరును భారతీయ న్యాయ సంహితగా మార్పు, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పేరును భారతీయ సాక్ష్యాధారాల చట్టంగా మార్చేందుకు చివరి రోజు మూడు బిల్లులు తీసుకొచ్చింది.. రాజద్రోహం అనే పదాన్ని తీసేసి అంతకంటే క్రూరమైన నిబంధనలను జోడించింది. చట్టాలకు హిందీపేర్లు పెట్టడం ఏకరూప సిద్ధాంత అమలులో భాగం. ఆ ముసుగులో పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే, అణచివేతను పెంచే చట్టాలు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని స్పష్టం చేస్తుంది. రాజ్యసభలో ఆప్ ఎంపి, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత సస్పెన్షన్ బీజేపీ అసహనానికి నిదర్శనం. మణిపూర్‌పై అవిశ్వాస తీర్మానం, ఢిల్లీ బిల్లుపై, ఇంకా ఇతర అంశాలపై ప్రతిపక్ష 'ఇండియా' మోడీ ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పోయించడం కొత్త పరిణామం. బీజేపీ ఓటమే లక్ష్యంగా 'ఇండియా' కార్యాచరణ బలోపేతం కావాలి. ఇదే ప్రజల ఆకాంక్ష.

స్వతంత్ర భారతం - సవాళ్లు





ఎస్. వీరయ్య

స్వతంత్ర భారతావనికి 76ఏండ్లు నిండాయి. స్వతంత్ర దినోత్సవమనే పేరే తప్ప ఉత్సాహం లేదు. మండుతున్న మణిపూర్‌లో నడిబజారులో వస్త్రాపహరణానికి బలవుతున్నది మహిళ. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, మహిళల మీద లైంగిక దాడులు, కులదురహంకార దాడులకు హద్దుల్లేవు. వీటిని పరిష్కరించవల్సిన పాలకులే, ప్రజల దృష్టిని మరలించి మణిపూర్, హర్యానా వంటి రాష్ట్రాలలో మంటలు సృష్టించారు. ఉమ్మడి పౌరస్మృతి ముందుకు తెచ్చారు. రాజ్యాంగ విలువలనే ఖాతరు చేయని పాలకులు! ఎందుకీ దుస్థితి ఏర్పడింది. దీనికి పరిష్కారం ఏమిటి?

స్వతంత్ర భారతదేశ స్వభావం గురించిన చర్చ ఈనాటిది కాదు. వైవిధ్యభరితమైన సంస్కృతులు, సంప్రదాయాల సమాహారమే భారతదేశమన్న మౌలిక విషయాన్ని జాతీయోద్యమ స్రవంతి గుర్తించింది. దానికి భరోసా ఇచ్చే ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యంగా ఉండాలని నిర్ణయించింది. అంతటితో ఆగకూడదని కమ్యూనిస్టు ఉద్యమం

> స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అనిర్వచనీయం. బ్రిటిష్ ఇండియాలో జాతీయోద్యమం లోనూ, సంస్థానాలలో జమీందారీ విధానానికీ, రాచరికానికీ వ్యతిరేకంగా పోరాడిన త్యాగధనులు. భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభలకు హాజరైన ప్రతినిధులందరూ స్వాతంత్ర్య సమరయోధులే! 407మంది ప్రతినిధుల జైలు జీవితమంతా కలిపితే 1344 సంవత్సరాలు. సగటున ఒక్కొక్కరు మూడేండ్లు జైలులో గడిపారు. ఈ దేశంలో ఏ పార్టీకి ఈ చరిత్ర ఉన్నది?

భావించింది. ప్రజలకు నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలన్నది. అది జరగనప్పుడు ప్రజల అసంతృప్తిని మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులు వినియోగించుకుంటాయని హెచ్చరించింది. మత ప్రాతిపదికన పాలన సాగించాలన్నది మూడవ వాదన. దీనికి సైద్ధాంతిక పునాదినిచ్చినవాడు వినాయక్ దామోదర్ సావర్కర్. 'హిందూత్వ' పేరుతో 1923లో ఆయన ప్రచురించిన పత్రమే ప్రాతిపదిక. 'హిందూత్వ' ఒక రాజకీయ నినాదం మాత్రమేనని స్వయంగా సావర్కరే చెప్పారు. సావర్కర్ ఇంతటితో ఆగలేదు. మత ప్రాతిపదికన ద్విజాతి సిద్ధాంతం ప్రకటించారు. ఈ నినాదాన్ని మహ్మద్ అలీ జిన్నా అందుకున్నారు. ముస్లింలు మెజారిటీగా ఉన్న ప్రాంతాన్ని పాకిస్తాన్‌గా ప్రకటించాలన్నారు. బ్రిటిష్ పాలననుంచి స్వాతంత్ర్యం పొందుతూ ఇండియా, పాకిస్తాన్‌లు ఏర్పడ్డాయి. వెనుకబడిన ఛాందసవాదం, నియంతృత్వం ప్రాతిపదికన పాకిస్తాన్ పాలన సాగింది. ఇందుకు భిన్నంగా, ఒకడుగు ముందుకేసి, అభివృద్ధి కరమైన ఆలోచనలతో, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యంగా భారతదేశం ప్రకటించుకున్నది. మతోన్మాదులకు ఇది గిట్టలేదు. ఆగ్రహంతో గాంధీజీని పొట్టన పెట్టుకున్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అనిర్వచనీయం. బ్రిటిష్ ఇండియాలో జాతీయోద్యమం లోనూ, సంస్థానాలలో జమీందారీ విధానానికీ, రాచరికానికి వ్యతిరేకంగా పోరాడిన త్యాగధనులు. భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభలకు హాజరైన ప్రతినిధులందరూ స్వాతంత్ర్య సమరయోధులే! 407మంది ప్రతినిధుల జైలు జీవితమంతా కలిపితే 1344 సంవత్సరాలు. సగటున ఒక్కొక్కరు మూడేండ్లు జైలులో గడిపారు. ఈ దేశంలో ఏ పార్టీకి ఈ చరిత్ర ఉన్నది? ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త సావర్కర్, జైలునుంచి విడుదల చేస్తే, బ్రిటిష్ వారి సేవలో కాలం గడుపుతానని మొకరిల్లి బయటపడినవారే కదా! ఎమర్జెన్సీ కాలంలో బాలాసాహెబ్ దేవరస్ చేసిన పనేమిటి? తాను జైలులో ఉండేకంటే, బయట ఉంటేనే "మీకు ఉపయోగకరం" అని ఇందిరాగాంధీతో రాయబారాలు నడిపి బయటపడ్డారు కదా!

కులమతాలకతీతంగా సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భవిష్యత్తు భారత దేశానికి మార్గదర్శి అయ్యింది. పోరాడిన కష్టజీవులకు మతం ఆటంకం కాలేదు. ఆ పోరాట ఫలితమే హైదరాబాద్ రాజ్యం స్వతంత్ర భారత దేశంలో విలీనం. బెంగాల్ ప్రాంతంలో తెభాగ రైతాంగ పోరాటం మరో మైలురాయి. పోలీసు కాల్పులకు హిందూ, ముస్లిం, ఆదివాసీ రైతులు నేలకొరిగారు. ఎర్రజెండా వెలుగులో రైతాంగ పోరాటం ఉధృతంగా సాగుతున్న నావోఖాలి, తిప్పెర జిల్లాలను, చుట్టూ జరుగుతున్న మతకొట్లాటలు తాకలేకపోయాయి. అప్పటిదాకా మతంపేరుతో పరస్పర దాడులకు పాల్పడ్డ బీహార్ పేద రైతాంగం, ఎర్రజెండా ప్రవేశంతో ఏకమై, భూస్వాములమీద తిరుగుబాటు చేసారు. పున్నప్ర, వాయలార్‌లో కూడా హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన పేదలంతా ఎర్రజెండా ఆయుధంగానే రాచరికాన్ని ప్రతిఘటించారు. అస్సాం, సుర్మా లోయ ప్రాంతాలలో రైతాంగ పోరాటం కూడా మరువలేనిది. కౌలురైతులు, కుటుంబం అంతా భూస్వాములకు చాకిరీ చేస్తున్న హిందూ, ముస్లిం నాన్కార్లు సాగించిన తిరుగుబాటు. ఇదీ అరుణ పతాకం నీడలోనే. షేక్ అబ్దుల్లా నాయకత్వంలో జమీందారీ, రాచరిక వ్యవస్థల మీద తిరుగుబాటు చేసిన రైతాంగం కాశ్మీరీ ముస్లింలు. పాకిస్తాన్‌ను ఆనుకుని ఉన్నప్పటికీ, ముస్లిం ఛాందసవాదాన్ని తిరస్కరించి, వీరంతా లౌకిక భారతదేశంలో విలీనం కావడానికి మార్గం చూపింది ఈ పోరాటమే! బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, సంస్థానాలలో సాగిన భూస్వామ్య రాచరిక వ్యతిరేక పోరాటాల ఫలితమే నేటి భారత జాతీయ భావన. సకల సంస్కృతుల సమైక్య జీవనధార. అదే నేటి భారతదేశానికి పునాది. వైవిధ్యాన్ని నిరాకరించటమంటే విచ్ఛిన్నానికి బాటలు వేయడమే.

మతభావాల కతీతంగా సాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో మతోన్మాద చిచ్చు రగిల్చింది ఆర్ఎస్ఎస్. ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమకాలంలో తెల్లదొరలముందు సాగిలపడింది. లాలా లజపతిరాయ్ మతరాజ్యమన్న భావననే తిరస్కరించారు. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన బాలగంగాధర తిలక్ ప్రజలను కదిలించేందుకు పండుగలను వినియోగించుకున్నారే తప్ప హిందూ రాజ్యమన్న భావనకు లోనుకాలేదు. స్వాతంత్ర్యోద్యమ నేత శ్రీనివాస అయ్యంగార్ మతతత్వం జాతీయతకు విరుద్ధం అన్నారు. స్వరాజ్యానికి అడ్డుకట్ట అన్నారు. బ్రిటిష్ పాలకుల చేతిలో ఉన్న ఇండియన్ ఆర్మీలో చేరవద్దని ముస్లింలీగ్ తీర్మానించింది. ఇందుకు భిన్నంగా యువత ఆర్మీలో చేరాలని ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చింది. 1922లో సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ ఉపసంహరించినపుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం కొనసాగించాలని ముస్లింలీగ్ కోరింది. 1920లో మొట్టమొదట కమ్యూనిస్టులు సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదమిచ్చారు. 1922లో ఖిలాఫత్ ఉద్యమం కూడా సంపూర్ణ స్వాతంత్ర్యం కోరుతూ తీర్మానం చేసింది. సావర్కర్ ప్రకటించిన హిందూత్వ, ద్విజాతి సిద్ధాంతంతోనే ఒకవైపు హిందూ మతోన్మాదం, మరోవైపు ముస్లిం మతోన్మాదం మొదలైంది. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనవద్దనీ, తమ యవ్వన జీవితాన్ని వృధా చేసుకోవద్దనీ యువతకు గోల్వాల్కర్ బహిరంగంగానే పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1939లో కాంగ్రెసు పాలనాధికారులు రాజీనామా చేసిన సమయంలో సావర్కర్ మాత్రం వైస్‌రాయ్‌ని కలిసి మద్దతు తెలిపారు.

ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో నడుచుకుంటున్న బీజేపీ నేతలు, ప్రస్తుత కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య, లౌకిక పునాదుల మీద దాడి ఉధృతం చేసారు. మత ప్రాతిపదికన పాలనను వ్యతిరేకించిన సర్దార్ పటేల్‌ను, మతఘర్షణలకు కారణమైన ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన ఆయనను హిందువుల ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నారు. రాముడిని ఉపయోగించుకుని ఉండకపోతే తాను ఢిల్లీలో గెలిచేవాడినే కాదని అద్వానీ ఒప్పుకున్నారు. గుడి ఉద్యమం రాజకీయపరమైందే తప్ప మతానికి సంబంధంలేదని సుష్మా స్వరాజ్ అంగీకరించారు. గాంధీ జాతిపిత కాదని అద్వానీ అన్నారు. గాడ్సే దేశభక్తుడని సాక్షి మహరాజ్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో ఈ మతోన్మాదుల ఆటలు సాగలేదు. ఆర్థిక స్వాతంత్ర్యం వైపు అడుగులు వేయకపోవటం, సుదీర్ఘకాలం సాగిన కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను మతోన్మాదులు వాడుకోగలిగారు.

ఒకవైపు బ్రిటిష్ వ్యతిరేక పోరాటం, మరోవైపు పెట్టుబడిదారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం మాత్రమే మత కొట్లాటలను అధిగమించగలదనీ, కార్మిక కర్షక ఐక్యత సాధించే మార్గమనీ కమ్యూనిస్టు పార్టీ భావించింది. జాతీయోద్యమ కాలమంతా ఆ దిశలోనే పయనించింది. ప్రజాతంత్ర ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతంలో మతోన్మాదం బలపడుతోందని 1953 నాటికే కమ్యూనిస్టు పార్టీ గుర్తించింది.


దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతాలలోనే, లేదా బలహీనపడిన తర్వాతనే మతోన్మాదం పుంజుకున్నది. తెలంగాణలో సైతం వామపక్ష ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతాల్లోనే మతకొట్లాటలు ప్రారంభమైనాయి. రైతాంగ పోరాటం విస్తరించని ప్రాంతాలలోనే (ఇప్పుడవి మహారాష్ట్ర, కర్నాటకలో ఉన్నాయి) మతోన్మాదం బలపడింది. 1970 మార్చి 2న బొంబాయి నగరంలో మతోన్మాదులు మత కొట్లాటలు రగిల్చారు. మార్చి 4న వేలాదిగా వ్యవసాయ కార్మికులు ఎర్రజెండాలతో బొంబాయి నగరంలో కదం తొక్కారు. వర్గ పోరాట బాట చూపారు. వామపక్షం బలంగా ఉంటే ఏమి చేయగలదో కేరళ వామపక్ష ప్రభుత్వం చేసి చూపిస్తున్నది. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉన్నమేరకు సాధించిన విజయాలు తక్కువేమీ కాదు. బూర్జువా భూస్వామ్య రాజ్యాంగం పరిధిలో కూడా పరిమిత ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసి చూపించాయి. మూడు రాష్ట్రాలలో వామపక్ష ప్రభుత్వాలు విద్య, వైద్యం, భూమి, ప్రజాపంపిణీ వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తేగలిగాయి. మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు భద్రత కల్పించగలిగాయి. ప్రజాస్వామ్య, లౌకిక విలువలు కాపాడగలిగాయి. దేశంలో తొలి గిరిజన స్వయంపాలక సంస్థను సాధించుకున్నది త్రిపురలోనే. నియంతృత్వ వ్యతిరేక పోరాటంలో, రాష్ట్రాల హక్కులూ, అధికారాల కోసం సాగిన ఉద్యమంలో వామపక్ష ప్రభుత్వాల పాత్ర చిన్నది కాదు. దేశంలో ఇంతకాలం ప్రభుత్వ రంగం, ప్రజాస్వామ్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు బతికున్నాయంటే అది ఎర్రజెండా పుణ్యమేనని ప్రజాస్వామ్యవాదులంతా అంగీకరిస్తారు.

ఇప్పుడు కూడా మతోన్మాద ప్రమాదాన్నుంచి దేశాన్ని రక్షించే కృషిలో కీలక పాత్ర ఎర్రజెండా ఉద్యమానిదే. అందుకే కన్నూర్‌లో జరిగిన సీపీఐ(ఎం) మహాసభల తీర్మానంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయటమే

> ఒకవైపు బ్రిటిష్ వ్యతిరేక పోరాటం, మరోవైపు పెట్టుబడిదారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం మాత్రమే మత కొట్లాటలను అధిగమించగలదనీ, కార్మిక కర్షక ఐక్యత సాధించే మార్గమనీ కమ్యూనిస్టు పార్టీ భావించింది. జాతీయోద్యమ కాలమంతా ఆ దిశలోనే పయనించింది. ప్రజాతంత్ర ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతంలో మతోన్మాదం బలపడుతోందని 1953 నాటికే కమ్యూనిస్టు పార్టీ గుర్తించింది.

ప్రథమ కర్తవ్యంగా నిర్దేశించింది. జరిగిన నష్టానికి ఆందోళన చెందటం కాదు. కర్తవ్యం మీద దృష్టి సారించాలి. పార్లమెంటరీ, పార్లమెంటరీయేతర పోరాటాల సమన్వయలోపం పార్లమెంటరీ భ్రమలకు దారితీసింది. ఈ విషయాన్ని కూడా కన్నూర్ మహాసభ స్పష్టంగా గుర్తించింది. వామపక్ష పునాది చెదరటం శాశ్వతం కాదు. వెనక్కి లాగిన తర్వాతనే బాణం శరవేగంతో ముందుకు సాగుతుంది. లక్ష్యం ఛేదించాలన్న సంకల్పం కావాలి. 'సిద్ధాంత బలం' అనే ఆయుధం ఉండనే ఉన్నది. ■

ఈ దేశం ఎటుపోతోందో..?



ఆర్. రఘు

అది తెలుసుకోవడం అసాధ్యం కాదు. కానీ ప్రస్తుత పరిస్థితులలో చాలా కష్టం. కారణం గత పది సంవత్సరాలుగా అధికారం వెలగబెడుతున్న బీజేపీ సర్కార్ అబద్ధాలతో, అసత్యాలతో, ఉద్వేగాలతో, విద్వేషాలతో తప్పుడు సమాచారంతో దేశాన్ని మొరటుగా వందల సంవత్సరాల వెనక్కి నడిపిస్తున్నది. స్వాతంత్ర్య ఉద్యమం వెలికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి, స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న (అందులో అనేక లోపాలున్నప్పటికీ) ప్రయత్నాలు అన్నింటిని అడ్డం కొట్టి దేశాన్ని పచ్చి మితవాద ఫాసిస్టు తరహా పరిష్కారాల వైపు లాగేస్తున్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, దానికి ప్రాణవాయువు అందించే లౌకికతత్వం, జవసత్వాల నిచ్చే సామాజిక న్యాయంపై ఈ మనువాదులు ముప్పేట దాడికి దిగారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి, భారత రాజ్యాంగం రూపొందించిన ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని హిందుత్వ శక్తులు తొలిచేస్తున్నాయి.

అన్ని రంగాలలో అధోగతిలోకి...

60 సంవత్సరములు బీజేపీ యేతర బూర్జువా పార్టీల ప్రభుత్వాలు దేశానికి చేసిన నష్టానికి పదింతలు ఈ తొమ్మిదేండ్లలో బీజేపీ పాలన చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న ప్రతి క్షణం దేశానికి సమాజానికి నష్టం జరుగుతూనే ఉంటుంది. అయితే అత్యంత సమర్థవంతంగా తాము చేస్తున్న నష్టం ప్రజలు అర్థం చేసుకోకుండా ఉద్వేగాల మీద నడిపించడం, అందుకు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం దానికి తెలిసినంతగా మరే ఇతర పాలక పార్టీకి తెలియదు. అది ఒక ఫాసిస్టు కళ. అధికారంలోకి రాగానే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేశారు. దాని స్థానంలో నిటి అయోగ్‌ని కూర్చోబెట్టారు. జాతీయ గణాంకాల కమిషన్ (ఎన్ఎస్‌సి) రూపొందించిన గణాంకాలను తారుమారు చేస్తున్నదని ఆ సంస్థ చైర్మన్, ఇతర సభ్యులు 2019లో రాజీనామా చేశారు. ఈ సంస్థ క్రమానుగతంగా చేసే శ్రామికశక్తి సర్వే-2018ని నిరుద్యోగం పెరుగుతుందని చూపించినందుకు నిలిపివేశారు. తాజాగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ద్వారా ఆరోగ్య శాఖకి సమాచారం అందిస్తున్న ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ డైరెక్టర్‌గా ఉన్న కె.ఎస్. జేమ్స్‌ను పదవి నుండి తొలగించారు. కారణం ఆ సంస్థ 2019-21 మధ్య మోడీ ప్రభుత్వం బహిరంగ మలవిసర్జన జరిగే గ్రామాలు లేవని చేసిన ప్రకటనను తప్పుపడుతూ ఇప్పటికీ 19శాతం గ్రామాలకు మరుగుదొడ్ల సౌకర్యంలేదని ప్రకటించింది. అలాగే గ్రామీణ కుటుంబాలలో రక్తహీనత పెరిగిందని, 57శాతం కుటుంబాలకి ఎల్పీజి గ్యాస్ అందడం లేదని తేల్చి చెప్పింది. ఈ విధంగా ప్రభుత్వ ప్రచార బండారం వివిధ రూపాలలో ప్రజలకు తెలుస్తున్నది. తాజాగా నిటి అయోగ్ 29 రకాల ప్రపంచ సూచికలకి సమాచారం తెలియజేయాలని సంకల్పించింది. ఒకటి, రెండు మినహాయిస్తే అన్ని సూచికలలో భారతదేశ పరిస్థితి మోడీ తొమ్మిదేండ్లలో అధోగతిలో పయనిస్తున్నదని స్పష్టం కావడంతో ఖంగుతిన్నది. వాస్తవాల కన్నా ప్రతిష్ట పెంచుకోవడానికి ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. అందుకు అనుగుణంగా గణాంకాలు తయారు చేసే కార్యక్రమాలు ప్రారంభించారు. దేశమంతా బీసీ జనగణన కోరుతుంటే అసలు పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన ప్రక్రియనే ఎత్తేశారు.

ఈ బండారమంతా బయట పెడుతూ ప్రముఖ రచయిత, ఆర్థిక రాజకీయ విశ్లేషకులు ఆకార్ పటేల్ తన 500 పేజీల గ్రంథం "ప్రైస్ ఆఫ్ ది మోడీ ఇయర్స్"లో 58 రకాల అంతర్జాతీయ సూచికలను తీసుకొని విశ్లేషించారు. ఇందులో మానవ అభివృద్ధి, మతపరమైన ఆంక్షలు, పౌర హక్కులు, శాంతిభద్రతలు, పత్రిక స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం, మేధావి వర్గంపై దాడులు, అణచివేతలు, బహుళత్వం, రాజకీయ సంస్కృతి, పాలనలో ప్రజల భాగస్వామ్యం, అవినీతి, నేరాలు, ఎన్నికల ప్రక్రియ వంటి అనేక అంశాలను పరిశీలించడం జరిగింది. అన్నింటిలోనూ ఈ తొమ్మిది సంవత్సరాల బీజేపీ పాలన దేశాన్ని దిగజారుస్తున్నదని తేలుతున్నది. ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ, మానవ హక్కుల వంటి వాటిలో మన దేశం శ్రీలంక, పాకిస్థాన్‌ల కంటే వెనకబడటం చిన్న విషయం కాదు. అలాగే పేదరికం, ఆకలి, మహిళలలో రక్తహీనత, తలసరి ఆదాయం వంటి వాటిలో కూడా మనం అట్టడుగుకి చేరాము. డెమోక్రసీ ఇండెక్స్ భారతదేశాన్ని "విఫలమైన ప్రజాస్వామ్యం" (ఫ్లాఫ్ డెమోక్రసీ)గా వర్ణించింది. ఎందుకంటే 2015 నుండి భారత దేశంలో ప్రజాస్వామ్య విధానాలన్నీ తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాయి. మోడీ ప్రభుత్వంలో అన్ని రంగాలపైన మత జోక్యం పెరిగింది. ముస్లిం వ్యతిరేక భావాలు విస్తరిస్తున్నాయి. దీనితో భారతదేశం రాజకీయ రంగం పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆ సంస్థ పేర్కొన్నది. సివికాస్ డాట్ ఓఆర్జి అనే సంస్థ భారతదేశాన్ని "ప్రజల్ని అణిచివేచే దేశం"గా నిర్ణయించింది. కారణం భారతదేశంలో పౌర స్వేచ్ఛ తీవ్రంగా దెబ్బతింటున్నది. భావ ప్రకటన స్వేచ్ఛను దెబ్బతీస్తూ అనేక నిర్బంధ చట్టాలని మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్నదని ఆ సంస్థ ప్రకటించింది. అలాగే యాక్సెస్ నౌ ఓఆర్‌జీ అనే సంస్థ భారత దేశంలో ప్రజల నోరు నొక్కడానికి "ఇంటర్నెట్ బ్లాక్ చేయడం" ఒక విధానంగా మారింది అని చెప్పింది. కాశ్మీర్లో 17నెలలు, ఢిల్లీ రైతాంగ పోరాటంపై సంవత్సరం పాటు ఇంటర్నెట్ నిలిపివేయడం జరిగింది. 2014లో ఆరుసార్లు షట్‌డౌన్ జరిగితే 2020లో మోడీ ప్రభుత్వం 19సార్లు నిర్వహించింది. ఇప్పుడు మణిపూర్‌లో అదే జరుగుతున్నది. ప్రపంచ ఆకలి సూచికలో 2014లో 76 దేశాలకు గాను 55వ దేశంగా ఉన్న భారత్, మోడీ ప్రభుత్వం పుణ్యాన 107దేశాలలో 101వ స్థానానికి పడిపోయింది. మనం ఈ విషయంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ కన్నా వెనకబడి ఉండటం దుర్మార్గం. మరో సూచిక భారతదేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతున్నట్లు కనపడుతున్నా అక్కడ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కన్నా నియంతృత్వ ఎన్నికల విధానం నడుస్తున్నదని ప్రకటించింది. ఈ విధంగా అన్ని రంగాలలో మన దేశం మోడీ విధానాల వలన తీవ్రంగా దిగజారుతున్నా రకరకాల ఉద్వేగ భరిత అంశాల చుట్టూ, వేల కోట్ల రూపాయల ప్రచార ఆర్భాటంతో ప్రజల దృష్టిని మరలుస్తున్నది. గత ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నట్లు "మోడీ ప్రధానిగా ఈ దేశానికి ఓ పెద్ద విధ్వంసం" అన్నది నిరూపితం అవుతున్నది.



గుణపాఠాలు - కర్తవ్యాలు కావాలి


నేడు 77వ స్వాతంత్ర దినం. దీని వెనకాల గడచిన 77సంవత్సరముల స్వతంత్ర భారత చరిత్ర ఉంది. అంతకుముందు నడిచిన 200 సంవత్సరాల స్వాతంత్ర్య పోరాట చరిత్ర ఉంది. ఓ లెక్క ప్రకారం 1857 ప్రథమ స్వతంత్ర సంగ్రామం నుండి 1947 ఆగస్టు 15 మధ్యలో 3కోట్ల 50లక్షల మంది స్వాతంత్ర్య పోరాటంలో మరణించారు. దేశ విభజన సందర్భంగా జరిగిన మతమారణకాండలో ఒక్క సంవత్సరంలోనే 10లక్షల మంది ఊచకోత కోయబడ్డారు. కోట్ల మంది భారతీయుల బలిదానం వృథా కాకూడదు. వారందరూ కోరుకున్నది, ఈ దేశంలో ఒక ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యం రావాలని. 1857 ప్రథమ స్వతంత్ర సంగ్రామం అణిచివేయబడిన తరువాత మూడు దశాబ్దాల అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన ప్రజాతంత్ర రిపబ్లిక్ వైపు అడుగులు పడ్డాయి. మరో మూడు దశాబ్దాల తర్వాత సోషలిస్టు రిపబ్లిక్ స్థాపన ద్వారానే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఆ విధంగా భారతదేశం లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా రూపొందించడంలో సోషలిస్టు భావాలు, విధానాల ప్రభావం కూడా పెద్ద ఎత్తున పడింది. అందుకు రష్యాలో అత్యంత ఆదర్శవంతంగా నిర్మితమవుతున్న సోషలిస్టు వ్యవస్థ కూడా ఓ బలమైన కారణం.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రల ఫలితంగా వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన భారతదేశం 1947 ఆగస్టు 15తో రెండు ముక్కలైంది. పాకిస్థాన్ ముస్లిం మత రాజ్యాంగం అవతరించింది. దానికి ప్రతిగా భారతదేశం హిందూ రాజ్యం కావాలని ఆర్ఎస్ఎస్ ఉబలాటపడింది. కానీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులే కాకుండా దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు, సంస్థలు, మేధావులు, నిజానికి అశేష ప్రజానీకం ఈ దేశం మతరాజ్యం కాకూడదని, ఇది ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, అప్పుడే ఆధునిక ప్రపంచంలో దేశం సముచిత స్థానం సంపాదించగలుగుతుందని, వేగంగా అభివృద్ధి చెందగలుగుతుందని బలంగా కోరుకున్నారు. తాత్కాలికంగా తమ వాదనకు బలం రాలేదని ఆర్ఎస్ఎస్ నక్కి కూర్చుంది. నంగి నంగిగా తాము రాజ్యాంగాన్ని అంగీకరించమని, జాతీయ పతాకాన్ని అంగీకరించమని, మనస్మృతి ప్రస్తావన లేదు కాబట్టి రాజ్యాంగం మెజారిటీ మతస్తులైన హిందువులకు ఆమోదయోగ్యం కాదని ప్రకటించింది. ఇప్పుడు అనేక కారణాల రీత్యా బలం పుంజుకున్న ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఫాసిస్ట్ శక్తులు తాము 70ఏండ్ల క్రితం చెప్పిన మాటలను నిజం చేయబూనుకుంటున్నారు. ప్రముఖ చరిత్ర విశ్లేషకులు ప్రొఫెసర్ ఐజాజ్ అహ్మద్ చెప్పినట్లు "వీరు రాజకీయ వ్యవస్థని, రాజ్యాంగాన్ని, లోపల నుంచి తొలుచుకుంటూ వస్తున్నారు." అన్ని వైపుల నుండి రాజ్యాంగం పైన దాడి తీవ్రతరం చేశారు. అసలు రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా విధానాలు రూపొందిస్తున్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మతమార్పిడులపై చట్టాలు, ఆహార అలవాట్లపై చట్టాలు, విద్యారంగంలో, సిలబస్‌లో యదేచ్ఛగా మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో అమలులో ఉన్న అనేక చట్టాలని బహిరంగంగానే ఉల్లంఘిస్తున్నారు. ఉదాహరణకు బాబ్రీ మసీదు వివాదం తరువాత మరే ఇతర మత కట్టడాల జోలికి వెళ్లకూడదని చట్టం ఉన్నా కాశీలో "జ్ఞానవాపి" మసీదు విధ్వంసానికి పూనుకుంటున్నారు. యూఏపీఏ చట్టం, మనీ లాండరింగ్ చట్టం వంటి వాటిని ఉపయోగించి ఉద్యమకారుల, సామాజిక కార్యకర్తల, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు.

ఈ శక్తులను అంతం చేయాలి.

ఈరోజు మనం చూస్తున్న హిందూత్వ ఫాసిస్టు శక్తుల విజృంభణకు శాశ్వత పరిష్కారం జరిగితేనే మన దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. తరతరాలుగా మనదేశ అభివృద్ధికి ఆటంకంగా తయారైన ఈ మనువాద సంస్కృతి, కుల వ్యవస్థ, అది వెదజల్లుతున్న విషపూరిత భావజాలం శాశ్వతంగా అంతం కావాలి. అందుకు లౌకిక వాదులు, ప్రజాతంత్ర వాదులు, దేశభక్తియుత జనం, కర్నాటకలోలా పౌర సమాజం ఒక్కటి కావాలి. పోరుబాట పట్టాలి. ఎన్నికలలో బీజేపీని ఓడించినంత మాత్రాన హిందుత్వం నశించదు. దీనికి అన్ని పార్శ్వాలలో అది ముందుకు తీసుకువచ్చిన వాదనలనన్నింటిని ప్రజాక్షేత్రంలో ఓడించాలి. ఆర్ఎస్ఎస్ మూక దాడులు అరికట్టడానికి ప్రజా ప్రతిఘటన పెరగాలి. రచయితలు, కవులు, సామాజిక కార్యకర్తలు, మేధావుల పరిరక్షణకు, వారికి మద్దతుగా అశేష కార్మిక ప్రజానీకాన్ని, కార్మిక కర్షక జనాన్ని కదిలించాలి. లేకుంటే మన దేశాన్ని ఈ శక్తులు హిందూ తాలిబన్‌ల రాజ్యంగా మారుస్తాయి. వారి ప్రతి అడుగులోనూ ఇది నిరూపితం అవుతున్నది.

సెల్:9490098422



ఇది నా స్వాతంత్ర్యమే

అవును ఇది నా స్వాతంత్ర్యమే
బ్యాంకుల్లో అప్పులు కుప్పలు చేసి
ఐపీలతో ఆస్తులు పేరేసి చేరేసుకునే
పెద్దలకు "రైటాఫ్" సిత్రాల సత్కారాలతో
వందనం చేసే ఇది నా స్వాతంత్ర్యమే

కష్టాన్ని నమ్మి ఇచ్చే జీతం, కూలితో
సంపద పెంచే జాతి ఫల వృక్షాలకు
జీతాల కోత, ధరల పెంపు, పన్ను మోత
విద్యుత్ షాక్ లతో కూల్చివేసే దేశం
అవునవును ఇదీ నా స్వాతంత్ర్యమే

సంపద, సంపన్నుల మెరుపులు ఎగరేసి
ఆకాశానికి నక్షత్రాలై ఎగిరే తీరు చూపి
అగ్ర రాజ్యాల పక్కన ఎదిగిన
రాజ్యంగా చూపడంపై సిగ్గెందుకూ
ఇది కూడా నా స్వాతంత్ర్యమే

కష్టజీవి నష్టజీవిగా భ్రష్టజీవిగా మిగిలినా
పేదరికంలో చీకిచితికే ఉరితాళ్ళతో ఉన్నా
జెండా తాళ్ళను పెనవేస్తూనే ఉన్నాడు
నేడు బోలో స్వాతంత్ర్య భారతికి జై అనాలిగా!
ఏళ్ళకేళ్ళు అంటున్న ఇదే నా స్వాతంత్ర్యం

- ఉన్నం వెంకటేశ్వర్లు

వేతనాలు పెంచాలని కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ..హాస్టల్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు పెంచి నిర్దిష్ట డ్యూటీ చార్ట్ అమలు చేయాలన్నారు. వీరితో పాటు అదనపు సిబ్బందిని నియమించడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. మోడల్ స్కూల్ తరహాలోనే జీఓ 60 ప్రకారం కేర్ టేకర్‌కి రూ.22,750లు, ఏఎన్ఎంకి రూ.19,500లు, వాచ్‌మెన్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్‌కి రూ.15600లు వేతనాలు పెంచాలన్నారు. హాస్టల్ స్కావెంజర్లకి జీఓ ప్రకారం వేతనాలు నిర్ణయించాలని ఆగష్టు 16 నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కృష్ణవేణి, సునీత, అంజలి, మానస తదితరులు పాల్గొన్నారు.

'గహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన ప్రారంభం


మాట్లాడుతున్న తహసీల్దార్

నవతెలంగాణ - ఇల్లందకుంట
మండలంలో ఇప్పటివరకు వచ్చిన గృహలక్ష్మి స్కీం దరఖాస్తుల పరిశీలన ప్రారంభించామని ఇల్లందకుంట తహశీల్దార్ గంట్ల రమేష్ బాబు తెలిపారు. స్థానిక మండలాధికారులతో సోమవారం సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడారు. మండలంలో 3014 గహలక్ష్మి దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలన చేసేందుకు 17 బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, ఈ నెల 18 లోపు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఇల్లందకుంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి రజిత, ఏఈఓ దివ్య, పంచాయతీరాజ్ శాఖ ఏఈ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేయడం దేశభక్తికి నిదర్శనం

రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ - హుజురాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఎగురవేయడం దేశభక్తికి నిదర్శనమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని 28వ వార్డులో ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచితంగా జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాజ శాస్త్ర విభాగంలో తొలి డాక్టరేట్



నవతెలంగాణ - కరీంనగర్ : శాతవాహన యూనివర్సిటీలోని సమాజ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా బండి ఆదినారాయణ నిలిచారు. సోషియో ఎకనామిక్ ఇంపాక్ట్ స్టడీ ఆన్ హెల్త్ స్కీమ్స్ ఆఫ్ స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఓల్డ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై డాక్టర్ వన్నాల రమేష్ పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించిందని కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన ఆదినారాయణను యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ అభినందించారు.

చీఫ్ ఇంజనీర్‌ను కలిసి ఆర్అండ్‌బీ ఉద్యోగులు

నవతెలంంగాణ-కరీంనగర్ : స్థానిక కరీంనగర్ జిల్లాకు డిపార్ట్‌మెంటల్ తనిఖీ కోసం కోసం విచ్చేసిన చీఫ్ ఇంజనీర్ పింగళి సతీష్‌ని ఆర్ అండ్ బీ ఉద్యోగులు సోమవారం కలిశారు. రోడ్లు భవనాల శాఖలోని ప్రమోషన్లకు సంబంధించి గెజిటెడ్ పోస్ట్ ఎన్‌టీపీఏ, ఉద్యోగాల జీతాలకు సంబంధించిన సమస్యలను వారికి విన్నవించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ స్పందిస్తూ ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మారోజు రఘు, కార్యదర్శి బి.శ్రీనివాస్, టీఎన్జీవోల సంఘం రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు బి.దేవేందర్ రెడ్డి, ఎన్.కరుణాకర్, అరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16 నుండి 2వ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె


పట్టణ సీఐ రమేష్‌కు వినతిపత్రం ఇస్తున్న రెండవ ఏఎన్ఎంలు

నవతెలంగాణ - జమ్మికుంట : ఈ నెల 16 నుండి 2వ ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు 2 వ ఏఎన్ఎంల సంఘం ప్రతినిధులు సాజిదా పర్వీన్, శ్యామలలు తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ అవరణలో సాజిదా పర్వీన్, శ్యామలలు మాట్లాడుతూ తమ సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్, ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పట్టణ సీఐలకు సమాచార నిమిత్తం వినతి పత్రాలు అందజేసినట్టు తెలిపారు.

సీన్ రివర్స్.. ఒక్కటైనా గెలిచే పరిస్థితి లేదు

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్ : ఉమ్మడి జిల్లాలో 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని విర్రవీగుతున్న గంగుల కమలాకర్‌కు సీన్ రివర్స్ కాబోతుందని, ఒక్కటైనా గెలిచే పరిస్థితి లేదని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.132 కోట్లతో నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేస్తున్నామని, అందులో ఇంకా రూ.25 కోట్లు మిగులుతున్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేయాలంటే రూ.1032 కోట్లు ఖర్చు చేసినా ఇంకా మట్టి రోడ్లు, డ్రయినేజీలు మిగిలి ఉంటాయని అన్నారు. విలీన గ్రామాలు, శివారు కాలనీల్లో ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నవతెలంగాణ - కరీంనగర్ : జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం చెల్లించకుండా ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతుందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. 34రోజులుగా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే దీక్షా శిబిరానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేవలం రూ.5200ల వేతనంతో పూర్తి స్థాయి పని గంటలు పని చేయించుకోవడం శ్రమ దోపిడీయేనని, ఆ వేతనం కుటుంబ పోషణకు ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి స్వీపర్ల ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేసి, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

రసమయి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

జెడ్‌పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ - గన్నేరువరం : మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌కు హైట్రిక్ విజయాన్ని సాధించిపెట్టాలని, అందుకు పార్టీ శ్రేణుల్లో ప్రజల్లో క్షేత్రస్థాయిలో తిరగాలని జడ్‌పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గంప వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని మాదాపూర్, కాసింపేట గ్రామాల పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న అభివద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి గడపగడపకూ వివరించాలన్నారు. గ్రామాల్లో ఇన్‌చార్జులే రసమయి గెలుపు కోసం కీలక పాత్ర పోషించాలని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ న్యాత స్వప్న సుధాకర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గుడెల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ ఎలేటి స్వప్న చంద్రారెడ్డి, చింతల రవి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్నె చంద్రయ్య, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జిపై వీకెండ్ మస్తీ విజయవంతం చేయాలి

మంత్రి గంగుల కమలాకర్

ఏర్పాట్లు పరిశీలన

అధికారులతో సమీక్ష..


కేబుల్ బ్రిడ్జి వద్ద ఏర్పాట్లు పరిశీలించి సూచనలిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్
ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సాయంత్రం కేబుల్ బ్రిడ్జిపై ప్రారంభించనున్న వీకెండ్ మస్తీ సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కేబుల్ బ్రిడ్జి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేయర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఈవెంట్ మ్యానేజ్‌మెంట్లు, ఇతర అధికారులతో కలిసి కేబుల్ బ్రిడ్జిపై నిర్వహించనున్న వీకెండ్ మస్తి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేబుల్ బ్రిడ్జిపై ప్రతి శని, ఆదివారాల్లో నిర్వహించనున్న వీకెండ్ మస్తి కార్యక్రమాన్ని, స్వాతంత్ర్య దినోత్సవం సాయంత్రం నుంచి ప్రారంభించనున్న తరుణంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం నిర్వహించిన కార్యక్రమాలను మరిపించేలా ప్రజలకు ఆనందంతో పాటు ఉత్సాహాన్ని కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఫుడ్ స్టాల్స్, ఇతర ఏర్పాట్లు జరగాలని సూచించారు. అలాగే పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని, స్టాళ్లను ఏర్పాటు చేసిన చోట, ఇతర ప్రాంతాలలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ స్టాళ్లు కచ్చితమైన నాణ్యమైన ఆహారాన్ని అందించేలా చూడాలని, స్టాళ్ల ఏర్పాటుకు ఎలాంటి ఫీజు వసూలు చేయరాదని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మెన్ జీవి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ ఇరిగేషన్ సాంబశివరావు, చల్ల హరిశంకర్, ఆకుల ప్రకాష్, మున్సిపల్ ఎస్ఈ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కేసీఆర్ కిట్టు డబ్బులు ఇవ్వండి

డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి


వినతిపత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్
గర్భిణులకు, బాలింతలకు కేసీఆర్ కిట్టు డబ్బులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే పెండింగ్ డబ్బులు చెల్లించాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.నరేష్ పటేల్, జి.తిరుపతి, ఉపాధ్యక్షులు జి.లక్పతి, గిరిజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి జి.రవీందర్ నాయక్ లతో కలిసి కలెక్టర్ గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2021 నుంచి ఇప్పటి వరకు బాలింతలు 16,442 మందికి ఇంకా ఇవ్వాల్సింది ఉందని, ప్రస్తుతం గర్భిణులు 38,226 మందికి చెల్లించాలని అన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పలకలు, పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని గ్యాస్ గోదాం ఏరియాలో గల అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు సోమవారం కల్కి భగవాన్ సేవాసమితి సభ్యులు పుస్తకాలు, పలకలు పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, కల్కి భగవాన్ సేవా సమితి కమిటీ సభ్యులు కిషన్‌రెడ్డి, అంగయ్య, కొమురయ్య తిరుపతిరెడ్డి లక్ష్మి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

మతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-వీణవంక : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు సమ్మయ్య, తాళ్లపల్లి కాంతమ్మలు ఇటీవల మతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు వొడితల విప్లవ్ సోమవారం మతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య, వార్డు సభ్యుడు చింతల రాజయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టవేన రాజయ్య, బీఆర్ఎస్ నాయకుడు పోతుల సురేష్, గ్రామస్తులు కటుకోజుల సంపత్ కుమార్, కొమిరె రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం విలాసాగర్ అధ్యక్షునిగా శ్రీకాంత్

నవతెలంగాణ - జమ్మికుంట : మండలంలోని విలాసాగర్ గ్రామ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా రాచపెల్లి శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు రత్నం మహేష్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాచపెల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా రాచపెల్లి సుమన్, రాచపెల్లి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా రాచపెల్లి రాజా శేఖర్, సంయుక్త కార్యదర్శిగా గణేష్, కుమార్, రజినీకాంత్, కోశాధికారిగా సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా కుమారస్వామి, రాజయ్య, ఎల్లయ్య కార్యవర్గ సభ్యులుగా సందగల్ల రవి, సంపత్, రాజ్ కుమార్, అంకూస్, సంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, రాష్ట్ర ప్రచార కార్యదర్శిమైన సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపెల్లి వంశీ పాల్గొన్నారు.

కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దేవరాజ్‌కు సన్మానం

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని కేడీసీసీ బ్యాంకు మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.దేవరాజ్‌ను మండల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు బోడ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. ఉమ్మడి బెజ్జంకి మండల కేడిసిసి బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వర్తించి గన్నేరువరం బ్రాంచికి వచ్చారని అన్నారు.యాల రామ్‌రెడ్డి ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - కరీంనగర్ : గ్రూప్-2 పరీక్షలను రీ షెడ్యూల్ చేస్తూ తేదీలను టీఎస్పీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రూప్-2కి సన్నద్ధమవుతున్న విద్యార్థులందరూ 'థాంక్యూ సీఎం కేసీఆర్' అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పటాసులను కాలుస్తూ ప్రభుత్వానికి, సీఎం కటౌట్‌కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ - కరీంనగర్ : బీఆర్ఎస్ యువజన విభాగం కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన నగరానికి చెందిన నేతికుంట హరీష్‌ను బీసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని శాలువా, పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, ఇమ్మడోజు స్వరూప, ఇమ్మడోజు జయశ్రీ, ఇమ్మడోజు రజిత, రావత్తుల శారద, జింక ప్రతిభ, బొల్లోజు అవంతి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫొటో మేళా

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ జోనల్ ఆఫీస్ ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్ శాఖలో కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 1947 విభజన కారణంగా ఉత్పన్నమైన భయాందోళనల జ్ఞాపకార్థం ఫొటో మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఇండియన్ బ్యాంకు 117వ స్థాపక దినోత్సవ సందర్భంగా హరితహారం, వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. అలాగే ఇండియన్ బ్యాంకు అందిస్తున్న సేవలు, గృహ, వాహన రుణాల ప్రాసెసింగ్ చార్జీలు రద్దు గురించి వివరించారు. చేనేత, జౌళి విభాగం ఉప సంచాలకుడు సంపత్ మాట్లాడుతూ.. కలిసి కట్టుగా అభివృద్ధి కోసం పాటుపడితేనే దేశం ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమానికి కోరా హై స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్‌రెడ్డిని విద్యార్థులతో పాటు విచ్చేసారు. విద్యానగర్ శాఖాధికారి శివరామ్ పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై ఓటర్లకు అవగాహన

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ మండలంలోని ఉటూర్, వన్నారం గ్రామాలలోని ఓటర్లకు సోమవారం ఈవిఎం, వివిప్యాట్ ల వినియోగంపై స్థానిక ఎన్నికల నోడల్ అధికారులు అవగాహన నిర్వహించారు. ఓటింగ్ ప్రక్రియ, ఓటును ఎలా వినియోగించాలనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఉటూర్ సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఎన్నికల నోడల్ అధికారులు యూనిస్ పాషా, వీరన్న, బిల్లోలు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : ముఖ్యమంత్రి సహాయ నిధిని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి కోరారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గడ్డి రాజు కు మంజూరైన రూ.60 వేల చెక్కును సోమవారం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య యాదవ్, వార్డు సభ్యులు రామంచ రాంరెడ్డి, ఎడ్ల బుచ్చిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మాతంగి అంజయ్య,యువజన విభాగం మండల అధ్యక్షులు మాదన రాజేందర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ జెండాలు పంచిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ - కొత్తపల్లి : నేడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా(ప్రతి ఇంటికి మూడు రంగుల జెండా) అన్న నినాదంతో పట్టణంలో ప్రతి ఇంటికీ జాతీయ జెండాలను మున్సిపల్ చైర్మెన్ రుద్ర రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మమత, రుద్ర రాధా,సాయిరాం, రుద్ర రాజేందర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాల హక్కుల దండు నియోజకవర్గ అధ్యక్షులుగా టేకు అనిల్



నవతెలంగాణ - గన్నేరువరం : మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీకి చెందిన టేకు అనిల్ ను తెలంగాణ ఎస్సీ బేడ బుడగ జంగాల హక్కుల దండు నియోజకవర్గ అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతల రాజలింగం సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ బేడ బుడగ జంగాల సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉండాలని కోరారు. టేకు అనిల్ నియామకం పట్ల బేడ బుడగ జంగాల కాలనీలో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

పంచాయతీ అవసరాలకు ట్రాక్టర్ కొనుగోలు



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని గోపాల్‌రావుపేట పంచాయతీ ప్రజల అవసరాల కోసం ట్రాక్టర్ కొనుగోలు చేసినట్లు ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసుధన్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో సోమవారం పూజలు చేసి ట్రాక్టర్‌ను ప్రారంభించారు. మేజర్ గ్రామపంచాయతీ గోపాల్‌రావుపేటలో ప్రజల అవసరాలు సహా ఇతర అవసరాలకు ఈ ట్రాక్టర్‌ను వినియోగిస్తామని తెలిపారు.

కలెక్టర్‌కు భూనిర్వాసితుల వినతి



నవతెలంగాణ-మానకొండూర్
జగిత్యాల నుంచి వరంగల్ వరకు చేపడుతున్న ఎన్ హెచ్ 563 నాలుగు వరుసల రహదారిలో భాగంగా మండలంలోని గట్టుదుద్దేనపల్లి గ్రామంలో భూములు కోల్పోతున్న భాదితులు సోమవారం సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తమకు న్యాయం చేయాలంటూకరీంనగర్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. స్పందించిన కలెక్టర్ వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, డాక్టర్ తేజస్విని



నవతెలంగాణ - జమ్మికుంట : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, డాక్టర్ తేజస్విని సూచించారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో హన్మకొండ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ వైద్యులతో కలిసి బాలవికాస ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఆస్పత్రి వైద్యులు 169 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని, నిక్కత్ మాట్లాడుతూ వానాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున, ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ లేకుండా చూసుకుని తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వైద్య శిబిరంలో మడిపల్లి సర్పంచ్ మూగల పరుశరాములు, హన్మకొండ లక్ష్మీనరసింహ ఆసుపత్రి పీఆర్వోలు సుభాష్, శ్రీకాంత్, కోఆర్డినేటర్లు సంధ్య, సరోజన, సుమలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

తడులు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

నవతెలంగాణ - గన్నేరువరం : పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే తడిపొడి విధానం లో 'తడులు తక్కువ.. దిగుబడి ఎక్కువ' సాధించవచ్చని క్లస్టర్ కోఆర్డినేటర్ కొండల్ రెడ్డి తెలిపారు. గన్నేరువరం రెవెన్యూ పరిధిలోని రైతులకు తడి, పొడి విధానం పై పద్మపాణి స్వచ్ఛంద సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ ఓరుగంటి సంపత్ ఆధ్వర్యంలో సోమవారం సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ వరి సాగులో తడి, పొడి విధానం వల్ల నీటి వినియోగం తక్కువ, కరెంటు పొదుపు తో పాటు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. ఈ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వానాకాలం, ఎండాకాలంలో ఈ పద్ధతి పాటించిన రైతులకు పద్మపాణి స్వచ్ఛంద సంస్థ తరపున ప్రోత్సాహకంగా రెండు పంటలకుగాను ఎకరాకు రూ.800 చొప్పున ఇవ్వనున్నట్టు తెలిపారు. సదస్సులో సర్పంచ్ పుల్లల లక్ష్మి-లక్ష్మణ్, ఆదర్శ రైతు బొడ్డు బాలయ్య, జువ్వాడి మాధవరావు, తాటి కంటి రాజయ్య, జీల ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి 227 ఫిర్యాదులు

నవతెలంగాణ - కరీంనగర్ : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 227 దరఖాస్తులను స్వీకరించినట్టు కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి తెలిపారు. అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవి 26, కరీంనగర్, తహసీల్దార్ కరీంనగర్ రూరల్ 25, జిల్లా పంచాయతీ కార్యాలయం 16, తహసీల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 15, శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయానికి 14 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 131 ఫిర్యాదులను స్వీకరిచినట్టు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తహశీల్దార్లకు సన్మానం

నవతెలంగాణ-కరీంనగర్ : స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో డిప్యూటీ తహశీల్దార్లుగా పని చేస్తున్న 12 మందికి తహశీల్దార్లుగా ప్రమోషన్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్లుగా ఉద్యోగోన్నతి పొందిన శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ రావు, హరి కిరణ్, రవికుమార్, రమేష్, చంద్రశేఖర్ లను సన్మానించారు. అలాగే కలెక్టర్ ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు పొందిన గడ్డం సుధాకర్‌ని సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో పారడైజ్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - కొత్తపల్లి : హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 'ఓపెన్ హైదరబాద్ కరాటే ఛాంపియన్ షిప్ 2023' పోటీల్లో కొత్తపల్లి మండలంలోనిపారడైజ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆ విద్యాసంస్థ చైర్మెన్ డాక్టర్ ఫాతిమారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి సిహెచ్. పునీత్ చంద్ర, 6వతరగతికి చెందిన ఏ. క్రిషిత్, 3వ తరగతి విద్యార్థి ఎ.రిషితేజ గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాదించినట్లు చెప్పారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినదించారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏవో కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకులనే సమాజం గుర్తిస్తుంది



నవతెలంగాణ - తిమ్మాపూర్ : ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా పనిచేసే రాజకీయ నాయకులనే సమాజం గుర్తిస్తుందని జాతీయ కిసాన్ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పొల్సాని సుగుణాకర్‌రావు, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, తిమ్మాపూర్ మండలం మక్తపెల్లి కి చెందిన తమ్మిశెట్టి మల్లయ్య ఈ నెల 9న మృతిచెందారు. మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంస్మరణ సంతాప సభ ఏర్పాటు చేశారు. మల్లయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కళ్లెం వాసుదేవారెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధులు జానపట్ల స్వామి, బొంతల కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,సొల్లు అజయ్ వర్మ, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి బాల్ రెడ్డి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,గన్నేరువరం అధ్యక్షులు నగునూరి శంకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి తహశీల్దార్ నరేందర్‌కు సన్మానం



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జక్కని నరేందర్‌ను సోమవారం చొప్పదండి మండలంలోని పద్మశాలీ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చొప్పదండి పద్మశాలి సంఘం అధ్యక్షులు దండే రాజయ్య, మండల అధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణ హరి, మండల గౌరవ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమణయ్య మండల కోశాధికారి ఎలిగేటి మల్లేశం, మండలకార్యదర్శి మల్లేశం, చొప్పదండి పద్మశాలి సంఘం నాయకులు పచ్చునూరి తిరుపతి, భక్తు విజయ్ కుమార్, కడారి వెంకటేష్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ - రామడుగు : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని రామడుగు మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రామడుగు ఎంపీడీవోకు సోమవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్ట రవిందర్,జిట్టవేణి అంజిబాబు,మ్యాడారం సత్యనారాయణ,మాదం ఎల్లయ్య,మునిగంటి శ్రీనివాసచారి,మర్రి దేవయ్య పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఆహారం పంపిణీ



నవతెలంగాణ - కరీంనగర్ : లయన్ ముత్యాల సంజీవరెడ్డి కూతురు ముత్యాల శ్రీహితరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మాతా శిశు హాస్పిటల్‌లో అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో 180మందికి అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో కరీంనగర్ శ్రీనిధి లయన్స్ క్లబ్ సభ్యులు, లోకల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సిరవేన స్వప్న

నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో టీడీపీకి చెందిన బీసీ నాయకురాలు సిరవేన స్వప్నపలు పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, భుషణవేని సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్, కడార్ల శ్రీనివాస్, ఆరె సంతోష్, ఈర్ల స్వరూప, కట్కూరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంథని



పాలాభిషేకం చేస్తున్న మంథని తెలంగాణ ఉద్యమకారులు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ఆత్మోగౌరవ సదస్సు పోస్టర్‌ను ఉద్యమకారులు సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు బత్తుల శంకర్, ఈశ్వరమ్మ, అక్కపాకలక్ష్మి, పల్లె రాజన్న, కాసిపేట సాంబయ్య, గుర్రం దేవేందర్, కురుల లక్ష్మీనారాయణ, మంథని విజయకుమార్, లక్కేపూర్ సంపత్, పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

ముఖ్య అతిథిగా మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్‌రావు

నవతెలంగాణ -పెద్దపల్లి

నేడు పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12-35 గంటల వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతాయని, ప్రజలు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్‌రావు ఉదయం 11 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించి,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు.

హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సత్కారం

నవతెలంగాణ-మంథని

మంథని హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులను విద్యార్థి యువత కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సోమవారం గౌతమీ కార్మిక సంఘం సౌజన్యంతో జరిగిన సన్మానోత్సవానికి కొండేల మారుతి అధ్యక్షత వహించారు. హమాలీ సంఘం అధ్యక్షుడు గుర్రాల సమ్మయ్య,కార్యదర్శి రంగు.శంకర్,సీనియర్ సభ్యులు బుక్క పుల్లయ్యలు ప్రసంగిస్తు తమ సంస్థ గత అంశాలను ప్రస్తావించారు. బిఆర్ఎస్, బీజేపీ సంఘాల నాయకులు తాటి బుచ్చన్న గౌడు, యం.డిషరీఫోద్దీన్,మాడిశెట్టి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

జిల్లాలో విద్యార్థుల కోసం గాంధీ సినిమా ప్రదర్శన

నవతెలంగాణ -పెద్దపల్లి

స్వాతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గాంధీ సినిమా ప్రదర్శన సోమవారం ప్రారం భమైందని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్ అన్నారు.సోమవారం పెద్దపల్లి లోని సంగీత థియేటర్, శ్రీనివాస్ థియేటం లలో ప్రదర్శించిన గాంధీ చిత్ర ప్రదర్శనను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్ సందర్శించి సంతప్తి వ్యక్తం చేశారు.జిల్లాలో ఉన్న విద్యార్థులకు థియేటర్లలో గాంధీ సినిమా చూపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 15వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు. 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శిస్తారనీ అన్నారు.

గల్ఫ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి



పరామర్శిస్తున్న ఆది శ్రీనివాస్

భీమరం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి 25 రోజుల క్రితం గల్ఫ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబానికి రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు ఆది శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి పిల్లల పై చదువుల కోసం అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, మధు, యువజన నాయకులు జీవన్, ప్రేమ్, విజయ్, రమేష్,లవన్, అరుణ్ పాల్గొన్నారు.

మంథని ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-మంథని



ఎస్సై ని సన్మానిస్తున్న సర్పంచ్‌లు

మంథని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను మంథని మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, మంథని మండలంలోని అయ గ్రామల సర్పంచ్‌లు సిద్ధ రాజయ్య, అలుగువెల్లి స్వరూప-వీరారెడ్డి, కరెంగల సుధాకర్, కనవేనపద్మ కొమురయ్య, బుద్దార్తి రవి,పోగుల సదానందం,పుట్ట వెంకటమ్మ-రామయ్య, కుంటరాజు, ఎరుకల తిరుతమ్మ-రవి,తోకల శైలజ-నర్సయ్య, మంథనిదుర్గమ్మ-లింగయ్య, బందెలలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల మెసేజ్‌లకు స్పందించొద్దు

పెద్దపల్లి ఏసీపీ ఏడ్ల మహేశ్

నవతెలంగాణ-పెద్దపల్లి

అపరిచిత వ్యక్తుల మెసేజ్‌లకు స్పందించొద్దని పెద్దపెల్లి ఏసీబీ ఎడ్ల మహేష్ సూచించారు. సోమవారం బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడీనగర్‌లో ఏసీపీ ఏడ్ల మహేష్ పర్యవేక్షణలో పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్, బసంత్ నగర్ ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యం 30 మంది అధికారులు, సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ప్రజలకు అవగాహన కల్పించారు.వాహన పత్రాలు సరిగా లేని 46 బైక్స్ ,01 ఆటోను సిజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి సీఐ అనిల్, బసంత్ నగర్ ఎస్ ఐ వెంకటేష్, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ ఫారుకు సన్మానం

నవతెలంగాణ- పెగడపల్లి

పెగడపల్లి మండల తహసీల్దార్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఫారుక్‌ను సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహీం ఘనంగా సన్మానించారు.

ప్రజా కోణంలో వార్తలు ఉండాలి

- **పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**
- **నవతెలంగాణ 8వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ**

నవతెలంగాణ -పెద్దపల్లి

ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా వార్తలు రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నవతెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ప్రజలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవతెలంగాణ ప్రజల సమస్యల వైపే ప్రత్యేకంగా వార్తలు రాస్తుందని, విషయం తనకు గతం నుండి తెలుసు అని చెప్పారు. మంచి విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగుతూ వస్తున్న నవతెలంగాణ దినపత్రిక మేనేజ్మెంట్ సిబ్బంది విలేకరులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు. అలాగే స్థానిక సంస్థల అదన కలెక్టర్ అరుణశ్రీ తన చాంబర్‌లో నవతెలంగాణ దినపత్రిక పత్రిక వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించి మాట్లాడుతూ.. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా మేనేజ్మెంట్ సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెవెన్యూ విభాగం అదనం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ తన చాంబర్‌లో సంచికను ఆవిష్కరించారు. నవ తెలంగాణ దినపత్రిక ప్రజల కోసం పనిచేస్తుందని పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకర్షించారు. పెద్దపల్లి డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తన కార్యాలయంలోని చాంబర్లో నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ ఆగస్టు 15 సందర్భంగా తీసిన ప్రత్యేక సంచులను తన చేతిలో మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఆర్డీవో, కలెక్టరేట్ ఏవో తోపాటు నవ తెలంగాణ ఏడీవీటీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి ఎం. శోభన్ బాబు, నవతెలంగాణ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్, పెద్దపల్లి టౌన్ రిపోర్టర్ పోగుల విజయ్ పాల్గొన్నారు.



సంచిక ఆవిష్కరిస్తున్న పెద్దపల్లి కలెక్టర్



సంచిక ఆవిష్కరిస్తున్న పెద్దపల్లి డీసీపీ

పేద విద్యార్థుల చదువు ఆర్థిక భారం కావొద్దు

- **పెద్దపల్లి జడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్**

నవతెలంగాణ-మంథని

పేదింటి బిడ్డల చదువులు తల్లిదండ్రులకు ఆర్థికబారం కావద్దన్నదే మా ఆలోచన అని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా బస్సు పాస్‌లను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే పేద బిడ్డల ఆకలి తీర్చేలా మధ్యాహ్న బోజనం, ట్యూషన్ ఫీజు ఇతరత్రా సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, ఎంతఃట దాసరిలక్ష్మి, వైస్ ఎంపీపీ స్వరూప్, వార్డు కౌన్సిలర్లు వీకేరవి,కుర్ర లింగయ్య, నక్కశంకర్, గర్రెపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



పాసులు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

సమస్యల పరిష్కార విషయంలో పోరాట స్ఫూర్తి కలిగిన నాయకుడు మాచిడి సత్యనారాయణ గౌడ్ అని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.ఇటీవల మృతి చెందిన సత్యనారాయణ గౌడ్, చంద్రయ్యగౌడ్‌ల సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులు,సమస్యల విషయంలో ముందుండి పోరాటంచేసే వాడని,ప్రజా సేవ చేయాలనే తపన కూడా సత్తన్నలో ఉందన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని, జాతీయ జెండాలను తమ ఇంటిపై ఎగురవేయాలని జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం మంథని మండలం భట్టుపల్లి గ్రామంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండా ఉంచాలి

- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

నవతెలంగాణ-మంథని

ప్రతి పౌరుడు దేశభక్తిని చాటుతూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఉంచాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. సోమవారం అజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల13 నుంచి15వ వరకు ఇంటింటికీ జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ మండలశాఖ, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో చంద్రుపట్ల సునీల్‌రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ ర్యాలీ మంథని రాంరెడ్డి కాంప్లెక్స్ నుంచి మంథని పురావిధులగుండ కష్ణవేణి, కాకతీయ,అలోక్ పాఠశాలల విద్యార్థులు,బీజేపీ నాయకులతో కలిసి 200 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కొ కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతికుమార్, బిఎస్ఏ నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిలువరి సతీష్,మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్,కోరబోయిన మల్లిక్, ఎడ్ల సదశివ్, సబ్బాని సంతోష్, బోయిని నారాయణ,రేపాక శంకర్, బుర్ర రాజుగౌడ్, షరీపుద్దీన్, గురువేష్,కనుకుంట్ల సుధాకర్, బోసెల్లి శంకర్, దీకొండ రవి, అలవెని సమ్మయ్య,పార్వతి విష్ణు, ఆఇంటి మల్లేష్, తోటనాగరాజు, ఉప్పు వరుణ్, ఇసంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న బిజేపీ నాయకులు

బిజెపిలో పలువురి చేరిక

మంథని మండలంలోని అడవి సోమన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం బీజేపీ పార్టీలో చేరారు. వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులో రూ.4లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ సుజాత సత్య నారాయణ ప్రారంభించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో మున్సిపాలిటీలోని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి, నాయకులు ఓజ్జల శ్రీనివాస్, స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, ఇల్లెందుల శ్రీధర్, నాంపల్లి మారుతి, భూమేశ్వర్, రాంబ్రహ్మం, శ్రీధర్ , రామబ్రహ్మం, బోరోల్ల రాజశేఖర్, గొల్లరెడ్డి, రాజ గంగారం పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల వినతి

నవతెలంగాణ -సుల్తానాబాద్‌రూరల్



వినతి పత్రం అందజేస్తున్న ఏఎన్ఎంలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు సబ్ సెంటర్లలో ఏండ్లుగా పని చేస్తున్నామని, తమను రెగ్యులర్ చేయాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు సమ్మెలో భాగంగా సోమవారం సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానమే అనేది ఉండదని అందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి ఇంతవరకు రెండవ ఏఎన్ఎమ్లను రెగ్యులర్ చేయలేదన్నారు. ఈనెల 16వ తేదీ వరకు సమ్మె నోటీసు ఇచ్చి వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలతో సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు స్వరూప రాణి, వీణ, శారద, కవిత, రమాదేవి ,రజిత ,రాజేశ్వరి, భూలక్ష్మి, పద్మాంజలి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కార్పేట్ అందజేత

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కార్పెట్ అందజేస్తున్న కొలిపాక చిరంజీవి

చందపల్లి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీను సూచనల మేరకు 17 వార్డ్ కౌన్సిలర్ కొలి పాక సంధ్య చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం కార్పెట్‌ను విద్యార్థు లకు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిపాక సంధ్య చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో 17 వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు రాజం శంకర్ ,యూత్ అధ్యక్షులు గడ్డం శ్రీను, కామిరెడ్డి సతీష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయులు సిహెచ్ సదాశివ, ఉమారాణి, అర్చన ,పద్మజ ,జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్ -143 మల్లాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ముత్యాల రమేష్

నవతెలంగాణ-మల్లాపూర్



టీయూడబ్ల్యూజే హెచ్-143 మల్లాపూర్ మండల ప్రెస్‌క్లబ్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, మల్లాపూర్ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా నవతెలంగాణ రిపోర్టర్ ముత్యాల రమేష్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఉపాధ్యక్షుడు ఉడుగుల గంగాధర్,ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు, కార్యదర్శి మోర సతీష్,జాయింట్ సెక్రెటరీ బజారు శ్రీధర్ యాదవ్,క్యాషియర్ పెంబి మహేష్ ,జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయుడు రుద్ర రాంప్రసాద్‌ను నియమించారు. అనంతరం అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దోమ్మటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ హాజరయ్యారు.నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కనుక సంజీవ్, సభ్యులు తోకల ప్రవీణ్ కుమార్, తోకల రాజకుమార్, ఆదరి రాజేందర్, కొత్తపల్లి నరేందర్,ఆకుతోట నరసయ్య,దామెర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం మానుకోవాలి

- **బిఆర్ఎస్ అడ్వైజర్ కమిటీ మండల అధికాం**
- **ప్రతినిధి ఇరుగురాల ఆనందం,**

నవతెలంగాణ -పెగడపల్లి

దళితబంధు పై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అడ్వైజర్ కమిటీ మండల అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు దళిత బంధు పథకంపై దళితులను తప్పుదో పట్టిస్తున్నారన్నారు. విడతలవారీగా ప్రతి ఒక్క దళితుడికి దళిత బంధు అందేలా మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు.దళితుల పట్ల చిత్తశుద్ధితో దళితుల అభ్యున్నతే ధ్యేయంగా కషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మెన స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్ రావు, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు నలువాల లక్ష్మణ్, కుంటాల శ్రీనివాస్, రౌట్ల లచ్చయ్య పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై స్పందిస్తాం

- **జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

నవతెలంగాణ-జగిత్యాల



ఫిర్యాదుల స్వీకరిస్తున్న ఎస్పీ

గ్రీవెన్స్ డే ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం అందించే విధంగా పని చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎక్కడి భాస్కర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి వద్ద 31 అర్జీదారులను స్వీకరించి ఆయా పోలీస్‌స్టేషన్‌ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

నవతెలంగాణ -పెద్దపల్లి

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్‌లాల్‌లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 45 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 16 దరఖాస్తులు, మొత్తం 61 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించామని కలెక్టర్ తెలిపారు.

సమయస్ఫూర్తిని ప్రదర్శించిన జీడీకే టూ టౌన్ కానిస్టేబుల్

నవతెలంగాణ-మైటెంక్లైన్ కాలనీ



వృద్ధున్ని బయట తీసుకొస్తున్న బ్లూ కోల్ట్ కానిస్టేబుల్

గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ చల్లూరి రాంచందర్ సమయస్ఫూర్తిని చాటుకున్నాడు.జీడీకే టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామ శివారులో ఓ వ్యక్తి బురదలో కోరుకుపోయి ఉన్నాడని 100 డైల్‌కి ఫోన్ రాగా వెంటనే స్పందించిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ అక్కడి స్థానికుల సహాయంతో బురదలోకి దిగి బురదలో చిక్కుకున్న వృద్ధుడిని బయటకు తీసి స్నానం చేయించి వెంటనే 108 అంబులెన్స్‌లో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. నిత్యం శాంతి భద్రతల విధులతో అలసట లేకుండా గడిపే పోలీసులు నిస్సహాయులకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. సమయానికి వచ్చి ఆపదలో ఉన్న వద్దున్ని కాపాడిన కానిస్టేబుల్ రాంచందర్‌ని స్థానికులు అభినందించారు.

గాంధీ చిత్ర ప్రదర్శన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా నేటి నుండి 24వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలోని సినిమా థియేటర్‌ల్లో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. సోమవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వీక్షించేందుకు హాజరయ్యారు. విద్యార్థుల కోసం పాఠశాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నిర్వహణ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మేడిపల్లి



సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, భీమారం మండలంలో నూతనంగా వచ్చిన తహసీల్దార్‌లను మర్యాద పూర్వకంగా బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్, ఆది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్



పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ భాను ప్రసాద్

సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గౌడకులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ ఆలయ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూల స్వరూప, కొదురుపాక గ్రామ సర్పంచ్ సాగర్‌రావు, ఉపసర్పంచ్ రామారావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేణుగోపాలరావు, బిఆర్ఎస్ నాయకులు హరీష్‌గౌడ్‌లతోపాటు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నవతెలంగాణ సుల్తానాబాద్ రూరల్

సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు మల్లేష్, మమతలకు బీసీలోను చెక్కును సుల్తాన్ బాద్ ఎంపీపీ బాలాజీరావు, సర్పంచ్ బండారి రమేష్ ఎంపిటిసి గట్టు శ్రీనివాసులు అందజేశారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పూరం ప్రేమ్ చందర్‌రావు, రైతు సమితి కన్వీనర్ బోయిని రాయ మల్లయ్య, కాట్నపల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి, గట్టపెల్లి ఎంపీటీసీ శీలం శంకర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -ఎండపల్లి



ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల

ఎండపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి కొత్తపేట రోడ్డు వరకు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్మపురి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

నవతెలంగాణ -పెద్దపల్లి

కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్టు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలు తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, కుష్టు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని కుష్టు రోగుల నిర్ధారణ కోసం ఆగస్టు 16 నుంచి ఆగస్టు 31 వరకు 517 బందాలతో కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ప్రతి వైద్య బందంలో ఒక ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 107 సూపర్ వైజర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని, 2,02, 297 ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల కుష్టు వ్యాధి రోగుల గుర్తింపు క్యాంపెయిన్ ఏర్పాట్ల గురించి వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, డిప్యూటీ డీఈ.ఎం.ఓ.- ఎస్. వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 7
రాజన్న సిరిసిల్ల
మంగళవారం 15 ఆగస్టు 2023

అన్ని విధాలుగా గ్రామాభివృద్ధి

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు
- రూ.50లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ



నవతెలంగాణ - రుద్రంగి
రుద్రంగి గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం పర్యటించిన ఆయన రూ.3లక్షలతో గంగపుత్ర సంఘ భవనం బ్యాలెన్స్ వర్క్‌కు భూమిపూజ చేశారు. అనంతరం రూ.40లక్షలతో మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.6 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం 12మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ రుద్రంగి గ్రామంలో మిగిలివున్న రోడ్లకు, డ్రైనేజీల నిర్మాణాలకు త్వరలో నిధులు మంజూరు కానున్నాయని, ప్రధాన రోడ్డు త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. రోడ్డుకు అవసరం అయిన సైడ్ డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. అంబేద్కర్ నుండి ఇందిరా చౌక్ వరకు హనుమాన్ టెంపుల్ మీదుగా బీటీ రోడ్ నిర్మిస్తాం అన్నారు. డబల్ బెడ్ రూం, బీసీ, దళిత, మైనారిటీ బంధులను పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. రుద్రంగి ప్రజలు నాలుగుసార్లు తనవెంట ఉండి గెలిపించారని ముచ్చటగా ఐదవ సారి కూడా ప్రజలు తన వెంట ఉంటారని అలాగే వేములవాడ నియోజకవర్గంలో, రాష్ట్రంలో బీఆరెస్ జెండా ఎగురవేసి కేసీఆర్ ను ఐదవసారి ముఖ్యమంత్రి ని చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,ఎంపిపి గంగం స్వరూప మహేష్,జడ్పిటిసి గట్ల మీనయ్య,సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం,ఎంపిటిసి మంచే లావణ్య రాజేశం,సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్,ఆలయ చైర్మన్లు కొమిరె శంకర్, అల్లూరి రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్,వైస్ చైర్మన్ కంటే రెడ్డి,కో అప్షన్ జమిలా బేగం,మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి,గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్,యూత్ అధ్యక్షుడు కోడిగంటి శ్యామ్,సభ్యులు చెప్యాల గణేష్, గొళ్ళెం నర్సింగ్,మార్కెట్ డైరెక్టర్లు,తలారి నర్సయ్య,శ్యామ్ సుందర్,ఎండి బాబా, నాయకులు పుదారి శ్రీనివాస్,నగులపెల్లి రవీందర్,తర్రె గంగారెడ్డి,గెంటే ప్రశాంత్,బొడ్డు మల్లేశం,పొగుల నర్సయ్య,అంబటి రాములు, దయ్యాల నారాయణ,పెద్దులు,సింగరపు గంగరాజం,గంగారెడ్డి,కదాసు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- అడవి పదిర గ్రామనికి బస్సు సౌకర్యం కల్పించాలి
- ఎల్లారెడ్డిపేట వెళ్లే ప్రధాన రోడ్డుపై ధర్నా



నవతెలంగాణ - వీర్నపల్లి : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామనికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎల్లారెడ్డి పేట మర్రిమడ్ల ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్లాలి అంటే 2కిలోమీటర్ల దూరం నడిచి ప్రయాణించాల్సి ఉందని, ప్రతిసారి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. సమస్య పరిష్కారం చేయాలని అడిగితే అక్రమ కేసులు పెడతామనిపోలీస్‌లు, అధికారులు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ బస్సు రాకపోవడానికి ప్రధాన కారణం వంతెన లేకపోవడమేనని, బ్రిడ్జి మంజూరై ఏడాదైనా నిర్మాణం చేపట్టలేని, వెంటనే పనులు ప్రారంభించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వాగు సాకుతో గ్రామానికి బస్సు రావడంలేదని, లాలొసింగ్ తండా నుంచి వయా రూట్ ద్వారా బస్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలీస్ అధికారులు వచ్చి సాయంత్రం బస్సు వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్, జాషువా, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులకు స్వాతంత్ర్యం గురించి చెప్పే అర్హత లేదు

నైట్ విజిల్ నిర్వహించిన ప్రజా సంఘాలు



నవతెలంగాణ - కరీంనగర్ : దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధంలేని బీజేపీ నాయకులు ఆగస్టు 15న ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ కపట దేశభక్తిని ప్రదర్శించడాన్ని నిరసిస్తూ సోమవారం గీత భవన్ చౌరస్తాలో రాత్రి 7 నుండి 9.30 వరకు నైట్ విజిల్ కార్యక్రమం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించాయి. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి, ఎడ్ల రమేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వాసుదేవా రెడ్డి, అధ్యక్షుడు వర్ణ వెంకట్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ఉపద్యక్షుడు రయికంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. నాటి స్వాతంత్ర ఉద్యమానికి అణువంత సంబంధంలేని బీజేపీ ప్రభుత్వం నేడు కేంద్రంలో పరిపాలిస్తున్నది. స్వతంత్ర ఉద్యమకారుల ఆశయాలను నిర్వీర్యం చేసిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశ సంపదను లూటీ చేయడాన్ని భరించలేక అనేకమంది దేశభక్తులు ఆ పోరాటంలో భాగస్వాములయ్యారు.బీజేపీ మాతృ సంఘం ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో 2002వరకు జాతీయ జెండా ఆవిష్కరణ చేయలేదన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటున్న ప్రజలను కులాలు, మతాల పేర్లతో విభజన సృష్టించి స్వతంత్ర ఉద్యమ ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఉద్యమాలు అంటే గౌరవం లేదని, కార్మికులను, రైతులను, వ్యవసాయ కార్మికులను కుల, మత వైశ్యమ్యాలను సృష్టించి బడా కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వరంగ సంస్థల అప్పజెప్పి వినియోగదారుల మీద భారాలు వేస్తున్నదని, మరోవైపు పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలకు బ్యాంక్ లోన్ టాక్సీ తగ్గించి బ్యాంకు రుణమాఫీలను చేస్తున్నదన్నారు.దేశ సంపదను దోచి పెట్టేందుకే 44కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల శ్రమను యజమా న్యాలు దోచుకునేందుకు అవకాశాన్ని కల్పించిందన్నారు. రేపటి స్వతంత్ర దినోత్సవా లలో బీజేపీ నాయకులకు పాల్గొనే అర్హత లేదని, ప్రజలందరూ ఎక్కడికక్కడ ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఈ నైట్ విజిల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. భారతదేశ ఔన్నత్యం జాతీయ పటంలో నిలబెట్టిన స్వతంత్ర ఉద్యమకారుల ఆశయాలను దేశ సహజ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం కోసం ప్రజాసంఘాలు నిరంతరం పోరాటం చేస్తాయని, బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కకుండా ఎక్కడికక్కడ తిరుగుబాటు చేయాలని ఈ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి జి.రాజేశం, గిరిజన సంఘం అధ్యక్షుడు జీ.భీమా సాహెబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం సురేష్, ఎలక్ట్రిసిటీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాల స్వామి, ఫార్మారంగం యూనియన్ నాయకులు జి.విద్యాసాగర్, ఎల్‌జే నరసింహారెడ్డి, నిరుపాల అంజయ్య, సదానందచారి, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెల మల్లయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ములకల శ్రీనివాస్, కూర అంజిరెడ్డి, ఎడెల్లి సంపత్ కుమార్, మల్లారెడ్డి జగదీష్, లింగారెడ్డి, నాయకులు కొండి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్

స్వాతంత్ర్య దినోత్సవం రోజు సీనియర్ సిటిజన్స్‌కు రాయితీ

నవతెలంగాణ - కరీంనగర్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు టికెట్ ఛార్జీలో 50శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ప్రకటించింది. ఈ రాయితీ ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం ఒక్క రోజు మాత్రమే ప్రయాణికులకు కల్పిస్తున్నామ, ఈ అవకాశాన్ని సీనియర్ సిటిజన్లు వినియోగించుకోవాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎస్.సుచరిత పేర్కొన్నారు.

ఆర్టీసీ కరీంనగర్-1 డిపో మేనేజర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ - కరీంనగర్



ఆర్టీసీ కరీంనగర్-1 డిపో నూతన డిపో మేనేజర్‌గా ఎల్.మల్లేశం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మల్లేశం గతంలో కామారెడ్డి డిపో మేనేజర్‌గా పనిచేసి బదిలీపై కరీంనగర్ 1 డిపోకు వచ్చారు. ఇక్కడ డిపో మేనేజర్‌గా పనిచేసిన ప్రణీత్ పదోన్నతిపై డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్)గా ఆదిలాబాద్ రీజియన్‌కు బదిలీ అయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మల్లేశం రీజనల్ మేనేజర్ ఎస్.సుచరితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

అడవిని తలపిస్తున్న 'రైతు బజార్'

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :



వరిన రాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన సిరిసిల్లా మున్సిపల్ సంస్థ రోజురోజుకీ వారి మూలాలనే మర్చి పోతున్నది. రైతు బజార్‌లోని దుకాణ సముదాల మధ్య ఏపుగా పిచ్చి మొక్కలు పెరిగినా పట్టించుకొనే వారే లేకుండా పోయారు. సిరిసిల్లాలో ఇలాంటి దృశ్యాలు పలు వార్డులలో సైతం ఉన్నా స్వచ్ఛ సర్వేక్షన్‌లో మనకు జాతీయ స్థాయిలో అవార్డ్ ఎలా వచ్చిందబ్బా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

విద్యార్థులలో దేశభక్తి, జాతీయ భావం పెంపొందించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్.


థియేటర్లో విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14నుంచి 24వ తేదీ వరకు సినిమా థియేటర్‌లలో మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ తెలిపారు. సోమవారం సిరిసిల్ల విమల థియేటర్‌లో గాంధీ చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని వీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ చిత్రాన్ని ఉచితంగా వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా, వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు తెలిపారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ నెల 14న ప్రారంభమైన ఉచిత గాంధీ సినిమా 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు. 16నుంచి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని కోరారు.

ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాకు విశేష స్పందన

ఐటిఐ ప్రిన్సిపాల్ ఎ.నరసింహచారి

నవతెలంగాణ -పెద్దపల్లి : ఐటిఐలో నిర్వహించిన ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాకు విశేష స్పందన లభించిందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూరిషిప్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఐటిఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేళాలో 7 కంపెనీలు పాల్గొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాయని తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాకు 244 మంది అభ్యర్థుల హాజరయ్యారని, వీరిలో 152 మంది అభ్యర్థులు 7 కంపెనీలలో సెలక్టయ్యారని తెలిపారు.

గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివని, మాజీ సర్పంచ్‌ల సేవలను గుర్తించి, ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లకు చేయూత నివ్వాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మాజీ సర్పంచ్ రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారికి పింఛన్, హెల్త్ కార్డు ఇవ్వాలన్నారు. నిరుపేదలైన మాజీ సర్పంచులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలన్నారు. దీక్షలు నేటికీ 7రోజులు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాజీ సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు రుద్రవేణి కుమార్, నాయకులు కృష్ణ, నవీన్, నరేష్ పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష వాయిదా బీఎస్పీ విజయం



నవతెలంగాణ - ఇల్లంతకుంట
తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ -2 పరీక్షలను వాయిదా వేయడం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష వల్లనే సాధ్యమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మండల కమిటీ మండల అధ్యక్షుడు అమర్ మంకాలి ఆధ్వర్యంలో విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల పోటీ పరీక్షలను ఒకేసారి నిర్వహించడం వలన నిరుద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనౌతారన్నారు. సుమారు ఆరు లక్షల మంది ప్రభుత్వానికి మొర పెట్టుకున్న స్పందించలేదని అన్నారు. గ్రూప్ -2 అభ్యర్థులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులను కలిసి న్యాయం చేయమని కోరగా సత్యాగ్రహ దీక్ష చేయగా ప్రభుత్వం దిగి వచ్చి ఒక్క రోజులోనే పరీక్షలు వాయిదా వేసిందన్నారు. టీఎస్పీఎస్సి బోర్డు పై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై కోట్ల రూపాయల లంచాలు తీసుకుని ఉద్యోగాలు అమ్ముకున్న వారితోనే పరీక్షలు నిర్వహించడం సిగ్గు చేటన్నారు. బహుజన రాజ్యంలో పారదర్శకంగా ప్రతి ఏటా ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువత నిరుద్యోగులు ఈ అవినీతి ముఖ్య మంత్రిని గద్దె దించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల లింగన్న పటేల్, మండల అధ్యక్షుడు అమర్ మాంకాలి, మండల కోశాధికారి జుట్టు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దొంతి జాన్, సెక్టార్ అధ్యక్షులు ర్యాగటి వెంకటేష్, ఇల్లంతకుంట బూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసుపాక శ్రీనివాస్, బూత్ మెంబర్ కొదాని దిలీప్, విద్యార్థినులు పాల్గొన్నారు.

చర్చి పంచాయతీ



నవతెలంగాణ - చందుర్తి : తమ గ్రామంలో చర్చి నిర్మాణం చేపట్టవద్దని తిమ్మాపూర్ గ్రామస్తులు కొందరు సోమవారం కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో అందరు హిందువులే ఉన్నారు. క్రిస్టియన్‌లు లేరు వేరే గ్రామానికి చెందిన క్రిస్టియన్‌లు చర్చి నిర్మాణం చేపట్టడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు అనుమతి ఇవ్వకూడదని కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ పరికరాలు అందజేత



నవతెలంగాణ - బోయినిపల్లి
మండలంలోని మల్లాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన బొల్లం వెంకటేశ్వర రెడ్డి జీవన్ రెడ్డిలు ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ పరికరాలు ప్రింటర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తీర్చడానికి తమ ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమా కొండయ్య, ఎంపీపీ నాగయ్య, సర్పంచ్ ఇల్లందుల శంకరయ్య ఎంపీటీసి ఐరెడ్డి గీత మల్లారెడ్డి, కొండగట్టు డైరెక్టర్ బెంద్రం మాధువ్ రెడ్డి, 6వ వార్డు సభ్యులు ఐల శివరాం, రెడ్డి సంఘం అధ్యక్షులు వేసిరెడ్డి లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీ రాజం హత్య కేసు సిబిఐకి అప్పగించాలి

పట్టణంలో ముదిరాజ్‌ల ధర్నా



నవతెలంగాణ-కోరుట్ల : బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీరాజం హత్య కేసు సిబిఐకి అప్ప గించాలంటూ ముదిరాజ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు పెద్దమ్మ దేవాలయం నుంచి కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం మీదుగా కార్గిల్ చౌక్ వరకు వందల సంఖ్యలో ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మీరాజంను సుపారి తీసుకుని హత్య చేశారని, హత్య చేసిన నిందితులను శిక్షిం చాలంటూ, కేసు సిబిఐకి అప్పగించాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుడి భార్య 9వ వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి మాట్లాడుతూ.. తన భర్తను సుపారీ తీసుకొని హత్య చేశారని హత్య వెనక చాలామంది ఉన్నారని, వారిని బయటకు తీయాలని, కేసును సీబీఐకి అప్పగించాలని తనకు న్యాయం జరిగేంతవరకు ముదిరాజ్ మహాసభ నాయకులు నాకు తోడుంటానన్న నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో అసలైన వారిని గుర్తించి శిక్షించాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర కార్యదర్శి కూరపాటి అరుణ జ్యోతి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు, బల్ల సత్తయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పెద్దులు, పులి నర్సయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షుడు పండుగ బాలు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య, కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు పోలు లక్ష్మణ్, కోరుట్ల మండల సమైక్య సంఘం అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ కార్యదర్శి జంగిలి గంగ నరసయ్య, ఎడ్ల రమేష్, కలల భూమసాయిలు పాల్గొన్నారు.

జనహితకు ఒక్క దరఖాస్తు రాలే

తహసీల్దార్ ఉమారాణి

నవతెలంగాణ - వీర్నపల్లి



తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే జనహిత కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు రాలేదని తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే జన హిత కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, ఎఫ్ఎస్‌వో రంజిత్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ తుల సిరాం, హెల్త్ సూపర్ వైజర్ కొమురయ్య, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

ట్రినిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ మే తిరంగా



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మేరీ మెట్టి మేరీ దేశ్, హర్ ఘర్ మే తిరంగాలో భాగంగా సోమవారం మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వాలంటీర్స్ 78 మొక్కలు నాటారు. హర్ ఘర్ మే తిరంగా నినాదం తో గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామ ప్రజలకు దేశభక్తిని చాటే విధంగా స్వాతంత్ర సమరయోధులు వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి జెండాలు పంచుతూ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 78 చెట్లు నాటడం జరిగిందని, హర్ ఘర్ మే తిరంగా పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్ద బొంకూర్ సర్పంచ్ కారుపాకల మానస సంపత్, సెక్రటరీ అంకం రవి లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగ అధిపతులు డాక్టర్ నటరాజ్ స్వాతి, ప్రభాకర్, చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే కేసీఆర్ ధ్యేయం

- 300 మంది లబ్ధిదారులకు 3 కోట్ల బీసీ బంధు
- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
బీసీ కులాలు, నిరుపేదల అభివృద్ధి కోసమే సీఎం కేసీఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో 300 మంది బీసీ, ఎంబీసీ కులవృత్తి లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన బీసీలందరికీ రూ.లక్ష సాయం అందుతుందన్నారు. మొదటి విడుతగా నియోజకవర్గానికి 300 మందికి అందిస్తున్నామని, విడతల వారీగా అందరికీ చెక్కులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ఎంపీపీ లు,జడ్పీటీసీ లు,మున్సిపల్ చైర్మెన్ లు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, చైర్మెన్‌లు, వైస్ చైర్మెన్‌లు, డైరెక్టర్ లు, పట్టణాధ్యక్షులు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్, జిల్లా డైరెక్టర్ లు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల పట్ల ప్రభుత్వం వివక్ష

ముదిరాజ్ నేత ఉస్తెం శ్రీనివాస్ హెచ్చరిక



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : 60లక్షల జనాభాతో అత్యధిక ఓటర్లు కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గం పట్ల ప్రభుత్వం చూపెడుతున్న వివక్షను ఖండిస్తున్నట్లు ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వుస్తెం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజులను ఆర్థికంగా, రాజకీయంగా, విద్య ఉపాధిపరంగా అణగదొక్కాలని చూస్తే భంగపాటు తప్పదని హెచ్చరించారు. ముదిరాజుల పట్ల ప్రభుత్వం కనబరుస్తున్న కపట ప్రేమను 4కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల కిస్తులు చెల్లిస్తూ, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంలో మత్స్య కార్మిక సొసైటీలు చేస్తున్న కృషి గొప్పదన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాటికొండ స్వరూప, కారుపాక రమేష్, లెల్లి శంకర్, గుడెల్లి మల్లేష్, కలవేని రాజయ్య, మల్లేషం, శ్రీనివాస్, రవి, భీమయ్య, కలవేన శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
గాయత్రి జూనియర్ కళాశాలలో హర్ ఘర్ తిరంగా జెండా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు జెండాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో దేశభక్తిని ప్రబోధించడానికి భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని అఖండ భారత వాణి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేశా

- మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
ఒకసారి మున్సిపల్ చైర్మన్‌గా, తాను రెండు సార్లు ఎమ్మెల్యే తాను పదవీలో ఉన్న కాలంలోనే రామగుండంను ఎంతో అభివృద్ధి చేశానని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు సత్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడీకే 2ఎ గనిపై ఆయన సోమవారం బాయి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొలుగూరి వీరన్న, పిడుగు కృష్ణ, దీటి వెంకటస్వామి,



మంచికట్ల బిక్షపతి, సోమారపు అరుణ్ కుమార్, సంజీవ్, జనగామ రాయలింగు, కోదాటి ప్రవీణ్, డేవిడ్ రాజు, రాజ్ కుమార్, సురేందర్, అనురాగ్, నిఖిల్, వాసు తదితరులున్నారు.

సీపీఐ నాయకుల నిరాహార దీక్ష

నవతెలంగాణ-ఓదెల



సంఘీభావం తెలుపుతున్న నాయకులు

బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కార్యాచరణ చేపట్టాలని ఓదెల మండల కేంద్రంలో సోమవారం సిపిఐ మండల కార్యదర్శి కోడెం స్వామి నిరాహార దీక్ష చేపట్టారు. కోడం స్వామికి జిల్లా కార్యదర్శి తండా సదానందం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర సదానంద మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని, అధికారంలోకి వస్తే దళితున్ని సీఎం చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. నిరుపేదలకు మూడెకరాల భూమిని ఇస్తానని చెప్పి మాట తప్పారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కోడం స్వామి మాట్లాడుతూ.. నేటికీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల స్వర కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ఇచ్చిన దళిత బంధు హుజురాబాద్ నియోజకవర్గానికె పరిమితమైందన్నారు. సంక్షేమ కోసం తోడ్పడుతుందని వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్‌కి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఏఐవైఎఫ్ కార్యదర్శి పల్లె రాకేష్, హరిపురం గ్రామ కార్యదర్శి తుమ్మల సదయ్య, ఓదెల గ్రామ కార్యదర్శి స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మొబైల్ అప్పగింత

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ



8వ కాలనీకి చెందిన జీడి మహేందర్ అనే వ్యక్తి తన మొబైల్‌ను చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో పడి పోయింది. గోదావరిఖని టూ టౌన్ పీఎస్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్‌పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి బాధితునికి సోమవారం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూరం వేణుగోపాల్ అందజేశారు.

ఆర్జీ-2 ఏరియాలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ
77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల నుంచి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానిస్తుంది. ఆర్జీ -2 ఏరియా నుంచి ఒకరు ఉత్తమ ఉద్యోగిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకలలో సంస్థ ఎండీ శ్రీధర్ సన్మానించి బహుమతులు అందజేయనున్నారు. అలాగే ఆర్జీ-2 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో జరిగే వేడుకల్లో జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ చేతులమీదుగా ఏరియాలో ఉత్తమంగా పని చేసిన వారిని ఎంపిక చేసి సన్మానిస్తారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- ధర్మపురి



ధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

ఉపాధ్యా యుల విద్యారంగా సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 19న చేపట్టనున్న మహాధర్నా పోస్టర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాద్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కాసెట్టి శ్రీనివాస్, దావన్ పెల్లి రమేష్ , చెరుకు రాజన్న బండి ప్రవీణ్ బుగ్గారపు హరీష్, బక్క శెట్టి రవీందర్, బి శ్రీనివాసరావు, కాసెట్టి వెంకటరమణ ,సాందరకారి రాజేష్ శీలం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:



సన్మానిస్తున్న జనక్ ప్రసాద్

రామగుండం నియోజకవర్గం నుంచి ఐఎన్‌టియుసి కోటాలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని తెలంగాణ ఎలక్షన్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ సుబ్ర మణ్యంను హైదరాబాద్ గాంధీ భవన్‌లో సోమవారం కాంగ్రెస్ రామగుండం నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి కోరారు. రామగుండం నియోజకవర్గంలోనే కాకుండా కోల్ బెల్ట్ ఏరియాలో 7 అసెంబ్లీ,4 పార్లిమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని, గతంలో కూడా కోల్ బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి అధిక స్థానాలు గెలిచాయని వారికి వివరించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని జనక్ తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ సందర్శన

నవతెలంగాణ-గోదావరిఖని:
అంతర్గాం మండలం మురుమూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్‌నుమండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి నాయక్ మాట్లాడుతూ.. సోమవారం సత్యనారాయణ వ్యాఖ్యలను ఖండించారు. మండల ఎంపీపీ దుర్గం విజయ రాజేష్, వైఎస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు బండారి ప్రవీణ్, సందెల దివ్య మల్లేష్, మేరుగు పోచం, ధర్ని రాజేష్, గోలివాడ సమ్మక్క, గీట్ల శంకర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు దొరిశెట్టి సాగర్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు

నవతెలంగాణ-ఓదెల



బీఎస్పీలో చేరిన గ్రామస్తులు


ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో వివిధ పార్టీల నుంచి యువకులు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష సమక్షంలో బీఎస్పీలో చేరారు. వారికి ఆమె కండువా కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు మన ఊరు మన ఉష కార్యక్రమంలో భాగంగా హనుహన్ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్పన శోభ, ఆముదల అరుణ, మండల అధ్యక్షలు పల్లే ప్రశాంత్, ఓదెల మండల మహిళా కన్వీనర్ శోభ, మండల నాయకులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-ఓదెల
తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని రెండోవ ఏఎన్ఎంలను డిమాండ్ చేశారు. సోమవారం మండల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాకయ్యకు, పీహెచ్ డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కృష్ణవేణి, రాజేశ్వరి,రాజ్యలక్ష్మి, మాధవి,వాజిద తదితరులు ఉన్నారు.

ఇసుక మేటలను తొలగించాలి

నవతెలంగాణ-ముత్తారం



వినతి అందజేస్తున్న రైతులు

గత నెల కురిసిన భారీ వర్షాలకు మానేరు పరివాహక ప్రాంతాల్లోని రైతుల పొలాల్లో నుంచి నీరు ప్రవహించడంతో పంట నష్టపోవడంతోపాటు ఇసుక మేటలు వేశాయని, ఇసుక మేటలను తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన వంద మందికి పైగా రైతులు వినతి పత్రం అందజేశారు. మానేరు ఒడ్డున ఉన్న రైతుల పంటల భూములను ఎకరానికి 10వేల నుంచి 20వేల రూపాయల ఖర్చు చేసుకొని పంటలు వేసుకున్న రైతులకు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల వేల ఎకరాల పంట భూముల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. స్పందించిన కలెక్టర్ మైనింగ్ ఎడిఎ సోమనాథ్‌ను త్వరితగతిన సమస్య పరిష్కరించాలని ఆదేశించారని రైతులు తెలిపారు.

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత

నవతెలంగాణ-ముత్తారం:



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బుచ్చకు చెందిన గెదే కరెంట్ షాక్‌కు గురై సోమవారం మృత్యువాత పడింది. రోజూ లాగే మేతకు వెళ్లిన గెదే గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ తీగలకు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్టు బర్ల బుచ్చయ్య తెలిపారు. దీని విలువ సుమారు 60వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని ఆయన కోరారు.

సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.22వేల కోట్ల బకాయిలతోనే ఏరియర్స్ సర్క్యులర్ ఆలస్యం

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల, మంద

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న తుమ్మల రాజారెడ్డి, మంద నర్సింహారావు

సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.22వేల కోట్ల బకాయిలతోనే ఏరియర్స్ సర్క్యులర్ ఆలస్యం జరుగుతుందని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నర్సింహ రావు ఆరోపించారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన సోమవారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు ముందుగా కార్మికులను కలుసుకున్న అనంతరం మాట్లాడారు. కోల్ ఇండియాలో ఆగస్టు నెల వేతనాలతో 11వ వేతన ఏరియర్స్ చెల్లించాలని సర్క్యులర్ ఇచ్చిన సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఎలాంటి సర్క్యులర్ జారీ చేయకపోవడం సరికాదన్నారు. మరోవైపు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన రూ.22 వేల కోట్ల బకాయిలు పేరుకు పోతున్నందువల్ల సంస్థ వద్ద తగిన ఆర్థిక నిలువలు లేకనే ఏరియర్స్‌పై మల్లగుల్లలు పడడం వల్ల సర్క్యులర్ ఇవ్వడానికి వెనకడుగు వేస్తుందన్నారు. వెంటనే సర్క్యులర్ విడుదల చేసి కార్మికుల్లో అయోమయాన్ని కి తెరదించాలని డిమాండ్ చేశారు. కొత్తగా విధుల్లో చేరుతున్న బదిలీ వర్కర్ కార్మికులకి 190/240 నిండిన వెంటనే పర్మినెంట్ చేయటంలో ఆలస్యం వల్ల వారు పలు ప్రమోషన్లకు సీనియార్టీ కోల్పోతున్నారని అన్నారు. బిఎంఎస్ నాయకులు మా కృషి వల్లనే ఆర్టీవన్‌లో సర్ఫేస్ మజ్దూరు ఇస్తున్నారని ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ వారికి చెల్లించే బేసిక్ ప్రొటెక్షన్‌పై ఎలాంటి వివరణ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కంపెనీ అవసరాల నిమిత్తం సర్ఫేస్‌కు పెట్టుకోమని నోటీసు బోర్డులు వేస్తూ కార్మికుల బేసిక్లను తగ్గించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల వేతనాలను సర్ఫేస్‌కు వచ్చినప్పుడు తగ్గించడానికి అన్ని సంఘాలు ఏకమై యాజమాన్యంపై పోరాటం చేసి బేసిక్ ప్రొటెక్షన్ కల్పించేలా ముందుకు రావాలని అన్నారు. సింగరేణి నిధులను ఇతర ప్రాంతాల్లో అభివృద్ధికి మళ్లిం చుకునే ప్రజాప్రతినిధులు జీడీకే 2 ఇంక్లైన్ మోరి వద్ద కాలువ, రోడ్లు మరమ్మతులు చేయాలని సిబిటి యుగా గత సంవత్సర కాలంగా పోరాటం చేస్తున్న పట్టించుకోవడంలేదని కనీసం గుర్తింపు సంఘంగా ఇంకా కొనసాగే నాయకులైన యాజమాన్యంతో మాట్లాడి ఎందుకు చేయించడం లేదన్నారు. ఇలాంటి తప్పుడు ఒప్పందాల పై అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1 కార్యదర్శి మెండే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి మహేష్, తోట నరహరి రావు, వంగల రాములు, పి.శ్రీనివాసరావు, ఎస్కే గౌస్, వంగల శివరాంరెడ్డి, తనుగుల సతీష్, కె.నరేష్, పి.వెంకటేష్, పి.ఈశ్వర్, దేవేంద్ర, చందు, సంపత్, నాగేశ్వరరావు, రవి కిరణ్, ఎం.ప్రవీణ్ తదితరులున్నారు.

గంజాయి విక్రయితలు అరెస్ట్

నవతెలంగాణ- పెగడపల్లి



వెల్లడిస్తున్న సిఐ కోటేశ్వర్ ,ఎస్ఐ సతీష్,

గంజాయి విక్రయించడానికి సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు మల్యాల సిఐ కోటేశ్వర్ , ఎస్సై సతీష్ తెలిపారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల నిందితుల వివరాలను సిఐ కోటేశ్వర్ ఎస్సై సతీష్ తెలిపారు. మండల కేంద్రంలోని వైష్ణవి స్కూల్ క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనాలు సోమవారం సిబ్బందితో కలిసి సిఐ కోటేశ్వర్, ఎస్ఐ సతీష్ తనిఖీ చేస్తుండగా ఆరవెల్లి వైపు అనుమానస్పదంగా వెళుతున్న వెంగళాయిపేట గ్రామానికి చెందిన తోట అనిల్, ఆరవెల్లి గ్రామానికి చెందిన దూస సతీష్ అనే ఇద్దరు యువకుల్ని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి , రెండు సెల్ ఫోన్లు, ఒక్క ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కోటేశ్వర్ ఎస్ఐ సతీష్ తెలిపారు.నిందితులని తహసిల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ కోటేశ్వర్ తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన సిఐ కోటేశ్వర్ ,ఎస్సై సతీష్, ఏఎస్ఐ సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సిబ్బంది సంపత్ ఎల్లయ్య, సంతోష్ ,రాజేందర్, ప్రవీణ్ లను డి.ఎస్.పి వెంకటస్వామి ఎస్పీ భాస్కర్ అభినందించారు.

జాతీయ జెండాలతో విద్యార్థులతో ర్యాలీ

నవతెలంగాణ-గోదావరిఖని:
కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో చేపడుతున్న మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సోమవారం స్కూల్ విద్యార్థులతో జాతీయ జెండాలు పట్టుకొని స్థానిక కళ్యాణ్ నగర్, అడ్డగుంటపల్లిలో వాడ వాడల ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్, బీజేపీ నాయకులు బూడిద రమేష్, మామిడి సంపత్, పంగ రవి, మంద శ్రీనివాస్, కన్నూరి భాస్కర్ తదితరులున్నారు.

అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుంపుల

నవతెలంగాణ-గోదావరిఖని
అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ నాయకులు గుంపుల ఓదెలు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహాసభ అధ్యక్షులు బొద్దుల బాబురావు యాదవ్ ఆయనను నియామకపు పత్రం అందజేశారు. గుంపుల నియామకం పట్ల గోదావరిఖని యాదవులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సింగరేణి ఏరియా ఆస్పత్రిని సందర్శించిన డీసీసీ అధ్యక్షుడు

నవతెలంగాణ-గోదావరిఖని



కార్మికులను కలుస్తున్న మక్కాన్‌సింగ్

సింగరేణి రామగుండం ఏరియా ఆస్పత్రిని సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సందర్శించారు. ఆసుపత్రి సిబ్బందిని, పేషంట్లకు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంలు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

ఆల్ఫోర్స్‌లో అట్టహాసంగా కెప్టెన్, వైస్ కెప్టెన్ ప్రమాణస్వీకారం



పాల్గొన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మల్యాల
విద్యార్థులకు బాధ్యతల పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, బాధ్యతలను స్వీకరించే విధానాలను తెలియజేయాలని సమాజంలో ఉత్తమంగా ఉంచవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. మల్యాల క్రాస్ రోడ్ లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వివిధ విభాగాల కెప్టెన్, వైస్ కెప్టెన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగినదని తెలిపారు. పాఠశాలలో తేజస్సు సరస్సు, ధ్రువ, లక్ష విభాగాల కెప్టెన్ వైస్ కెప్టెన్ ప్రమాణ ఉత్సవాలను చేశారు. తోటి విద్యార్థుల కేరింతల మధ్య అభినందనలు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపల్లి కలెక్టర్‌ను కలిసిన నగర కమిషనర్

నవతెలంగాణ-గోదావరిఖని:



పూలమొక్క అందజేస్తున్న కమిషనర్

రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల భాద్యతలు స్వీకరించిన సిహెచ్.నాగేశ్వర్ సోమవారం పెదపల్లిలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను అందజేశారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ ఉన్నారు.

వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలను విజయవంతం చేయాలి

- యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలు గోదావరిఖనిలో ఆగస్టు 25 నుంచి 27 వరకు జరుగుతాయని మహాసభలను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్లో జరిగిన ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 25 న సాయంత్రం 4 గంటలకు ప్రదర్శన, 5 గంటలకు గోదావరిఖని చౌరస్తాలో బహిరంగ సభ జరుగుతుందని దీనిని రామగుండం రీజియన్ పరిధిలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, కే.స్వామి, ఉప్పులేటి తిరుపతి, తాని రాజబాబు, సూర్య రమేష్‌గౌడ్, నరేష్ , రాజు, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ముత్తారం:



మాట్లాడుతున్న నాయకులు

ఈ నెల 18న గౌడ జాతి ఆణిముత్యం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని ముత్తారం మండలంలోని గౌడ జన బంధువు లంతా అన్ని వర్గాల వారిని కలుపుకొని ఒక పండగ వాతావరణంగా జయం తిని విజయ వంతం చేయాలి గౌడ సంఘం నాయకులు రవితేజ గౌడ్ పిలుపు నిచ్చారు. గౌడ సంఘం నాయకులు కోల విజయ్, తాళ్లపల్లి విష్ణు వర్ధన్, దాసరి చంద్రమౌళి, బుర్ర రవీందర్, మల్యాల స్వామి, భూషణవేణ దేవేందర్, గడ్డం సంపత్, గోపగోని తిరుపతి, మొగిలి, నేరెళ్ల కుమార్, అగ్గి రవీందర్, బొంగోని కుమార్, గోపగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-రాయికల్
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా వృద్ధులు, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ ఆరోగ్య సంరక్షణ,సంచార వాహనం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఇందిరా నగర్,వడ్డెర కాలనీ లో ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాలకృష్ణ ,రెడ్ క్రాస్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమేదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాణి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ సాయి కుమార్,త్ శ్రీధర్ రెడ్డి,మ్యాకల కాంతారావు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని 4,5 వార్డుకు చెందిన 40 మంది యువకులు,మహిళలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,వల్లకొండ మహేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

లైబ్రేరియన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



గోదావరిఖని శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ యం.భారతి ఇటీవల విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రంథ పాలక పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా సోమవారం పాఠకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పూలమొక్క అందజేసి, అభినందించారు. గ్రంథాలయ పురోభివృద్ధికి భాధ్యతల్లో భారతి అందిస్తున్న సేవలను కొని యాడారు. సీనీయర్ పాఠకుడు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల సలహదారులు దయానంద్ గాంధీ, గ్రంథాలయ పాఠకులు రాజు, మోహన్, రాజేష్, వంశీ, శంకర్, ప్రవీణ్, తిరుపతి, కిషోర్, క్రాంతి, రమేష్, సంతోష్, వినోద్ తదితరులున్నారు.

బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులుగా నార్కుల్ల మోహన్‌రావు

నవతెలంగాణ-గోదావరిఖని:



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులుగా నార్కుల్ల మోహన్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆయనను నియమిస్తూ నియామకపు పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అదర్ సండే సమ్మారావు, తోడేటి శంకర్‌గౌడ్, చెలకలపల్లి శ్రీనివాస్, నారాయణ దాసు మారుతి, వీరయ్య, రాజేశ్వర్‌రావు, దొమ్మేటి వాసు, కాంపల్లి సతీష్ తదితరులున్నారు.

అందరూ కలిసి పని చేయాలని ఆదేశాలు

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కొంతమంది నాయకులు సిద్ధపడడం, వారితో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్ వారితో మాట్లాడటం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ తెలిపారు. ఇందులో ఏటువంటి లోపాయి కార ఒప్పందాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కొంత మంది సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తూ తమ నాయకుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు.

ముందస్తుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోదావరిఖని:



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మహిళా కార్మికులు

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 2, 2ఎ, 11ఎ, ఓసిపి 5, వర్క్‌షాప్‌లలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రసమల్ల కిరణ్, కొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు వేముల సంపత్ ఆధ్వర్యంలో వేర్వేరుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో ఎం.మల్లేష్, డి.కిష్టయ్య, రాజిరెడ్డి, సిహెచ్.జంపయ్య, రఘు, సంపత్, యాకుబ్ పాషాతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

బీసీ కులవృత్తులకు చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొప్పుల

నవతెలంగాణ-ధర్మపురి
అన్ని వర్గాలు బాగుం డాలన్న గొప్ప లక్ష్యమేతో సీఎం కేసీఆర్ నిరాదరనకు గురవు తున్న చేతి కులవృత్తుల వారికి బీసీ బంధు పథకం అమలు చేశారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం బీసీ బంధుపథకాన్ని స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో మంత్రి కొప్పుల, కలెక్టర్ యస్మిన్ భాషా,జెడ్పి చైర్ పర్సన్ దావా వసంతలతో కలిసి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మొదటి దశలో మంజూరైన 400 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక మంలో డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, మునిసిపల్ చైర్‌పర్సన్ సంఘీ సత్యమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ - కథలాపూర్



మండలంలోని సిరికొండ గ్రామంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పాల్గొని ప్రసంగించారు. కార్యకర్తల సమిష్టి కృషితోనే పార్టీ గెలవు సాధ్య మౌతుందన్నారు. అనంతరం బీసీ, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోకపపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య గంగాధర్, వైస్ చైర్మన్ దేవేదర్, మండల అధ్యక్షుడు గనగ్ ప్రసాద్, నాగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

గంజాయి మాఫియాను అరికట్టండి

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో యువత గంజాయి వైపు మరలకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే గంజాయి మాఫి యాను అరికట్టాలని గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావును అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రామగుండం నగర సమితి పక్షాన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపురి సూర్య కోరారు. గోదావరిఖని ఏసిపిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న తులా శ్రీనివాస రావును ఆయన సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి మాఫియాను అరికట్టాలని, అలాగే అమా యకపు యువత చెడు మార్గాల వైపు పయనించకుండా, గంజాయికి అలవాటు కాకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని ఏసిపిని కోరారు. కలిసిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఆసాల నవీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, వినయ్, దబ్బేటి గోపికృష్ణ తదితరులున్నారు.



స్వాతంత్ర్య పోరులో సగభాగమై...



బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టేందుకు, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో పోరాటం చేశారు. తమ పోరాట పటిమను, తెగువను చూపించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. అయితే స్వాతంత్ర్య సమరయోధులు అంటే ముందుగా అందరికీ గుర్తుకొచ్చేది గాంధీ, నెహ్రూ మాత్రమే. కానీ.. మన భారత మహిళలు కూడా ఎందరో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. వారి గురించి మాత్రం పెద్దగా ఎవరికీ తెలియదు. ఎన్నో ఆంక్షలు ఉన్న ఆ రోజుల్లోనే మహిళలు ధైర్యంగా అడుగు బయటకు పెట్టి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు నిండినా ఇప్పటికీ మహిళలకు సరైన గుర్తింపు లేదు. వివక్ష, అణిచివేత, హింసకు గురవుతూనే ఉన్నారు. అందుకే మహిళా సమానత్వం కోసం, హింస లేని సమాజం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు స్వాతంత్ర్య దినం సందర్భంగా ఆ మహిళల పోరాట పటిమను ఒక్కసారి గుర్తు చేసుకుందాం. వారు చూపిన పోరు బాటలో నడుద్దాం.

దుర్గాబాయి దేశ్‌ముఖ్

భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త. చెన్నై, హైదరాబాదులలో ఆంధ్ర మహిళా సభలను స్థాపించి మహిళా చైతన్యానికి మారుపేరుగా నిలిచారు. మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేశారు. భారతదేశం రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలిగా కూడా ఈమె ఉన్నారు. సేవకు మారుపేరుగా దుర్గాభాయిని పిలిచేవారు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్‌కు మొదటి చైర్‌మన్‌గా కూడా వ్యవహరించారు. దుర్గాభాయి దేశ్ ముఖ్ దేశం కోసం, మహిళల కోసం చేసిన సేవల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

'భికాజీ రుస్తుం కామా'

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్సీ మహిళ. ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు మాత్రమే కాదు, లింగ అసమానతలను నిర్మూలించడానికి తన జీవిత కాలమంతా పోరాడిన యోధురాలు. 1906లో జర్మనీలోని స్టుట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ సమావేశంలో భారత జెండాను ఎగురవేసిన ధీశాలి భాకాజీ కామా. 1896లో బొంబాయిలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. రోగగ్రస్తులకు సేవలు చేస్తున్న సమయంలో ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకింది.1901 చికిత్స కోసం ఇంగ్లండ్‌కు వెళ్లారామె. అక్కడున్న భారత స్వాతంత్ర్యోద్యమ కర్త శాంయజీ కృష్ణవర్మ చేత ప్రభావితమై, 1905లో దాదాభాయ్ నౌరోజీకి సహాయకురాలిగా ఇండియన్ హోం రూల్ సొసైటీని స్థాపించారు. అయితే బ్రిటన్ వ్యతిరేక చర్యలు చేయనని హామీ ఇస్తే గాని ఇండియాకు వెళ్ళనీయనంది బ్రిటీష్ ప్రభుత్వం. దీంతో భికాజీ ఇంగ్లండ్ వదలి పారిస్ నగరంలో నివాసం ఏర్పరచుకున్నారు. 1907 ఆగష్టులో జర్మనీలోని స్టుట్‌గార్ నగరంలో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళి మనదేశ స్వాతంత్ర్యం కోసం వారి మద్దతు కోరారు. మనదేశానికొక పతాకం ఉండాలని, దామోదర్ వినాయక్ సావర్కర్‌తో కలసి ఒక త్రివర్ణ పతాకాన్ని తయారుచేసి ఆ సమావేశంలో ప్రదర్శించారు.



ప్రస్తుత మన జాతీయ పతాకానికి ప్రథమ రూపం భికాజీ కృషే. మొదటి ప్రపంచ యుద్ధంలో భికాజీ ఫ్రాన్స్‌లో నిర్బంధించబడ్డారు. యుద్ధానంతరం ఫ్రాన్స్‌లోనే వుండి, మన స్వాతంత్ర్యం కోసం వ్యాసాలు రాస్తూ, ప్రసంగాలు చేస్తుండేవారు. 1935 తీవ్రమైన అస్వస్థతకు గురై భారతదేశం తిరిగివచ్చి 1936లో మరణించారు. తన యావదాస్తిని ఆవాబాయి పెటిట్ అనాథ శరణాలయానికి దానం చేసిన మహోన్నతురాలు ఈమె. ఇంతటి గొప్ప దేశ భక్తురాలి గుర్తుగా 1962లో భారత ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1997లో మన కోస్ట్ గార్డ్ లోని అతివేగపు గస్తీ నౌకకు ఆమె పేరు పెట్టారు.

అనిబిసెంట్

బ్రిటిష్ సామ్యవాది, మహిళాహక్కుల ఉద్యమవాది, రచయిత. గొప్ప వాక్పటిమ కలిగిన వ్యక్తి అనిబిసెంట్. ఈమె ఐరిష్ జాతికి చెందిన మహిళ. లండన్‌లోని క్లఫామ్‌లో 1847 అక్టోబరు 1న జన్మించారు. 1933 సెప్టెంబరు 20న తమిళనాడులోని అడయారులో మరణించారు. ఈమె మహిళల హక్కుల ఉద్యమకారిణి, రచయిత్రి, మంచి వక్త. ఐర్లాండ్, భారతదేశాల స్వాతంత్ర్యం, స్వయంపాలన కొరకు పోరాడి స్వయం పాలన ఉద్యమం స్థాపించిన మహోన్నత త్యాగశీలి. 1867 డిసెంబరులో తన 19వ ఏట, తల్లి కోరికమేరకు ఫాదర్ ఫ్రాంక్ బిసెంట్‌ని ఆమె పెండ్లి చేసుకున్నారు. అంతవరకూ అనీగా పిలవబడిన ఆమె వివాహంతో అనిబిసెంట్‌గా మారారు. ఈమె 1874లో ఇంగ్లాడులోని నేషనల్ సెక్యులర్ సొసైటీ అనే సంస్థలో చేరారు. లా అండ్ రిపబ్లిక్ లీగ్‌ని స్థాపించి పోలీసుల అత్యాచారాలకు బలైన కుటుంబాలకు సేవచేశారు. వారికోసం పోరాడారు. అలాగే ఆమె థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు నాయకురాలు. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి మహిళ అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. 1906లో ఇండియన్ హోమ్ రూల్ లీగ్‌ను ఆమె స్థాపించారు. ఆ సమయంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు

భారత కోకిలగా పేరొందిన సరోజినీ నాయుడుకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహా సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు. అలాగే స్వతంత్ర భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ కూడా. 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో ఆమె జన్మించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆమె పాత్రమరువలేనిది. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ ఆమె ప్రముఖ పాత్ర పోషించారు.

ఝాన్సీ రాణీ లక్ష్మీబాయి

ఈమె అసలు పేరు మణికర్ణిక. ఝాన్సీ రాజు బాజీరావు పీష్వాను వివాహం చేసుకున్నారు. అతని మరణం తర్వాత ఝాన్సీ రాజ్యానికి రాణి అయిన ఆమె పలు యుద్ధాల్లో ఆరితేరారు. దీంతో ఆమె ఝాన్సీరాణిగా పేరు పొందారు. ఈమె ధైర్యానికి మారు పేరు. కత్తి పట్టి కథనరంగంలోకి దూకిందంటే శత్రువుల వెన్ను వణకాల్సిందే. 1857లో జరిగిన భారతదేశ తిరుగుబాటులో ఆమె ప్రముఖ పాత్ర పోషించారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం అది. ఆ తర్వాత అనేక సార్లు బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడి చరిత్రకెక్కారు.

సుచేతా కృపలానీ

స్వాతంత్ర్య సమరయోధురాలు, రాజకీయవేత్త, ఉత్తర ప్రదేశ్‌కు మొదటి మహిళా ముఖ్యమంత్రి. సుచేతా కృపలానీ హర్యానాలోని అంబాలాలో ఓ బెంగాలీ కుటుంబంలో జన్మించారు. భారత జాతీయ కాంగ్రెస్ కార్యకలాపాల్లో సుచేతా చురుకుగా పాల్గొనేవారు. క్విట్ ఉద్యమంలోనూ ఆమె చురుకైన పాత్ర పోషించారు. ఆ తర్వాత మహాత్మా గాంధీతో కలిసి పనిచేశారు.

అరుణ అసఫ్ అలీ

అరుణ అసఫ్ అలీ భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాట యోధురాలు, సామాజిక కార్యకర్త కూడా. 1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయపతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఈమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది. అరుణ హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రహ్మసమాజ కుటుంబంలో జన్మించారు. ఈమె విద్యాభ్యాసం లాహోరు, నైనీతాల్‌లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయమేర్పడి ఆ పరిచయం పెండ్లికి దారితీసింది. మతాల వేరు కావటంతో పెండ్లికి అరుణ తల్లిదండ్రులు ఒప్పకోలేదు. అంతేకాదు ఇద్దరికీ వయసులో 20 ఏండ్లకు పైనే తేడా ఉంది. వీటన్నించి పట్టించుకోని అరుణ 1928లో అసఫ్ అలీని వివాహమారాడు.

1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో గర్వంగా జాతీయ జెండాను మోసినందుకు కాల్చి చంపేసి అస్సాంకు తొలి మహిళా అమరవీరురాలు కనక్లతా బారువా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలకు ప్రభావితురాలై స్వాతంత్ర్యోద్యమంలో 'ఆజాద్ హింద్ ఫౌజ్ ' మహిళాదళాల్లో చేరి.. క్యాప్టెన్ హోదా పొందిన కాన్పూర్ వాసి లక్ష్మీసెహగల్. దేశం కోసం అన్నీ వదులుకుని 1921లో గాంధీ స్ఫూర్తితో విదేశీ దుస్తులను తగలబెట్టిన ధీశాలి జానకీదేవి బజాజ్. 16 ఏండ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధైర్యశాలి బీహార్‌కు చెందిన తార్కేశ్వరి సిన్హా, అక్షరాలనే ఆయుధాలుగా మలిచి కవితలతో స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను రాజేసిన అక్షరశిల్పి కుంతల కుమారి సబత్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని జైలుజీవితాలన్ని అనుభవించిన అన్నపూర్ణ మహారాణా ఇలా ఎంతోమంది వీరవనితలు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. చరిత్రలో నిలిచిపోయారు. అంతేకాదు చరిత్రలోకి రాని ఎంతో మంది మహిళా మణులు తమ ప్రాణాలను దేశం కోసం అర్పించారు. ఆడవాళ్ళు గడపదాటి బైటకు రాకూడదనే ఆంక్షలున్నా ఆరోజుల్లో దేశం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహామహోన్నత మూర్తులుగా చరిత్రలో నిలిచిపోయారు.

స్వాతంత్ర్య సమరభేరిలో సమయోచితంగా పోరాడిన మహిళామణులు ఎందరో ఎందరెందరో ఉన్నారు. కమలాదేవి ఛటర్జీ, అవిరాణి వాస్తవ, కమలానెహ్రూ. 'గాంధీబురి'గా పేరు గాంచిన మాతంగిని హజ్రా. ఒరిస్సాకు చెందిన మధర్ థెరిస్సాగా పేరొందిన ప్రభిత గిరి, 1857 నాటి గొప్ప తిరుగుబాటుదారులలో ముఖ్య పాత్ర వహించిన ముస్లిం మహిళ బేగం హజ్రత్ మహల్ ఇలా ఎందరో ఉన్నారు.



బీజేపీ వంద అబద్ధాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, తెలంగాణకు చేసిన అన్యాయాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రూపొందించిన 'బీజేపీ వంద అబద్ధాలు' బుక్‌లెట్, సీడీని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రగతిభవన్‌లో సోమవారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం నాలుగు నెలలుగా బీజేపీ వైఫల్యాలను బట్టబయలు చేస్తూ వస్తోంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు మన్నె క్రిషాంక్, వై.సతీష్‌రెడ్డి, జగన్ మోహన్‌రావు, దినేష్‌చౌదరి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోడీ సర్కారు ఎలా మోసం చేసింది? తెలంగాణ ప్రజలకు హక్కుగా రావాల్సిన వాటిని ఎలా అడ్డుకుంటున్నారనే విషయాలను ఇందులో వివరించారు. బీజేపీ తప్పులను ప్రతీరోజు బయటపెడుతున్నామని తెలిపారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, భారంగా మారిన జీఎస్టీ, ప్రతీ ఇంటికి ఇంటర్నెట్ సదుపాయం, అందరికీ ఇల్లు, విభజన హామీల అమలు, బయ్యారం స్టీల్‌ప్లాంట్, ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఎస్టీ రిజర్వేషన్లతో పాటు బీజేపీ నాయకుల అసలు రూపాన్ని ఈ క్యాంపెయిన్‌లో బయటపెట్టడం జరిగిందని వారు తెలిపారు. సోషల్ మీడియా కన్వీనర్లు చేపట్టిన 'బీజేపీ వంద అబద్దాలు' క్యాంపెయిన్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు. అబద్దాల పునాదుల మీద రాజకీయం చేస్తున్న బీజేపీ అసలు రూపాన్ని ప్రజల ముందు ఉంచారని కొనియాడారు. బుక్‌లెట్, సీడీ ద్వారా బీజేపీ తప్పులను, వైఫల్యాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి వాస్తవాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తెలిసేలా చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, ఎంపీ బీబీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

అళహ సింగరాచార్యుల మృతికి కేటీఆర్ సంతాపం

ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ తెలుగు సంస్కృత భాషా పండితులు కండ్లకుంట అళహ సింగరాచార్యుల మతి పట్ల మంత్రి కేటీఆర్ సంతాపం ప్రకటించారు. అళహ సింగరాచార్యుల కుమారుడు ఎడిటర్ కె.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జెండా పండుగకు సర్వం సిద్ధం..

(మొదటిపేజి తరువాయి)

ప్రగతి భవన్‌లో కూడా ఉదయం 9 గంటలకు ఆయన జెండాను ఎగరేస్తారు. అంతకుముందు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సీఎం సైనిక అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు. వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి 7 గంటలకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్... రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆమె ఆహ్వానించారు.

పంద్రాగస్టును పురస్కరించుకుని గోల్కొండ కోట, అసెంబ్లీ, సచివాలయం, గన్‌పార్కు, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లు, చార్మినార్, పబ్లిక్ గార్డెన్, శాసనసభ, మండలి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. గోల్కొండ కోటతోపాటు సచివాలయంలోని ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీకుమార్... సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో నిర్వహించే సభను వీక్షించేందుకు 14 పెద్ద పెద్ద ఎల్‌ఈడీలను ఏర్పాటు చేశారు. మొత్తం 1,930 వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించినట్టు అధికారులు వెల్లడించారు. వేడుకల సందర్భంగా సోమవారం గోల్కొండ కోటలో పోలీసు, అటవీ, ఫైర్ తదితర శాఖలకు చెందిన వివిధ దళాలు పూర్తి డ్రెస్ రిహార్సల్స్‌లో పాల్గొన్నాయి. మరోవైపు జిల్లాల్లోని కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు సైతం వేడుకలకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ పార్టీల రాష్ట్ర కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే సెమినార్‌లో ఎస్వీకే ట్రస్టు కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రసంగిస్తారు.

రద్దయిన 104 సిబ్బందిని రెగ్యులర్లుగా గుర్తించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రద్దయిన 104 వాహన సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, వారి సేవలకు తగ్గ జీతభత్యాలివ్వాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. 2008లో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలందించేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 104 సేవలను ప్రారంభించిందని గుర్తు చేశారు. పలు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి దీర్ఘకాలిక వ్యాధులకు మందులిస్తూ, టెస్టులు చేస్తూ మెరుగైన సేవ లందించిందని తెలిపారు. కానీ పల్లె దవాఖానాలు, ఇంటింటికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆ సేవలు అవసరం లేదంటూ గతేడాది డిసెంబర్‌లో రద్దు చేసిందని పేర్కొన్నారు. ల్యాబ్‌టెక్నీషియన్ (ఎల్టీ), ఫార్మాసిస్టులను వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎలాంటి ఆదేశాల్లేకుండా తిరిగి ఉద్యోగాల్లో నియమించారని తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత కూడా లేదని పేర్కొన్నారు.

వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎం, డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్, సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేసిన సుమారు 1,350 మంది ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారని వివరించారు. 104ను ఎత్తేసే సమయంలో వారందరినీ ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఆరోగ్యశాఖ మంత్రి టి హరీష్‌రావు కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

వైద్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నిషీయన్లు, ఫార్మాసిస్టులను ప్రభుత్వం ఇటీవలే రెగ్యులరైజ్ చేసిందని తెలిపారు.

కానీ 104 ఉద్యోగులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వైద్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వారికి నెలకు రూ.30 వేలు, కొత్తగా నియామకమైన ఎల్టీ, ఫార్మాసిస్టులకు రూ.27 వేల వేతనం ఇస్తున్నారని వివరించారు. గత 15 ఏండ్లుగా పనిచేస్తున్న వారికి మాత్రం కేవలం రూ.20 వేలు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ అరకొర జీతాలనూ ఆర్నెల్లకోసారి కొత్తగా వచ్చే ఏజెన్సీలు ఇష్టమొచ్చినట్టు కటింగులు చేస్తూ, సమయానికి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కరోనాలో కూడా వారు విలువైన సేవలందించారని గుర్తు చేశారు. మరో ఉద్యోగం కోసం నియామకమయ్యే వయస్సునూ వారు దాటి పోయారని తెలిపారు.

రూ.99,999 వరకూ ఉన్న రైతు రుణాలు మాఫీ..

(మొదటిపేజి తరువాయి)



ప్రధాన కార్యదర్శి రామకష్ణారావుకు సోమవారం ఆదేశాలు జారీచేశారు. రైతుల తరపున బ్యాంకులకు డబ్బు మొత్తాన్ని తక్షణమే జమ చేయాలని తెలిపారు. దీంతో సోమవారం 9,02,843 మంది రైతులకు సంబంధించి మొత్తం రూ.5,809.78 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ యేడాది డిసెంబర్ 11 నాటికి రాష్ట్రంలో లక్ష లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికి రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఎన్నికల హామీల్లో కూడా దశలవారీగా రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత అందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆయన భావించినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వ్యవసాయ, ఆర్థిక శాఖ అధికారులు బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి సమగ్ర వివరాలు తెప్పించుకున్నట్టు తెలిపింది. ఇదంతా జరగడానికి ఏడాది సమయం పట్టింది. అనూహ్యంగా కరోనా విజృంభించటం, లాక్‌డౌన్ ఉండడం, దేశంలో నోట్ల రద్దు తదితర పర్యవసానాలతో ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా ఒడిదొడుకులకు గురైందని సీఎంవో ఈ సందర్భంగా పేర్కొంది. దీంతో ప్రభుత్వానికి వనరులు సమకూరడంలో ఇబ్బంది ఏర్పడింది. అయినా రూ.50వేల లోపున్న రుణాలను (7,19,488 మంది రైతులకు సంబంధించి రూ.1,943 కోట్లను) బ్యాంకులకు చెల్లించింది. ఈ మొత్తాన్ని రైతు రుణమాఫీ కింద బ్యాంకు ఖాతాల్లో సర్దుబాటు చేసింది. మిగిలిన మొత్తాన్ని కూడా మాఫీ చేయడానికి నిధులు సమకూర్చుకున్నది. తాజాగా రూ.99,999 వరకూ ఉన్న రుణాలకు సంబంధించి 5,809.78 కోట్లను విడుదల చేసింది.

45 రోజుల కార్యాచరణ...

రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం 45 రోజుల కార్యాచరణను చేపట్టింది. ఈనెల మూడున రూ.41వేల లోపు రుణాలున్న 62,758 మంది రైతులకు సంబంధించి రూ.237.85 కోట్లను విడుదల చేశారు. నాలుగున రూ.43 వేల లోపు రుణాలున్న 31,339 మంది రైతులకు సంబంధించి రూ.126.50 కోట్లను మాఫీ చేస్తూ నిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. తాజాగా రూ.99,999 వరకూ ఉన్న రుణ మొత్తాలను ప్రభుత్వం బ్యాంకులకు జమ చేసింది. దీంతో మొత్తం రూ.7,753.43 కోట్లను (అన్ని దఫాలు, అన్ని రుణాలు, రైతులందరికీ కలిపి) ప్రభుత్వం రుణమాఫీ కింద చెల్లించినట్టు అధికారులు వెల్లడించారు. కాగా 2014లో బీఆర్ఎస్ తొలి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అప్పటి వరకు రూ.లక్ష వరకూ ఉన్న సర్కారు మాఫీ చేసింది. తద్వారా 35.32 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరింది. అందుకోసం ప్రభుత్వం రూ.16, 144 కోట్లను వెచ్చించింది. కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండానే ఈ మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించి రైతులను రుణ విముక్తులను చేసింది.

రైతు బీమా.. రైతు బంధు...

మరోవైపు ప్రతీ రైతుకు బీమా సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం.. సంబంధిత ప్రీమియం మొత్తాన్ని తానే భరిస్తున్నది. రాష్ట్రంలో వివిధ కారణాలతో ఇప్పటి వరకు మరణించిన రైతులకు సంబంధించి 1,08,051 మంది కుటుంబాలకు అండగా నిలిచింది. రూ.5,402.55 కోట్లను ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించింది. రైతు మరణించిన కేవలం 15 రోజుల్లోనే బీమా సొమ్ము రైతులకు అందేలా ఏర్పాట్లు చేసిన సంగతి విదితమే. దీంతోపాటు 65 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా 'రైతు బంధు' పథకాన్ని రూపొందించారు. తద్వారా ఎకరానికి సాలీనా 10వేల చొప్పున ఇప్పటి వరకూ 11 విడతల్లో కలిపి మొత్తం రూ.71, 552 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ప్రతీయేటా రైతు బంధు అందుకునే రైతుల సంఖ్య పెరుగుతున్నది. ఈసారి కొత్తగా పోడుపట్టాలున్న వారికి కూడా రైతుబంధు, రైతు బీమా వర్తింపజేశారు. దీంతో 1,51,469 మంది గిరిజన రైతులకు (4.06 లక్షల ఎకరాలకు సంబంధించి) ప్రభుత్వం ఇప్పటికే రూ. 200 కోట్లను రైతు బంధు కింద విడుదల చేసింది. ఇది ఈ సీజన్‌కు మాత్రమే. ఈ రకంగా ఏడాదికి రూ.400 కోట్లను పోడు రైతులకు రైతుబంధు కింద అందించనున్నామని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలోని 27.49 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నట్టు సీఎంవో తెలిపింది. గత తొమ్మిదేండ్లలో ఇందుకోసం రూ.96,288 కోట్లను ఖర్చు చేసినట్టు వెల్లడించింది. రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి ఆ రంగంలో మౌలిక వసతుల కల్పన కోసం రూ.32,700 కోట్లను ఖర్చు చేసినట్టు వివరించింది.

జవాబుదారీ ఏది..?

(మొదటిపేజి తరువాయి)

ప్రతిపక్షాలు అరచి గీపెట్టినా అటు ప్రధానిలో కానీ, ఇటు హోం మంత్రిలో కానీ సరైన స్పందన కన్పించలేదు. డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు ఆమోదం పొందే విషయంలో కూడా ప్రభుత్వం తొందరపాటుగానే వ్యవహరించింది. ఈ బిల్లు వ్యక్తిగత సమాచార గోప్యతకు విఘాతం కలిగిస్తుందని అనేకమంది మేధావులు, ప్రజాస్వామ్యవాదులు గగ్గోలు పెట్టినప్పటికీ ప్రభుత్వం బేఖాతరు చేసింది. ఈ బిల్లులో పొందుపరచిన కొన్ని మినహాయింపులు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు భంగకరంగా ఉన్నాయని తెలిసినప్పటికీ మోడీ ప్రభుత్వం ముందుకే వెళ్లింది. అనేక ఇతర బిల్లుల విషయంలో కూడా ఈ వర్షాకాల సమావేశాలు సరైన దృష్టి సారించలేకపోయాయి. కీలకమైన అంశాలకు తగిన ప్రాధాన్యత లభించలేదు. ఏదైనా బిల్లు చట్టరూపం దాలిస్తే కేంద్రానికి దానిని నిర్వచించేందుకు, అమలు చేసేందుకు విశేషాధికారాలు సంక్రమిస్తాయి.

రాజధాని ఢిల్లీలో సేవల బిల్లు విషయంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కొట్టొచ్చినట్లు కన్పించింది. దీనిపై ఉభయ సభలలోనూ విస్తృతంగా చర్చ జరిగినప్పటికీ ప్రభుత్వం సంఖ్యా బలంతో దానిని నెగ్గించుకుంది. ఇప్పుడు రాజధానిలో సేవల విషయంలో కేంద్రానికి అపరిమితమైన అధికారాలు లభించాయి. అధికారుల నియామకాలు, బదిలీలు అన్నీ కేంద్రం చేతిలోకే వెళ్లాయి. లెఫ్టినెంట్ గవర్నర్ 'సూపర్ సీఎం'గా వ్యవహరించే ప్రమాదం ఏర్పడింది. ఇది నిజంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం నిమిత్తమాత్రంగా ఉండిపోతుంది. కనీసం శాసనసభ సమావేశాలు నిర్వహించే అధికారం కూడా దానికి లేకుండా పోయింది. ఢిల్లీ సర్వీసులపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ మోడీ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది.

సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలకుగాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సెప్టెంబర్‌లో ప్రకటించనున్నది. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన టీపీసీసీ ఎన్నికల కమిటీ, టీపీసీసీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధర్, సభ్యులు బాబా సిద్ధికీ, జిగ్నేష్ మేవాని, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల ఎంపికపై చర్చించినట్టు తెలిపారు. దామోదర రాజనర్సింహ చైర్మెన్‌గా, రోహిత్ చౌదరి, మహేష్ గౌడ్ సభ్యులుగా సబ్ కమిటీ ఏర్పాటు చేశామనీ, ఆ కమిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి విధివిధానాలు, రుసుములపై నివేదిస్తుందని తెలిపారు. ఈ నెల 17 వరకు విధివిధానాలు ఖరారవుతాయనీ, 18 నుంచి 25 వరకు డీడీ రూపంలో రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. టికెట్ ఆశించేవారు గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. 'సెప్టెంబర్ మొదటి వారంలో మరోసారి ఎన్నికల కమిటి సమావేశం నిర్వహించి దరఖాస్తులను పరిశీలించి పీఈసిలో సమర్పిస్తాం. వాటిని స్క్రీనింగ్ కమిటీకి పంపిస్తాం. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి టికెట్ ఇవ్వడం కుదరదు. పూర్తి స్థాయిలో సర్వేలు ఆధారం కాదు. కానీ సర్వేలు కూడా పరిగణలోకి తీసుకుంటాం. అభ్యర్థుల ఎంపిక ప్రధాన భూమిక పీఈసిదే. సరైన అభ్యర్థిని నిర్ణయించేది పీఈసి, స్క్రీనింగ్ కమిటి, ఆ తరువాత సీఈసీ, సీడబ్ల్యూసీ....' అని వారు తెలిపారు.

టెట్ దరఖాస్తు గడువు పెంచాలి

- తెలంగాణ డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును పెంచాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ దరఖాస్తుల సమర్పణ గడువు బుధవారంతో ముగుస్తుందని తెలిపారు. గురుకుల బోర్డు పరీక్షల వల్ల 50 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోలేదని పేర్కొన్నారు. అందుకే మరో రెండు, మూడు రోజులు గడువు పెంచాలని కోరారు. చాలా మంది అభ్యర్థులు టెట్‌కు దరఖాస్తు చేసినపుడు కొన్ని తప్పులు దొర్లాయని పేర్కొన్నారు.

సస్పెన్షన్‌కు గురైన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి (ఓఎస్‌డి) హరికృష్ణ లైంగిక వేధింపులకు సంబంధించిన ఓ ఆడియో బయటకు వచ్చింది. రాత్రి వేళ విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగితో ఫోన్‌లో మాట్లాడుతూ..' గదిలోకి వస్తవా' అని హరికృష్ణ తనలోని కీచక రూపాన్ని బయటపెట్టారు.

రూమ్‌కి వస్తవా...!



- మహిళా ఉద్యోగికి హరికృష్ణ వేధింపులు
- ఫోన్ సంభాషణల్లో బయటపడ్డ కీచక పర్వం
- స్పోర్ట్స్ స్కూల్‌లో ఓఎస్‌డి రాసలీలలు

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్పోర్ట్స్ స్కూల్‌లో లైంగిక వేధింపుల విషయంపై 'నవ తెలంగాణ'కు కీలక ఆధారం లభించింది. హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగితో సస్పెన్షన్‌కు గురైన ఓఎస్‌డి, వెటర్నరీ డాక్టర్ వైద్యుడు హరికృష్ణ తనలోని పశు ప్రవృత్తిని చూపించాడు. హరికృష్ణ లైంగిక వేధింపులపై ఐదుగురు సభ్యుల విచారణ కమిటీ రెండో రోజు విచారణ పూర్తి చేయగా.. మరోవైపు మహిళా ఉద్యోగితో హరికృష్ణ ఫోన్ సంభాషణలు బయటకు వచ్చాయి. బాలికల వసతి గృహంలోని గెస్ట్ హౌస్‌లోనే ఉంటూ.. అక్కడి బాలికలపై సైతం హరికృష్ణ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ కమిటీ నిగ్గు తేల్చనుంది.



కీచక పర్వం ఇలా..

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో పని చేస్తున్న మహిళా ఉద్యోగితో హరికృష్ణ జరిపిన ఫోన్ సంభాషణలు ఉన్నాయి. రాత్రి సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగితో ఓఎస్‌డిగా హరికృష్ణ కీచక పర్వానికి తెరలేపారు. 'హాస్టల్‌లో సౌండ్ వస్తుంది. డోర్లు వేయలేదా? నువ్వు ఎక్కడికి పోయినవ్ (నేను వాష్‌రూమ్‌కు వెళ్లాను సర్.. అని మహిళా ఉద్యోగి సమాధానం). అదే సప్పుడు వస్తుంది, డోర్లు అన్ని వేసినవా లేదా? అందరు పడుకున్నరా? నువ్వు వస్తవా రూమ్‌కు.. రా' అని హరికృష్ణ మహిళా ఉద్యోగిని వేధించాడు. ' జెండూ బామ్ ఉందా? మూవ్ లాంటిది ఏమైనా ఉందా? ఏదో ఒకటి తీసుకుని రూమ్‌కు రా..' ' నీ మెడికల్ రిపోర్టు ఒకసారి తీసుకుని రా. నేను పైన ఉన్న రూమ్‌లో'.. ఇలా పలుమార్లు హరికృష్ణ ఫోన్ చేసి గదికి పిలిచి లైంగికంగా వేధించినట్టు సదరు మహిళా ఉద్యోగి ఆవేదనతో వెల్లడించింది.

ఫిర్యాదు చేసినా..!

హకీంపేట స్పోర్ట్స్ ఓఎస్‌డి హరికృష్ణ రాసలీలలు, లైంగిక వేధింపులు ఓ పత్రిక కథనంతో వెలుగులోకి వచ్చినవి కాదని, ఓ వారం రోజుల ముందే ఓ మహిళా ఉద్యోగి క్రీడాశాఖ ఉన్నతాధికారులకు ఈ విషయంపై లేఖ రాసినట్టు తెలుస్తోంది. మహిళా ఉద్యోగి ఫిర్యాదు మేరకు క్రీడాశాఖ ఉన్నతాధికారులు అంతర్గత విచారణ సైతం జరిపించినట్టు సమాచారం. మహిళా ఉద్యోగి శాట్స్ ఉన్నతాధికారులకు రాసిన లేఖలు సైతం నవ తెలంగాణ వద్ద ఉన్నాయి. మీడియా కథనంతో తక్షణమే స్పందించి ఓఎస్‌డిని సస్పెండ్ చేసినట్టు చెప్పారు కానీ, అంతకుముందే క్రీడాశాఖకు అందిన ఫిర్యాదుపై మాత్రం ఎటువంటి ప్రకటన చేయలేదు.

మంత్రి పేషిలో మరో కీచకుడు

- యువ క్రీడాకారిణికి లైంగిక వేధింపులు



హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లైంగిక వేధింపుల ఘటన మరువకముందే.. క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పేషిలో మరో కీచక పర్వం బయటపడింది. మంత్రి పేషిలో పని చేస్తున్న సురేందర్.. కామారెడ్డి జిల్లాకు చెందిన ఓ యువ క్రీడాకారిణితో అసభ్యంగా ప్రవర్తించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఆ అమ్మాయి.. ఆర్థిక సహకారం కోసం మంత్రిని కలువగా.. ఈ సందర్భంగా సురేందర్ క్రీడాకారిణి ఫోన్ నంబర్ తీసుకుని అసభ్యకర సందేశాలు పంపించాడు. 'నన్ను పర్సనల్‌గా కలుస్తరా? మీ వయసు ఎంత?' అంటూ యువ క్రీడాకారిణికి సురేందర్ మెసేజ్‌లు పంపించాడు. ఈ మెసేజ్‌లను ఆ క్రీడాకారిణి కుటుంబ సభ్యులతో షేర్ చేయటంతో.. ఈ విషయమై సురేందర్‌కు ఫోన్‌లో వార్నింగ్ ఇచ్చిన ఆడియో తాజాగా బయటపడింది. మరో ఇద్దరు ముగ్గురు మహిళా అథ్లెట్లను సైతం సురేందర్ వేధించినట్టు సమాచారం.


అలరించే గ్యాంగ్‌స్టర్ డ్రామా..



దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కోత'. ఐశ్వర్య లక్ష్మీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. రానా దగ్గుబాటి, నాని ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, 'ఇది మా అందరి డ్రీమ్ ప్రాజెక్ట్. నా కెరీర్‌లో బిగ్గెస్ట్ ఫిల్మ్ ఇది. నేను బలంగా నమ్మి చేసిన గ్యాంగ్ స్టార్ డ్రామా. మీరంతా ఈ చిత్రాన్ని మెచ్చుకొని పెద్ద హిట్ కాదు బ్లాక్‌బస్టర్ చేస్తారని ఆశిస్తున్నాను' అని తెలిపారు. 'ఈ ట్రైలర్ చూసినప్పుడు చాలా ఎగ్జైట్‌మెంట్ కలిగింది. దుల్కర్ ఒక యాక్షన్ సినిమా చేయడమే దీనికి కారణం' అని రానా దగ్గుబాటి అన్నారు. నాని మాట్లాడుతూ, 'దుల్కర్ కెరీర్ తెలుగులో నెక్స్ట్ లెవల్‌కి వెళుతున్న ఈ తరుణంలో నేను ఈ వేడుకలో ఉండటం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా చాలా ప్రామిసింగ్‌గా కనిపిస్తోం ది. ట్రైలర్, విజువల్స్, మ్యూజిక్.. చాలా ఎనర్జిటి క్‌గా ఉన్నాయి. 'సీతారా మం'తో దుల్కర్ మనందరి మనసులు గెలుచుకున్నా డు. ఈ సినిమాతో అది నెక్స్ట్ లెవల్‌కి వెళ్లాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. 'దుల్కర్, నాని, రానా లాంటి ఇండియన్ సినిమా గేమ్ చేంజర్స్‌తో కలసి ఈ వేదిక పంచుకోవడం అనందంగా ఉంది. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అని నాయిక ఐశ్వర్య లక్ష్మీ అన్నారు.

మినహాయింపు లేదు!

25, 26న రెజ్లింగ్ ట్రయల్స్



న్యూఢిల్లీ : ప్రపంచ చాంపియన్‌షిప్స్‌కు భారత జట్టును ఎంపిక చేసేందుకు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) జాతీయ ట్రయల్స్ షెడ్యూల్ ప్రకటించింది. ఆగస్టు 25, 26న రెండు రోజుల పాటు పటియాలలోని సాయ్ సెంటర్‌లో ట్రయల్స్ నిర్వహిస్తామని అడ్‌హక్ ప్యానల్ చీఫ్ భూపిందర్ సింగ్ భజ్వా వెల్లడించారు. ఆసియా క్రీడల ట్రయల్స్ నుంచి వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియాలకు మినహాయింపు ఇవ్వటంతో రెజ్లింగ్ వర్గాల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ప్రపంచ చాంపియన్‌షిప్స్ ట్రయల్స్ నుంచి ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదు. ఒలింపిక్స్ సహా అన్ని అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పోటీపడిన, విజేతలుగా నిలిచిన రెజ్లర్లు అందరూ ట్రయల్స్‌లో పోటీపడాలని, ఎవరికీ మినహాయింపు లేదని తెలిపారు. ప్రపంచ చాంపియన్‌షిప్స్ సెప్టెంబర్ 16-24న సెర్బియాలో జరుగనుండగా.. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 23న ఆరంభం కానున్నాయి.

సీమా బిస్లపై వేటు

ఏడాది నిషేధం వేసిన నాడా



న్యూఢిల్లీ : టోక్యో ఒలింపియన్, ఆసియా చాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత సీమ బిస్లపై వేటు పడింది. జాతీయ డోపింగ్ నిరోధక ఏజెన్సీ (నాడా) నిబంధనలను అతిక్రమించిన కారణంగా సీమా బిస్లపై ఏడాది పాటు నిషేధం విధిస్తూ యాంటీ డోపింగ్ డిసిప్లినరీ ప్యానల్ (ఏడీడీపీ) ఆదేశాలు జారీ చేసింది. 30 ఏండ్ల సీమ నిషేధం మే 12 నుంచి అమల్లోకి రానుంది. 2021 ఆసియా చాంపియన్‌షిప్స్‌లో ఫ్రీ స్టయిల్ 50 కేజీల విభాగంలో కాంస్యం నెగ్గిన సీమా.. టోక్యోలో అదే విభాగంలో నిరాశపరిచింది. ఎక్కడ ఉన్నామనే సమాచారం ఇవ్వకపోవటం, టెస్టులకు శాంపిల్స్ ఇవ్వలేదని సీమా బిస్లపై నాడా క్రమశిక్షణ చర్యలు తీసుకుంది.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.

అనుదినం... జనస్వరం


www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 15-8-2023

సంపుటి : 9 | సంచిక : 177 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు + టాబ్లాయిడ్ | వెల : 6.50


ముస్తాబైన గోల్కొండ కోట

జెండా పండుగకు సర్వం సిద్ధం..

'మువ్వన్నెల'తో ముస్తాబైనన అసెంబ్లీ, సచివాలయం

- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం కేసీఆర్
- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్, డీజీపీ
- గవర్నర్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 'ఎట్ హోమ్'
- పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్రం ముస్తాబైంది. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇవి స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు కూడా కావటంతో ప్రభుత్వం వీటిని ఉత్సాహపూరిత వాతావరణంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉదయం 8.30 గంటలకు సచివాలయంలో జాతీయ జెండాను ఎగరేస్తారు. ఉదయం 10.30 గంటలకు గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. దాంతోపాటు తన అధికారిక నివాసమైన

...9లో

రూ.99,999 వరకూ ఉన్న రైతు రుణాలు మాఫీ..

ఆర్థికశాఖకు సీఎం ఆదేశాలు-జీవో జారీ

- పంద్రాగస్టు వేళ అన్నదాతకు సర్కారు తీపి కబురు
- 9,02,843 మంది రైతులకు లబ్ది
- మొత్తం రూ.5,809.78 కోట్లు విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేళ రైతాంగానికి ప్రభుత్వం మరో తీపి కబురును అందించింది. అన్నదాతలను రుణ విముక్తులను చేసేందుకు వీలుగా మరో దఫా రుణమాఫీకి నిధులను విడుదల చేయాలంటూ సీఎం కేసీఆర్ ఆర్థికశాఖను ఆదేశించారు. రూ.99,999 వరకూ ఉన్న రుణాలను రైతుల తరఫున బ్యాంకులకు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక

...9లో

జవాబుదారీ ఏది..?


(ఫైల్)

సుప్రీంకోర్టు తీర్పులూ బేఖాతరు

- ఎన్నికల కమిషన్ పైనా పెత్తనం
- మందబలంతో బిల్లులను నెగ్గించుకున్న ప్రభుత్వం

పార్లమెంట్ సమావేశాల చివరి రోజు మోడీ ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను మార్చే పేరుతో మూడు బిల్లులను హిందీ పేర్లతో ప్రవేశపెట్టింది. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య (బీఎస్) బిల్లులను సభ ముందు ఉంచింది. అయితే పాత చట్టాలలోని నిబంధనలను, శిక్షలను ఈ బిల్లులలో మరింత కఠినతరం చేశారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే వీటి ఉద్దేశమని ప్రతిపక్షాలు విమర్శించాయి. పైగా కొత్త బిల్లులకు హిందీ పేర్లు రుద్దడంపై కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసి మూడు రోజులు గడిచాయి. ఉభయ సభలు నడిచిన తీరును దేశమంతా గమనించింది. అయితే సభా కార్యకలాపాలకు సంబంధించి కొన్ని వాస్తవాలు వెలుగు చూడకుండానే మరుగున పడ్డాయి. ప్రభుత్వం కోరుకున్నది కూడా అదే. ఉదాహరణకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషన్ బిల్లునే తీసుకుందాం. రాజ్యాంగంలోని 324 (2) అధికరణను పరిశీలిస్తూ ఈ సంవత్సరం ప్రారంభంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం మొండిగా ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అప్పుడు సుప్రీంకోర్టు ఏం చెప్పింది? ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర సభ్యుల ఎంపిక పార్లమెంట్ చట్టానికి, రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ఉండాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే ఎన్నికల కమిషన్ బిల్లు దీనికి విరుద్ధంగా ఉంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులోని సెక్షన్ 6 ప్రకారం ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న వారి పేర్లను కేబినెట్ నేతృత్వంలోని కమిటీ నియామక ప్యానల్‌కు ప్రతిపాదించాలి. అయితే అదే బిల్లులోని సెక్షన్ 8 (2) ప్రకారం కమిటీ ప్రతిపాదించిన వారిని కాకుండా నియామక బృందం వేరే వ్యక్తులను కూడా ఎన్నికల కమిషన్‌లో నియమించవచ్చు. ఎన్నికల కమిషన్ నియామక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించాలని కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఈ కమిటీలో ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నియమించిన కేంద్ర మంత్రి మాత్రమే సభ్యులుగా ఉంటారు. అంటే ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో అధికార పార్టీ మాటే చెల్లుబాటు అవుతుంది. ఎన్నికల కమిషన్‌ను అవమానించడానికే నియామకాల ప్రక్రియలో సీజేఐ ప్రమేయం లేకుండా చేశారని న్యాయ కోవిదుడు గౌతమ్ భాటియా అభిప్రాయం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చట్టసభలను, ఇతర సంస్థాగత సాధనాలను ఉపయోగించుకొని తన కేంద్రీకృత అజెండాను అమలు చేసేందుకే ఇలాంటి బిల్లులు తీసుకొస్తోందని, తద్వారా తన ఆధిపత్యాన్ని బలపరచుకుంటోందని న్యాయ నిపుణులు తెలిపారు. అసలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ప్రభుత్వంలో 'జవాబుదారీతనం' అనేదే కానరాలేదు. మణిపూర్ ఘర్షణలపై

...9లో



బీజేపీ వంద అబద్ధాలు

- బుక్‌లెట్, సీడీలను ఆవిష్కరించిన కేటీఆర్

వివరాలు 9లో..



సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన

- టీపీసీసీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ

వివరాలు 9లో..



రద్దయిన 104 సిబ్బందిని రెగ్యులర్లుగా గుర్తించాలి

- వారి సేవలకు తగ్గ జీతభత్యాలివ్వాలి
- సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

వివరాలు 9లో..